epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM
6-12-2025
శనివారం సంపుటి: 31 , సంచిక: 305
పేజీలు: 8
వెల: 6.50
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam,Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us:
www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



శుక్రవారం న్యూఢిల్లీలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్ వద్ద స్వాగతం పలికిన రాష్ట్రపతి ముర్ము

**రష్యా పౌరులకు 30 రోజులు ఉచిత వీసా: మీడియా మీట్‌లో ప్రకటించిన ప్రధాని మోడీ**

2లో

## భారత్, రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం

# 100 బిలియన్ డాలర్లు

### 2030నాటికి ఉభయదేశాల లక్ష్యం

### రక్షణ, వాణిజ్యంతో పాటు అణు ఇంధన రంగంలోనూ భాగస్వామ్యం

### పుతిన్, మోడీ సమక్షంలో పలు కీలక ఒప్పందాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో 25 గంటలపాటు పర్యటించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్; ప్రధాని నరేంద్రమోడీల ద్వైపాక్షిక భేటీ అనంతరం ఇరువురి సమక్షంలో అనేక కీలక ఒప్పందాలు జరిగాయి. వాణిజ్యం, రవాణా, మొబిలిటీ వంటివి ఎక్కువ ఉన్నాయి. 2030 వరకూ ఆర్తిక పరస్పర సహకార కార్యాచరణ కొనసాగనున్నది. ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యం ఉందని ఒప్పందంజరిగింది. రెండుదేశాల్లోని నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ దళాలకోసం రెండుదేశాల ఓడరేవులు, ఎయిర్‌స్పేస్, లాజిస్టిక్స్ సహకారం తీసుకునేందుకు ఒప్పందం జరిగింది. నైపుణ్యం కలిగిన భారతీయ వృత్తినిపుణులు రష్యాకు వెళ్లేందుకు రెండుదేశాలు ఒప్పందంచేసుకున్నాయి. అలాగే రష్యా నిపుణులు వచ్చేందుకు వీలుగా 30రోజుల ఉచిత ఈటూరిస్టు వీసాలనున భారత్ అంగీకరిం

>>2



శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్న ప్రధాని మోడీ

**ఉక్రెయిన్‌పై శాంతియుత పరిష్కారం కోసమే రష్యా కృషి : పుతిన్**

2లో



# ఇండిగో సంక్షోభం

### వెయ్యి పైగా విమానాలు రద్దు

### ఉన్నత స్థాయి దర్యాప్తునకు కేంద్రం ఆదేశం

### మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి పరిస్థితిని సమీక్షించినకేంద్ర హోంమంత్రి అమిత్‌షా, వెంటనే కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### డిజిసిఎ ఆంక్షలు సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సర్వీసుల్లో తీవ్ర అంతరాయం మరింత పెరుగుతోంది. శుక్రవారం వెయ్యికిపైగా విమానసర్వీసులు రద్దయ్యాయి. సంస్థ సిఇఒ పీటర్ ఎల్బర్స్ స్పందిస్తూ ప్రయాణీకులకు కలుగుతున్న అసౌకర్యానికి క్షమాపణలుచెప్పారు. శనివారం ఈసంఖ్య వెయ్యి కంటే తక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈనెల 10–15 మధ్యకాలంలో పరిస్థితులు సాధారణస్థితికి వచ్చే అవకాశం ఉందని విడియో సందేశం విడుదల చేసారు.ఫ్లైట్ డ్యూటీ టైమింగ్

>>2



శుక్రవారం చిలకలూరిపేట శారదజిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

# విద్యా వ్యవస్థలో కీలక మార్పులు

### డి.సిఎం పవన్ కల్యాణ్

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), డిసెంబరు 5, ప్రభాతవార్త:** చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. విద్యావ్యవస్థలో కీలకమైన మార్పులను ప్రభుత్వం తెచ్చిందని, దానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారన్నారు. దానిలో భాగంగానే

>>2

# ఇక విద్యార్థుల ‘కలలకు రెక్కలు’

### పావలా వడ్డీకే విదేశీ విద్యా రుణాలు

### త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్ షిప్ సమ్మిట్

### రాష్ట్ర విద్యా విధానానికి మూడేళ్లలో గుర్తింపు దక్కాలి

### మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో సిఎం చంద్రబాబు



శుక్రవారం భామిని ఆదర్శపాఠశాలలో మెగా పేరెంట్ టీచర్‌మీటింగ్ 3.0 కార్యక్రమంలో విద్యార్థినితో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేష్

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా) డిసెంబరు 5 ప్రభాతవార్త ;** విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ దిశగా కలలకు రెక్కలు పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చు అవుతుందో అంత మేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సి న అవసరం లేదని ఆయన విస్పష్టంగా పేర్కొన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామం ఏపీ మోడల్ స్కూల్లో జరిగిన మెగా పేరెంట్ టీచర్‌మీటింగ్ 3.0కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్‌ను ఆయన పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి వీక్షించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయన్నారు. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారని తెలిపారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారని, విద్యలో పిల్లల బలా బలాలు తెలుసుకునేందుకు స్కై, మోంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా ఆయన వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోందని, తాను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పిల్లలు మట్టిలో మాణిక్యాలని అభివర్ణిస్తూ సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరన్న ధీమా వ్యక్తం చేశారు. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోందని తెలిపారు. ఈ కారణంగానే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు.

**కష్టంగా కాదు... ఇష్టంగా చదవండి:** ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారని, కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్ అని చంద్రబాబు పేర్కొన్నారు.

>>2

### సాదాబైనామాల క్రమబద్ధీకరణకు

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### 2024 జూన్ 15 లోపు ఒప్పందాలకు మరో అవకాశం

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:**సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2024 జూన్ 15 వరకు తెల్లకాగితాలపై (రిజిష్టర్ కాని భూమి కొనుగోలు పత్రాలు) ఒప్పదాల ద్వారా వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన చిన్న,సన్నకారు రైతులు 2027 డిసెంబరు 31 వరకు ధరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. వీరికి స్టాంపుడ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా హక్కులు కల్పిస్తారు. గతంలో పలు దఫాలుగా సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇది 2023 డిసెంబరు 31తో ముగిసింది. రైతుల ఇబ్బందుల నేపథ్యంలో మరోసారి పొడిగించాలని నిర్ణయించింది.భూముల క్రమబద్ధీకరణకు రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ గురువారం మార్గదర్శకాలు జారీ చేశారు. ధరఖాస్తు అందిన 90రోజుల్లోగా పరిష్కరించాలని, విచారణ తర్వాత అసలు ఒప్పంద(అన్‌రిజిష్టర్డ్) పత్రాల్ని సబ్‌రిజిస్ట్రార్ వద్ద దాఖలు చేయాలని, సర్టిఫికెట్ జారీ చేసి రైతులకు ఇవ్వాలని ఆదేశించారు. ధరఖాస్తు పరిష్కరించడం అంటే తుది ఉత్తర్వులు ఇవ్వడమేనని లేదంటే పెండింగ్‌లో ఉన్నట్లు అని పేర్కొన్నారు. అందులోని ప్రధానాంశాలు. గ్రామీణ ప్రాంతాల్లో సాగు భూములకే వర్తిస్తుంది.చిన్న (2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట),సన్నకారు (1.25ఎకరాల మాగాణి లేదా 2.5ఎకరాల మెట్ట) రైతులే అర్హులు.రైతుకు ఉన్న మొత్తం భూమితో సాదా బైనా

>>2



శుక్రవారం తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎపి సిఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

# అమరావతికి భవిష్యత్తులో అంతర్జాతీయ గుర్తింపు

### రెండు తెలుగు రాష్ట్రాలు సమాంతరంగా అభివృద్ధి చెందాలి: మంత్రి కోమటి రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు దూరదృష్టికి అనుగుణంగా ఎపి రాజధాని అమరావతి భవిష్యత్తులో అంతర్జాతీయం గుర్తింపును పొందుతుందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో అనేకంఉంటాయి, అవి ఎన్నిక

>>2

### పేద కుటుంబాలకు

# రూ.25లక్షల ఉచిత వైద్యం

### యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు చర్యలు

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పేద,ధనిక తేడా లేకుండా అందరికీ ఉచిత ఆరోగ్య భీమా అందుబాటులోకి వచ్చేలా రూపొందించిన ‘యూనివర్సల్ హెల్త్ పాలసీ’ సమర్థ అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఎన్టీఆర్ వైద్య సేవ–ఏబీపీఎంజెఏవై పథకం హైబ్రిడ్ మోడ్‌లో అమలుకు పిలిచిన టెండరులో ఆర్ఎఫ్‌పీ, డీసీఏలో కొన్ని సవరణలకు ఆమోదం తెలిపింది. ప్రీబిడ్ సమావేశాల ద్వారా చిన్న చిన్న సవరణలకు టెండరు కమిటీకి అనుమతి ఇచ్చిన ప్రభుత్వం ఆయా

>>2



# శ్రీలక్ష్మిపై అభియోగాలకు ఆధారాలు

### తేలిన అంశంపై మళ్లీ పిటిషన్ చెల్లదు..

### ‘పెన్నా’ కేసులో తెలంగాణ హైకోర్టుకు నివేదించిన సిబిఐ

**విజయవాడ,డిసెంబరు 5,పభాతవార్త ప్రతినిధి:** ఐఎఎస్ అధికారిణీ వై.శ్రీలక్ష్మి జగన్ అక్రమాస్థుల వ్యవహారంలో భాగంగా ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సన్నిహితుడైన ప్రతాప్‌రెడ్డికి చెందిన పెన్నా సిమెంట్స్‌కు లీజుల మంజూరులో అప్పటి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న అభియోగాలకు ఆధారాలున్నాయని సిబిఐ తెలంగాణ హైకోర్టుకు నివేదించింది. ఉమ్మడి ఏపీలో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీలక్ష్మిపై కేసును కొనసాగించడానికి సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని తెలిపింది. అంతే కాకుండా గతంలో తేలిన అంశంపై మళ్లీ పిటీషన్ వేయడానికి వీల్లేదని పేర్కొంది. పెన్నా ప్రతాప్‌రెడ్డికి చెందిన పెన్నా సిమెంట్స్‌కు అనంతపురంజిల్లా యాడికిలో 231 ఎకరాల భూకేటాయింపు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం కౌలపల్లిలో 304.70 హెక్టార్లలో ప్రాస్పెక్టింగ్‌లీజు,రంగారెడ్డి జిల్లా తాండూరులో 822.13 ఎకరాల్లో లీజు రెన్యువల్‌తో పాటు హైదరాబాద్‌లో పయనీర్ హోటళ్ళ నిర్మాణాలకు రాయితీల కల్పనలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని,ఇందుకు గాను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడైన జగన్మోహనరెడ్డికి చెందిన కంపెనీల్లో ప్రతాప్‌రెడ్డి రూ.68 కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు సిబీఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఇందులో నిందితురాలిగా ఉన్న అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తనపై కేసును కొట్టివేయాలంటూ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ జూలకంటి అనిల్‌కుమార్ గురువారం విచారణ చేపట్టారు. సీబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ అభియోగ పత్రాన్ని కాగ్నిజెన్స్ తీసుకుంటూ,సిబీఐ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ శ్రీలక్ష్మి గతంలోనే పిటీషన్ దాఖలు చేశారని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు పూర్తయి తీర్పు రిజర్వుఅయిన తర్వాత ఉపసంహరించుకున్నారన్నారు. అంటే అవే తుది ఉత్తర్వులని, మళ్ళీ అదే

>>2



# సాగును దండగలా మార్చిన బాబు: జగన్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయాన్ని దండగలా మార్చారని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. “ఎక్స్” సామాజిక మాధ్యమం వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేసారు.ఏ పంటకూ కనీస గిట్టుబాటు ధరలేదని మాజీ సిఎం, తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, సంక్షేమహాస్టళ్లు, పిల్లల మరణాలు, మెడికల్ కళాశాలల పిపిపి, విశాఖ స్టీలు అమ్మకం, రెడ్‌బుక్ రాజ్యాంగం, అక్రమ కేసులు, టిటిడి తదితర అంశాలపై సుమారు రెండున్నరగంటలపాటు ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పాలన చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్లుగా ఉందని తెలిపారు. తుఫానులో నష్టపోయిన ఏ రైతుకూ పరిహారం అందలేదన్నారు. దాదాపు 15 లక్షల ఎకరాలు నష్టపోతే నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే నష్టంలో చూపించారన్నారు. చంద్రబాబునాయుడు సిఎం అయ్యాక రాష్ట్రంలో 17 సార్లు తుఫాన్లు వచ్చాయని, ఒక్కసారి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని, దాదాపు రూ.1100 కోట్ల బకాయిలు ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేశారని తెలిపారు. 84 లక్షల మంది రైతుల్లో 19 లక్షల మం దికే పంటలబీమా సదుపాయం ఉందని వివరించారు. ధాన్యం 75కిలోల బస్తా

>>2

# ఇక విద్యార్థుల 'కలలకు రెక్కలు'

>> డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నామని, స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నామని, విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని చెబుతూ ఈ దిశగా సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరామని తెలిపారు. చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారని ఆయనన్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్‌లు ఉండేవని, ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించామన్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదని వ్యాఖ్యానిస్తూ ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారన్న అభిప్రాయాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నామని అన్నారు. ప్రపంచంలో ఉన్న బెస్ట్ లెర్నింగ్ విధానాలు అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకునే ప్రయత్నం చేశారని, అయితే దాన్ని సమర్థంగా ఎదుర్కొని ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. అలాగే సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టే బాధ్యత విద్యార్థులకూ ఉందని సీఎం సూచించారు. గతంలో టీచర్లను అవమానించారని, మద్యం షాపుల దగ్గర నిలబెట్టారని ఆక్షేపించారు. టీచర్లను గౌరవించే బాధ్యత తమదని, పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని, తాము సరి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని, పిల్లలు అదరగొట్టారని ప్రశంసించారు. వచ్చే ఏడాది జనవరిలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నామన్నారు.

**రాష్ట్రంలోని విద్యార్థుల బాధ్యత ఆ శాఖ మంత్రిదే:** మంత్రి లోకేష్ చదువుకునే రోజుల్లో ఎలా చదువుతున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని, లోకేష్ కు చదువు చెప్పే టీచర్లతో తాను ఎప్పుడూ మాట్లాడలేదని, అంతా లోకేష్ తల్లి భువనేశ్వరే చూసుకునేవారని చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రమ్మని లోకేష్ ను తాను ఫోర్స్ చేయలేదని, వ్యాపారం మీద ఇంట్రెస్ట్ ఉంటే వ్యాపారమే చేసుకోవాలని కూడా సూచించానని తెలిపారు. కానీ లోకేష్ రాజకీయా ల్లోకి ఇష్టంతో వచ్చారని, విద్యా శాఖ చాలా కష్టంగా ఉంటుందని చెప్పినా విద్యా విధానాన్ని తీర్చిదిద్దేలా పని చేస్తానని లోకేష్ చెప్పారని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నానన్నారు. భువనేశ్వరి లోకేష్ ను స్టాన్ ఫోర్డ్ వరకు తీసుకెళ్లారని, ఇప్పుడు రాష్ట్ర విద్యార్థులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యా శాఖ మంత్రి లోకేష్‌దేనని ముఖ్యమంత్రి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు అవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ అనంతరం విద్యార్థు లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహా విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి కూడా పాల్గొన్నారు.



శుక్రవారం భామినిలో ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సిఎంచంద్రబాబు, మంత్రి లోకేష్

# విద్యా వ్యవస్థలో కీలక మార్పులు

>> శారద జిల్లా పరిషత్తు హై స్కూల్లో మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ లో జరుగుతున్నాయని, వీటిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శాఖ మంత్రి లోకేష్‌లు కూడా పాల్గొంటున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఈ పేరెంట్స్ కమిటీ మీటింగ్లో ఉపాధ్యాయులు పిల్లలు ఎలా తీర్చిదిద్దుతున్నారనేది తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటం విద్యార్థులు నేర్చుకోవాలని పవన్ కళ్యాణ్ విద్యార్థులకు తెలియజేశారు. వారు ఉన్నత స్థాయికి వెళతారని ఆయన అన్నారు. విద్యార్థులకు స్కిల్ ఓరియెంటెడ్ శిక్షణకూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు .శారదా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని విభాగాలలో శిక్షణ ఇస్తున్నారు అన్నారు. ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం కరాటే కూడా నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శారదా హైస్కూల్ విద్యార్థులు చేసిన కరాటే ప్రక్రియ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు వీరికి శిక్షణ ఇచ్చిన గౌస్యాన్ను ప్రత్యేకంగా అభినందించారు . చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ చిలకలూరిపేట వాసి కావడం నాకు ఇప్పుడే తెలిసింది అన్నారు. వారి తాత మైలవరపు గుండయ్య కోట్లాది రూపాయలు చిలకలూరిపేట అభివృద్ధికి విరాళంగా అందజేసిన సంగతి తెలిసిందన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులందరినీ అభినందిస్తున్నానని అన్నారు.శారద జిల్లా పరిషత్ హై స్కూల్ కు కావలసిన లైబ్రరీ ఏర్పాటుకు తాను పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు 25 కంప్యూటర్లు కూడా తాను స్వయంగా అందజేస్తానని పవన్ కళ్యాణ్ సభలో ప్రకటించారు .హర్యానా రాష్ట్రం నుంచి జిల్లా కలెక్టర్ గా ఇక్కడికి విచ్చేసిన కృతిక శుక్ల తెలుగులో మాట్లాడటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పేరెంట్స్ టీచర్స్ మేళాలో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ రంజిత్ భార్గవ, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆర్డీవో మధులత డి.ఎస్.పి హనుమంతరావు డిఇఒ చంద్రకళ ఐ ఎన్ పి ఆర్ డి డి దీప్తి, పట్టణ సిఐపి రమేష్ జనసేన ఉమ్మడి జిల్లా కన్వీనర్ గాది వెంకటేశ్వర్లు నియోజకవర్గం జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ తేజ కూటమి నాయకులు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సింగ్ విద్యాశాఖకు సంబంధించిన అధికారులు. నియోజకవర్గ పరిధిలోని పోలీస్ రెవెన్యూ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత పట్టణంలో జనసేన యువ నాయకులు మండలిని చరణ్ తేజ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కు భారీ స్వాగత ఏర్పాటు చేశారు.

# సాగును దండగలా మార్చిన బాబు: జగన్

>> 1200కు అడుగుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అనంతపురం, తాడిపత్రి నుండి ఢిల్లీకి రైళ్లు నడిపామని తెలిపారు. పులివెందులలో 600 టన్నులతో కోల్డ్ స్టోరేజీ నిర్మిస్తే నిర్వహించడం లేదని అన్నారు. సూపర్‌సిక్స్ అమలు చేయలేదని, నిరుద్యోగభృతి, ఆడబిడ్డనిధి, 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. తల్లికి వందనంలో 30లక్షల మందిని తగ్గించారని, రూ.30 వేలు ఇవ్వాల్సి ఉంటే రూ.10వేలు చొప్పున ఇచ్చారన్నారు. ఉచిత సిలిండర్లు మూడు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు.విద్యావ్యవస్థ దెబ్బతిందని, జిఇఆర్ తగ్గిందని, డ్రాపవుట్స్ పెరిగాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లేదని, 8క్వార్టర్లు రూ.5600 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఉచిత బస్సు కొన్నిట్లోనే అనుమతి ఇస్తున్నారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్కూళ్లను నాశనం చేశారని, హాస్టళ్లలో కలుషిత ఆహారం, నీటివల్ల 18 నెలల్లో 28 మంది పిల్లలు చనిపోయారని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయని, రూ.5కోట్ల టర్నోవర్ కూడా లేనిసంస్థకు 108, 104 నిర్వహణ బాధ్యతలు ఇచ్చారని తెలిపారు.మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించి అందులో పనిచేసే సిబ్బందికి రెండేళ్లపాటు ప్రభుత్వం జీతం ఇస్తుందని, ఇదో పెద్ద కుంభకోణమని పేర్కొన్నారు. లాభాలు ప్రైవేటుకు ఇచ్చి భారం ప్రభుత్వానికి వేస్తున్నారని వివరించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ఈనెల 16న గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డిఏలు పెండింగ్‌లో ఉంటే ఒకటి మాత్రమే ఇచ్చారని అన్నారు. డిఏ బకాయిలు పదవీ విరమణ తరువాత ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చరిత్రలో లేదని అన్నారు. ఎన్నో పోరాటాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును పద్ధతి ప్రకారం దెబ్బతిస్తున్నారని అన్నారు.

**పల్నాడు ఘోర రోడ్డు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి:** ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ప్రమాదంలో మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని వైఎస్.జగన్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాదెండ్ల మండలం గణపవరం వద్ద బైపాస్ రహదారిపై గురువారంరాత్రి ఓ కారు కంటెయినర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో అయ్యప్పమాలధారణ వేసిన ఐదుగురు బీటెక్ విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటనపై వైఎస్ జగన్ స్పందిస్తూ ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఇలా ప్రమాదంలో మరణించడం తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# శ్రీలక్ష్మిపై అభియోగాలకు ఆధారాలు

>> కాగ్నిజెన్స్ ఉత్తర్వులను సవాలు చేసూప్త మళ్ళీ వేయడానికి వీల్లేదన్నారు. ప్రాసిక్యూషన్‌కు అనుమతిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తరువ్లపై అభ్యంతరాలుంటే కింది కోర్టులో తేల్చుకోవాలని, ఈ కోర్టులో కాదని తెలిపారు. అందువల్ల పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు. శ్రీలక్ష్మి తరపున సీనియర్ న్యాయవాది కె.వివేక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ గతంలో పిటీషన్‌లో వాదనలు పూర్తయ్యాక ప్రాసిక్యూషన్‌కు అనుమతి మంజూరైందని,ఇదే విషయాన్ని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళి పిటీషన్‌ను ఉపసంహరించుకొని మళ్ళీ దాఖలు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం అవినీతి నిరోధక చట్టం కింద మాత్రమే అనుమతి ఉందని, ఐపీసీ కింద అభియోగాలపై విచారణకు అనుమతి మంజూరు కాలేదన్నారు. ఐపీసీ,పీసీ చట్టాల కింద అనుమతులు ఉండాల్సిందేనని,దీనికి సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను ప్రస్తావించారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి ఉత్తర్వుల నిమిత్తం విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారు.

### మున్సిపాలిటీలకు నిధుల బొనాంజా

# 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.281.89 కోట్లు విడుదల

**విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పలు మునిసిపాలిటీలకు రూ.281.89 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. పది లక్షలు, ఆ పైబడి ఉన్న పురపాలక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు విడుదల చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిధులతో పట్టణాల్లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, రోడ్లు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, నీటి సరఫరా పనులకు వినియోగించుకోవాలని సూచించింది. అలాగే యునైటెడ్ మరియు టైడ్ గ్రాంట్ల రూపంలో నిధులు కేటాయింపు చేసినట్లు పేర్కొంది. ప్రతి పట్టణానికి అవసరాల ఆధారంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.

# బర్మింగ్‌హామ్‌లో అగ్నిప్రమాదం: ఇద్దరు తెలుగు విద్యార్థులు దుర్మరణం



**బర్మింగ్‌హామ్, డిసెంబరు 5:** అమెరికాలోని అలబామా రాష్ట్రంలోని బర్మింగ్‌హామ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. తెలుగు విద్యార్థుల ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల్లో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన 10 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లో ఉంటూ అలబామా యూనివర్సిటీలో చదువుతున్నారు. శుక్రవారం వీరు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం తెలియగానే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పేసి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. అయితే ఈ ఘటనలో తీవ్రంగా గాయాలైన ఇద్దరిని ఆస్పత్రిలో చేర్పించారు. బర్మింగ్‌హామ్‌లో అగ్ని ప్రమాదం వార్త తెలియగానే అమెరికాలోని తెలుగు సంఘాలు, అలబామా యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించారు. ప్రమాదంలోంచి బయటపడినతీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన సహాయం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. ఉడుముల సహజరెడ్డి, కూకట్‌పల్లికి చెందిన మరొక విద్యార్థి ఉన్నట్లు తేలింది. వీరు అలబామా వర్సిటీలో ఉన్నత విద్యనభ్యసిస్తున్నట్లు గుర్తించారు.

# అంతర్జాతీయ గుర్తింపు

>> లకు పరిమితం అన్నారు.ఇరుగుపొరుగు రాష్ట్రాలు అనేకంశాల్లో కలిసి ఉండాలన్నారు.ఏపీ,టీజీ సమాంతరంగా అభివృద్ధి చెందాలన్నారు. పరిస్థితులను బట్టే ప్రత్యర్థి పార్టీనేతలపై విమర్శలుంటాయి. రాజకీయ కోణంలోనే గతంలో ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసానన్నారు.ఇక కోనసీమపై తమ పవన్ వ్యాఖ్యలు సరికాదన్నారు. ఎపి,టిజి మధ్య మంచి సంబంధాలే ఉన్నాయి.అవి అలాగే కొనసాగుతాయి. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సిఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.మాట్లాడుతూ హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందన్నారు.ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సిఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎపి ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సిఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# ఇండిగో సంక్షోభం

>> లిమిటేషన్స్ పరంగా డిజిసిఎ తీసుకున్న ఉపశమన చర్యలు కొంత దోహదం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇండిగో రోజూ 2300కిపైగా సర్వీసులు నడుపుతోంది. కొన్నిరోజుల్లోనే వందలకొద్దీ సర్వీసులు రద్దుకాగా శుక్రవారం ఒక్కరోజే వెయ్యిదాటింది. సాంకేతిక లోపాలు,పతికూల వాతావరణపరిస్థితులు, షెడ్యూలు మార్పులు అప్‌డేట్‌చేసిన సిబ్బంది రోస్టరింగ్ నియమాలఅమలువంటి అంశాలు ఈసంక్షోభానికి కారణం అయ్యాయి.

**రంగంలోకి దిగిన కేంద్రం**

ఐదురోజులుగా ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై కేంద్రం రంగప్రవేశంచేసింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేవించింది. బాద్యులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.మొత్తం నలుగురుసభ్యులతో కూడిన కమిటీని పౌరవిమానయానశాఖ ఏర్పాటుచేసింది. కమిటీలో డిజిసిఎ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె్రబహ్మనే, డిప్యూటి డైరెక్టర్ జనరల్ అమిత్‌గుప్తా, సీనియర్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాంగ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్‌లు ఉన్నారు. ఇక తాజా పరిస్థితులపై మంత్రిత్వశాఖ నిరంతర మీక్ష జరుపుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పౌరవిమానయానమంత్రి రామ్మోహన్‌నాయుడుతో సమీక్ష నిర్వహించారు. అలాగే ప్రయాణీకులకు అప్‌డేట్లు అందించేందుకు వీలుగా 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసింది. విమానయాన సంస్థలతో సమ న్వయం ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారంచూపించే లక్ష్యంతో అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు 011-24610843, 24693963, నెంబర్లతోపాటు 09650391859ను కూడా ఏర్పాటుచేసినట్లు డిజిసిఎ వెల్లడించింది.

**డిజిసిఎ ఆంక్షల సడలింపులు**

ఇండిగోలో వెయ్యికిపైగా విమానసర్వీసులు రద్దుకావడంతో డిజిసిఎ జోక్యంచేసుకుంది. ఫ్లైట్‌డ్యూటీటైమ్ లిమిటేషన్స్‌నుంచి ఉపశమనం కల్పించింది. వారం రోజుల విశ్రాంతిని సెలవుగా పరిగణించనున్నట్లు డిజిసిఎ ప్రకటించింది. ఎఫ్‌డిటిఎల్‌కొత్తనిబంధనల ప్రకారం వీక్లీరెస్ట్‌ను సెలవుగా పరిగణించే అవకాశంలేదు. వీక్లీరెస్ట్ పీరియడ్, సెలవులను వేరువేరుగా చూసేవారు. పైలట్ల అలసట సమస్యను పరిష్కరించేందుకు ఈ కఠిన రూల్స్‌తెచ్చారు. ఇండిగో సర్వీసులరద్దునేపథ్యంలో ఈ ఆంక్షలు సడలించారు. అలాగేపైలట్ల రాత్రివిధులపై ఉన్న నిబంధనలపరంగా కూడా సడలింపులు ఇచ్చింది. పైలట్లు వరుసగా రెండుకంటే ఎక్కువ రాత్రి షిఫ్ట్‌లు చేయకూడదనే నిబంధనను తాత్కాలికంగా ఉపసంహరించింది. వారంలో ఆరునైట్‌డ్యూటీలు నిర్వహించే అవకావం కల్పించింది. ఈ మినహాయింపులు వచ్చే ఏడాది ఫిబ్రవరి 10వ తేదీవరకూ అమలులో ఉంటాయని తెలిపింది. ప్రతి పక్షంరోజులకోసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపింది.

# 100 బిలియన్ డాలర్లు

>> చింది. మానవతా ధృకృథంతో వీటిని అమలుచేస్తున్నారు. భారత ఓడరేవులు, షిప్పింగ్ జలనవరులు శాఖ రష్యా మారిటైమ్‌బోర్డులు రెండూ కూడా నిపుణులను మరింత శిక్షణ ఇచ్చేందుకు ఒప్పందంచేసుకున్నాయి. పోలార్ జలాల్లో కూడా నౌకలు నడిపేవిధంగా నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించాయి. అలాగే రష్యాకు చెందిన యూరియా ప్లాంట్‌లో భారత్‌కు సరఫరాచేసేందుకుగాను యూరియా ఉత్పత్తి ఒప్పందం కూడా జరిగింది. కస్టమ్స్ శాఖపరంగా కేంద్ర పరోక్షపన్నులబోర్డు, రష్యా ఫెడరల్ కస్టమ్స్ మధ్య పర్పర సహకారం ఒప్పందం జరిగింది. ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా రెండుదేశాల తంతి తపాలాశాఖలు పరస్పరం సహకరించుకోవాలనినిర్ణయించాయి. భారత్ యూరోసియన్ ఎకనమిక్ యూనియన్‌లమధ్య జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో మరిన్ని ఒప్పందాలు జరుగుతాయని ఇరువురు అగ్రనేతలు వెల్లడించారు. కీలక ఒప్పందాల్లో మరో ఐదు స్క్వాడ్రన్‌ల ఎస్-400 క్షిపణి వ్యవస్థలు కూడా కొనుగోలు ఒప్పందం జరిగింది. 2030వరకూ కొనసాగే ఆర్థిక ఒప్పందంతోపాటు రెండువైపులా కీలక ఒప్పందాలపై సంకాలుచేసారు. ఆరోగ్యం, మొబిలిటీ, వాణిజ్యం, విద్య, రక్షణరంగాల్లో అనేక ఒప్పందాలు జరిగాయి. అలాగే సముద్రజలాల్లో తేలియాడేవిధమైన ఫ్లోటింగ్ న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు, చిన్నచిన్న మాడ్యులర్ న్యూక్లియర్ రియాక్టర్ల నిర్మాణం కోసం కూడా ఒప్పందాలుజరిగాయి. భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే.

# రష్యా పౌరులకు 30 రోజులు ఉచిత వీసా

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్, రష్యా మధ్య సాంస్కృతిక, ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రష్యా పౌరులకు 30 రోజుల పాటు ఉచిత ఈటూరిస్ట్ వీసా, 30 రోజుల గ్రూప్ టూరిస్ట్ వీసాను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ప్రజల మధ్య సంబంధాలకు ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని మోడీ అన్నారు. దశాబ్దాలుగా ఇరుదేశాల ప్రజల మధ్య లోతైన ఆప్యాయత, గౌరవం, అభి మానం ఉన్నాయి. ఈబంధాలను మరింతగా పటిష్టం చేయడానికి పలు కొత్త చర్యలు తీసుకుంటున్నా మని ఆయన పేర్కొన్నారు. ఈ సంబంధాలను మరింత సులభతరం చేసేందుకు ఇటీవల రష్యాలో రెండు కొత్త భారత కాన్సులేట్లను (యెకాటెరిన్‌బర్గ్, కజాన్) ప్రారంభించినట్లు గుర్తుచేశారు.

# ఉక్రెయిన్‌పై శాంతియుత పరిష్కారం కోసమే రష్యా కృషి : పుతిన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఉక్రెయిన్‌లో శాంతియుత పరిష్కారం కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోదీ భేటీ అయ్యారు. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. అమెరికా కూడా తమ దేశం నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని పుతిన్ గుర్తుచేశారు. వారు మా నుంచి ఇంధనం కొనగలిగినప్పుడు, భారత్ ఎందుకు కొనకూడదని ఆయన ప్రశ్నించారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు ఆరస్ సెనెట్ ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.

### ఎపిఎండిసి జిఎం

# సూర్యకళ సస్పెన్షన్

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో చర్యలు

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు,మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) జనరల్ మేనేజర్ మల్లాది విజయ సూర్యకళను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సూర్యకళపై అనిశా అధికారులు నవంబరు 20న కేసు నమోదు చేశారు. 21న విశాఖ,విజయవాడ,హైదరాబాద్‌లలో ఉన్న సూర్యకళతో పాటు ఆమె కుటుంబీకుల నివాసాల్లో సోదాలు సాగాయి. వారి పేరిట 27 స్థిరాస్థులున్నట్లు,మొత్తం రూ.6 కోట్ల మేర అక్రమాస్తులు కూడబెట్టినట్లు అనిశా అధికారులు గుర్తించారు. అదే రోజు ఆమెను అరెస్ట్ చేసి విజయవాడ లోని ఎసిబి స్పెషల్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి డిసెంబరు 5 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు పైగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండటంతో ఏపీ సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నవంబరు 21నుంచి సూర్యకళ సస్పెన్షన్ అమల్లోకి వస్తుందని రెవిన్యూ (విజిలెన్స్) శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## వారం - వర్జ్యం

06-12-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
విదియ రా.9.30,జ్యేష్ఠ కార్తె
మృగశిర ఉ.8.50, ఆరుద్ర తె.6.13
వర్జ్యం : ఉ.6.31-9.25
దు.ఉ.6.24-7.57
శుభసమయం : ఉ.8.15-8.45
రాహుకాలం - ఉ.9.00-10.30

## వారఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారము స్థితి చెప్పుకో తగిన స్థాయిలో మెరుగవుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహము.

**వృషభం :** బంధు, మిత్రులతో చర్చించిన అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోనికి వస్తాయి. స్త్రీ మూలంగా ధనలాభం.

**మిథునం:** స్పెక్యులేషన్ వైపుకు మొగ్గు చూపే కన్నా స్థిరాస్తులు కొనుగోళ్ళు పైన పెట్టుబడిని మదుపును చేస్తారు. వాహనయోగం.

**కర్కాటకం :** ఆధునిక సాంప్రదాయ పద్ధతులను వ్యతిరేకిస్తారు. సనాతన సాంప్రదాయ విషయముల మీద ఆసక్తి కలుగుతుంది. వస్త్ర లాభం.

**సింహం:** వాగ్దాన భంగము చేసిన వ్యక్తులకు వారి బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేస్తారు. అయినా ఫలితం ఉండదు.పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** దూరప్రాంతముల లోని వారికి మీరు సహాయములను చేయవలసి వస్తుంది. శుభవార్తలు వింటారు.ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

**తుల :** బ్యాంక్ లావాదేవీలలో తేడాలను, లోపాలను పరిశీలించి మౌనంగా తగు చర్యలు తీసుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** నిలిపి వేసిన విద్యా, కళాసంబంధమైన వాటిని పునః ప్రారంభించే సూచనలు వున్నాయి. సోదరుల కలయిక.

**ధనుస్సు:** కార్యాలయంలో మీరు లేకపోయినా సక్రమంగా కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులను ఎంచుకుంటారు.వస్తులాభం.

**మకరం:** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండండి.సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**కుంభం:** దూరప్రాంత ప్రయాణాల వాయిదా వేయడం మంచిది. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.ఉద్యోగయత్నాలు సాగిస్తారు.

**మీనం:** ప్రేమ విషయములో నిదానం అవసరం.ముఖ్య వ్యవహారాలన్ని గౌరవ మర్యాదలకు, ప్రతిష్ఠకు ఎక్కువ విలువను ఇస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

>> భూమినీ కలిపి పరిగణనలోకి తీసుకోవాలి. సంబంధిత భూమి క్రమబద్ధీకరణకు ధరఖాస్తు చేసిన వ్యక్తి స్వాధీనంలోనే ఉండాలి.అడంగల్‌లో అనుభవదారుగా నమోదై ఉంటే సరిపోతుంది. ఇతర ఆధారాలు అక్కరలేదు. రికార్డు లేకపోతే శిస్తు రసీదులు,ఈ క్రాఫ్ట్ నమోదు పరిశీలనలోకి తీసుకోవచ్చు.

# రూ.25లక్షల ఉచిత వైద్యం

>> ప్రతిపాదనలను ఆమోదించింది. ఈ మేరకు వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏటా రూ.5 లక్షల వరకు ఆదాయం ఉన్న పేద వర్గాలకు (బీపీఎల్) చెందిన కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ మోడ్‌లో అంతకంటే ఎక్కువ అవసరమైతే రూ.25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఏపీఎల్ కుటుంబాలు (ఈహెచ్‌ఎస్,వర్కింగ్ జర్నలిస్టు స్కీం మినహా) రూ.2.50 లక్షల వరకు భీమా వర్తిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు భీమా కంపెనీలకు సెప్టెంబరు 9న ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. టెండరు నిబంధనల్లో మార్పులతో తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాష్ట్రంలో ఈహెచ్ ఎస్,వర్కింగ్ జర్నలిస్ట్ స్కీం మినహా మిగిలిన అన్ని కుటుంబాలు యూనివర్సల్ హెల్త్ పాలసీ పరిధి లోకి వస్తాయి. పీఎం జేవై,ఎన్టీఆర్ వైద్యసేవ లబ్దిదారుల కుటుంబాల్లోని సభ్యులు ఈ పథకం పొందడానికి అర్హులు. ఏడాది పొడవునా అస్పత్రుల నమోదుకు ధరఖాస్తులు స్వీకరిస్తారు. ఏడాదికి రెండుసార్లు జాబితాలో నమోదు ప్రక్రియ జరుగుతుంది.భీమా కంపెనీలు పన్నులు మినహాయించి ప్రీమియం ధర చెల్లించవచ్చు క్లైయిమ్ రేషియో 120 శాతం దాటితే ప్రీమియం మించిన అదనపు ఖర్చులో 50 శాతం ట్రస్ట్ 50 శాతం భీమా కంపెనీ భరిస్తాయి.ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రత్యేకంగా కేటాయించిన 521 వ్యాధులకు సంబంధించిన సేవలకు మొదట భీమా కంపెనీ భరిస్తుంది. బిల్లులు పరిశీలించి ట్రస్ట్ సొమ్ము చెల్లిస్తుంది.రాష్ట్ర జిల్లా,ఆస్పత్రుల స్థాయిలో ప్రస్తుతం సేవలందిస్తున్న వైద్య మిత్రులు,ట్రస్ట్‌లో పనిచేస్తున్న పొరుగు సేవల ఒప్పంద సిబ్బందిని అవసరాల మేరకు భీమా కంపెనీ కొనసాగించాల్సి ఉంటుంది.

# నేటి నుంచి మంత్రి లోకేష్ విదేశీ పర్యటన

**విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నేటి నుండి ఐదు రోజులపాటు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 5రోజుల పాటు అమెరికా, కెనడాల్లో పర్యటించ ను న్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పర్యటన సాగనుం దని అధికార వర్గాలు వెల్లడించాయి.

# వైకుంఠద్వార దర్శనాలు సామాన్య భక్తులకే ప్రాధాన్యత

## - ఆ పదిరోజులు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు :టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమయుక్తంగా పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు అధికసమయం సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1న దర్శనాలకు సంబంధించి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఇ డిప్ ద్వారా 1.76లక్షల సర్వ దర్శనం టోకెన్లు జారీ చేశామన్నారు. ఈ టోకెన్లు కలిగి ఉన్న వారిని మాత్రమే ఆ మూడు రోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా నేరుగా తిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యథావిధిగా వైకుంఠమ్ 2 నుండి సర్వదర్శనంలో అనుమతిస్తామన్నారు. వివిఐపిలు, విఐపిలు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు.జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిహెచ్ఒ డాక్టర్‌లతా రవి, డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, వెంకయ్య, ఉద్యానవన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు, డిఎఫ్ఒ,ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, వింగ్ వివిఎస్ఒ ఎస్వీపి రామ్‌కుమార్, పిఆర్ఒ నీలిమ తదితరులతో కలసి డిసెంబర్ 30నుండి జనవరి 8వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలుపై ఇఒ సింఘాల్ వివరించారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశిన ఉదయం సర్వదర్శనం, 31న ద్వాదశిన చక్రతీర్థం జరుగుతుందన్నారు. ఆ పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు 182 గంటలు దర్శన సమయంలో 164 గంటలు సామాన్యభక్తులకు కటాయించామన్నారు. తొలిమూడురోజులు ఎస్ఎడి టిక్కెట్లు, శ్రీవాణి టిక్కెట్లు రద్దుచేశారు. అన్ని ఆర్జితసేవలు,ప్రత్యేక దర్శనాలు పదిరోజులునిలుపుదలచేశారు. అలాగే తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే ఎస్ఎస్‌డి టోకెన్లు కూడా నిలుపుదలచేశారు. తిరుపతి, తిరుమల, చంద్రగిరి, రేణిగుంట వాసులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో 10వతేదీ ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తామన్నారు. భక్తులు సంయ మనం పాటించి వైకుంఠద్వార దర్శనాలను ప్రశాంతంగా చేసుకోవాలని ఇఒ సింఘాల్ కోరారు.

## జగన్, వివేకా హత్యతో సంబంధం లేదని అంగీకరించగలరా?: మంత్రి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్...వివేకా హత్యతో సంబంధం లేదని అంగీకరించగలరా?,గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా !అని మంత్రి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సిఎం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. వైకాపా హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,డైట్ బిల్లులు తామే చెల్లించామన్నారు. భోజనం,యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్స్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి,చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులు చులకన చేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది. రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75వేలు అయితే దొంగతనం చేయవచ్చా?' అని సంధ్యారాణి నిలదీశారు.

## కొత్త వైద్య కళాశాల్లో పిజి కోర్సుల ఫీజులు ఖరారు : మంత్రి సత్యకుమార్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ ఏడాది జరగనున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్(పిజి) ప్రవేశాలకు ఫీజులను రాష్ట్రప్రభుత్వం నిర్ధారించిందని వైద్య,ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9 లక్షలు, ఎన్ఆర్ఐ సీట్లకు రూ.29 లక్షలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 ఏడాదిలో ఐదు కొత్త ప్రభుత్వ వైద్యకళాశాలల్లో నాలుగు కోర్సుల్లో 60 పిజి ప్రవేశాలకు భారత వైద్య మండలి (ఎన్ఎంసి) అనుమతి ఇచ్చిందని తెలిపారు. రాజమండ్రి, నంద్యాల కళాశాలల్లో 16, విజయనగరం, మచిలీపట్నం కళాశాలల్లో 12, ఏలూరు కళాశాలలో 4 పిజి చొప్పున పిజి ప్రవేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

# పరకామణి, కల్తీనెయ్యికేసుల్లో విచారణ పేరుతో బెదరించే ప్రయత్నం

## - గిఫ్ట్‌డీడ్ అని రవికుమార్ చెబుతున్నా అబద్ధాలు ప్రచారం : టిటిడి మాజీ చైర్మన్ భూమన

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో చోరీ కేసు విషయం, కల్తీనెయ్యికేసుల్లో న్యాయస్థానాల ఆదేశాలతో కొందరు పోలీసు అధికారులు విచారణ పేరుతో బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని, ఫోన్‌లోనే విచారణ చేయడం ఎంతవరకు సమ్మతమని మాజీ టిటిడి ఛైర్మన్, వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. పరకామణిలో జరిగిన చోరీ ఘటన తరువాత రవికుమార్ ఆస్తులను భగవంతునిపై విశ్వాసంతో గిఫ్ట్‌డీడ్ క్రింద దేవునికి రాసిస్తే దాన్ని రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రవికుమార్ నుండి చిన్నపాటి టీ తాగినట్లు రుజువుచేసినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని భూమన సవాల్ విసిరారు. కల్తీనెయ్యిపై సుప్రీంకోర్టులో, పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణలు జరుగుతున్న సమయంలో శుక్రవారం తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి పలు అంశాలు వెల్లడించారు. పరకామణి కేసులో విచారణ జరగడంపట్ల న్యాయస్థానాలపై గౌరవం ఉన్న వ్యక్తిగా తన ఆవేదన చెబుతున్నానన్నారు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకు సిఐడి ,ఏసిబి విచారణ చేయడం నిజమన్నారు.అయితే న్యాయస్థానం సూచించిన మేరకు విచారణ జరగలేదని ఆయన తెలిపారు. ఆధారాలు ఉన్నాయని అంటున్న వారిని ఎందుకు విచారణకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. ఆధారాలు ఉన్నాయని చెబుతున్న వారిని న్యాయస్థానం విచారణ చేయాలని కోరారు. ఎవరైతే ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారో వారినే సిబిఐ అధికారులు విచారణకు పిలిచారని ,అందుకే ఈ విచారణ వక్రమార్గంలో జరిగిందని విమర్శించారు. విచారణ జరిగిన సమయంలో ఏం జరిగిందనే వివరాలు రాబడితే రహస్యంగా ఉంచాలిగానీ మరుసటిరోజే రాయిస్తున్నారని మండిపడ్డారు.



## ఆంధ్ర సరిహద్దు తమిళనాడులో మూడు ఏనుగులు మృతి

**కుప్పం, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర సరిహద్దుల్లోని తమిళనాడు వేలూరు జిల్లాలో ఓ ప్రైవేట్ అటవీ ప్రాంతంలో మూడు ఏనుగులుమృతి చెందిఉండడాన్ని అక్కడి అటవీ అధికారులు గుర్తించిన సంఘటన వెలుగు చూసింది. ఏనుగుల కబేళాలుసంఘటనా స్థలిలో పడి ఉన్నట్లు గుర్తించారు. స ంఘటనపై తమిళనాడు అటవీశాఖ చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ రాకేష్‌కుమార్ వేలూరు జిల్లా అటవీ అధికారికి నివేదికఅందించారు. సంఘటనా స ్థలినుంచి అటవీ శాఖ ఉన్నతాధికారులు, అటవీ వెటర్నరీ అధికారులు ఫోరెన్సిక్ శాంపుళ్లనుసేకరించారు. ఈ సంఘటన భైమల ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. సంఘటనా స్థలం తమిళనాడు వేలూరు సమీపంలోని కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉండడంతో పాటు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కౌ ండిన్య వైల్డ్‌లైఫ్ శాంక్చురీకి దగ్గరగా ఉ ంది. ఈసంఘటన విషయం తెలుసుకున్న ఆంధ్ర రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ తమిళనాడు అటవీ అధికారులకు సహకారం అందించాలని అనంతపురం సిసిఎఫ్‌కు సూచించగా అనంతపురం సిసిఎఫ్ చిత్తూరు డివిజన్‌కుచెందిన పదిమంది అటవీ అధికారులతో ఓ బృందాని న్ని నియమించారు.

# ఇంధన పరిరక్షణపై 14నుండి తొమ్మిది జిల్లాల్లో విద్యార్థులకు పోటీలు

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్



**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఇంధన పరిరక్షణ ఆవశ్యకత అంశంపై ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని తొమ్మిదిజిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల 9,10 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటితెలిపారు. శుక్రవారం ఆయన ఇంధన పరిరక్షణ ఆవశ్యకతపై కొన్ని వివరాలు తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి,చిత్తూరు, నెల్లూరు, కడప,అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి,కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,10తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వతేదీ ఇంధన పరిరక్షణ అంశంపై వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు,కరపత్రాల పంపిణీ,14,15తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు జరుగుతుందన్నారు. 16వతేదీ పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్,వక్తృత్వపోటీలు ఉంటాయాన్నారు. 17వతేదీ ఆధునికసాంకేతికతతో స్మార్ట్ వీధిదీపాల నిర్వహణ, నీటిసరఫరా వ్యవస్థ అంశాలపై అవగాహన కల్పించేదుకు కళాశాలల విద్యార్థులకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా తొలుత సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో డివిజనల్,సర్కిల్ స్థాయిల్లో నిర్వహించే క్విజ్, వక్తృత్వపు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు 16వతేదీ తిరుపతి నుండి ఆన్‌లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వతేదీన బహుమతుల ప్రదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 9,10తరగతులు చదువుతున్న విద్యార్థులు తమ పేరు, చిరునామా,మొబైల్ నంబర్,ఈమెయిల్ తదితర వివరాలను వాట్సాప్ నంబర్లు 8712480430కు 10వతేదీ సాయంత్రం 5గంటలలోపు ,సృజనాత్మకత ఆలోచనలతో తెలుగు,ఆంగ్ల భాషల్లో 2నిమిసాల నిడివితో వీడియోస్‌ను 8712480431కు డిసెంబర్ 16వతేదీ సాయంత్రం 5గంటల లోపు పంపించాలన్నారు.

## రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు పూల త్రివిక్రమరావు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** మండలి వెంకట కృష్ణారావు ఏపీ అధికార భాషా సంఘానికి అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు పూల త్రివిక్రమరావు(విక్రమ్)ను నియమిస్తూ ఏపీ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.విక్రమ్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగుతారని ఆదేశాల్లో వివరించింది.వీటితో పాటు అధికార భాషా సంఘం చేయాల్సిన కార్యకలాపాలపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.అధికార కార్యక్రమాల్లో తెలుగు వినియోగంలో ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వం నిర్దేశించింది.అధికార భాషాభివృద్ధికి కోసం తగిన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించింది.ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థలో తెలుగు వినియోగంపై తనిఖీలు చేయాలని ఆదేశించింది.ఈ మేరకు యువజన ,పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేసారు,విక్రమ్ ఇటీవల సీఎం చంద్రబాబును తనను అధికార భాషా సంఘం చైర్మన్ నియమించారు.

## మెరుగైన విద్యాబోధనకే ఉన్నత ఆశయంతో పిటిఎం

### - తిరుపతిలో స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ చైర్మన్ పట్టాభి



**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన,నాణ్యతతోకూడిన విద్యాబోధనకే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుపుకోవడం శుభపరిణామమని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింతగా ఉపాధ్యాయులను ప్రోత్సహించినట్లవుతుందన్నారు. పిల్లలను పాఠశాలలకే పంపుతున్నామనే భావనతో గాకుండా మన పిల్లలు ఏం చదువుతున్నారు, వారి విద్యాభ్యాసం, వారిలోని మేధస్సును నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతిచిన్నారి చదువుకోవాలనే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రవిద్యాశాఖమంత్రి నారాలోకేశ్ ప్రతి పాఠశాలకు మౌళిక వసతులు కల్పించారన్నారు. విద్యార్థులను చదువుపైనేగాక క్రీడల్లోనూ రాణించేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. తన చిన్నవయస్సులో పాఠశాలలో చదువుకున్న రోజులను పట్టాభి విద్యార్థులను చూసి గుర్తుచేసుకున్నారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని జవహరల్‌లాల్ నెహ్రూ ఉన్నతపాఠశాలలో జరిగిన పిటిఎంలో అనంతరం విద్యార్థులను పలకరించి వారు చదువుకున్న అంశాలను, ఉపాధ్యాయుల విద్యాబోధన తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, ఎమ్మెల్యే శ్రీనివాసులు, తిరుపతి జిల్లాకు చెందిన టిడిపి రాష్ట్రపార్టీ, జిల్లా పార్టీ నాయకులు వి.పుష్పావతియాదవ్, వట్టికుంట చిన్నబాబు, బుల్లెట్‌రమణ, ఊట్లసురేంద్రనాయుడు, ఆర్‌సి మునికృష్ణ, మునిశేఖర్‌రాయల్, మన్నెం శ్రీనివాసులు, సుబ్రమణ్యం, కెవి రమణ, విశ్వనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల్లో నిరక్ష్యంపై నరసరావుపేట ప్రభుత్వ వైద్యుడి సస్పెన్షన్

### సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** విధుల్లో తీవ్ర నిరక్ష్యం వహించిన నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి. నారాయణ స్వామిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 26 తేదీన నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ మహిళకు ట్యూబెక్టమీ ఆపరేషన్ నిర్వహించి నిరక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై విచారణ జరిపిన అనంతరం ప్రభుత్వం ఆయన పై సస్పెన్షన్ వేటు వేసింది. ఆపరేషన్ చేసి మహిళ శరీరంలో తీవ్ర నిరక్ష్యంతో సర్జికల్ బ్లేడ్ ను వదిలేసినట్టు తరువాత జరిపిన వైద్య పరీక్షల ద్వారా వెలుగు చూసింది. ఆపరేషన్ చేసిన డాక్టర్ నారాయణ స్వామి తన విధుల్లో తీవ్ర నిరక్ష్యం వహించారని ప్రాథమిక విచారణ నివేదిక పేర్కొంది. ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విధుల్లో నిరక్ష్యం వహించిన వైద్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి.నారాయణ స్వామిని సస్పెండ్ చేస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బాలయ్యనగర్‌కు చెందిన రమాదేవి (22) అనే యువతి గత నెల 25న చిన్న ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరారు. డాక్టర్ నారాయణ స్వామి ఆమెకు శస్త్రచికిత్స చేశారు. అయితే, ఆపరేషన్ సమయంలో ఆయన, సిబ్బంది తనతో కఠినంగా వ్యవహరించారని, చెంపపై కొట్టారని బాధితురాలు కన్నీటిపర్యంతమైంది. ఆపరేషన్ తర్వాత తొడలో తీవ్రమైన నొప్పి వస్తోందని చెప్పినా, అది సహజమే అని డాక్టర్లు కొట్టిపారేశారు. నొప్పి భరించలేక ఈ నెల 5న (శుక్రవారం) స్కానింగ్ తీయించగా, కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. ఆమె తొడ భాగంలో ఒక సర్జికల్ బ్లేడు ఉండిపోయింది. దీనిపై బాధితురాలి బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఉచిత వైద్యం అని చెప్పి రూ.2,500 లంచం కూడా తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు తీవ్రంగానే స్పందించారు.ఆయన

# పరకామణి కేసులో కీలక ట్విస్ట్!

### లోక్‌అదాలత్‌లో రాజీ చిన్నవిషయం కాదన్న ధర్మాసనం -11వతేదీకి విచారణ వాయిదా

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు కానుకలుగా సమర్పించి లెక్కించే పరకామణిభవనం నుండి అమెరికన్ డాలర్లు చోరీ కేసులో హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ చోరీ కేసులో లోక్‌అదాలత్‌తో రాజీకుదుర్చుకోవడం చిన్నవిషయమేమీ కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వాఖ్యలు చేసింది. ఈ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్‌చేస్తూ నిందితుడు రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో సతీశ్‌కు సంబంధించిన కేసు లోక్‌అదాలత్‌లో రాజీకీ అవకాశం లేదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. సింగిల్‌జడ్జి ఉత్తర్వుల్లో తప్పేముందని, అది కేవలం ప్రాథమిక అభిప్రాయం మాత్రమేనని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఆలయాల ప్రయోజనాలను కాపాడటంలో కోర్టులే మొదటిసంరక్షకులుగా వ్యవహరిస్తాయని ధర్మాసనం స్పష్టంచేసింది. పరకామణి చోరీ వంటి తీవ్రమైన కేసులో రాజీకుదుర్చుకోవడాన్ని అంత తేలిగ్గా తీసుకోలేమని అభిప్రాయపడింది. రవికుమార్ దాఖలు చేసిన అప్పీలుపై తదుపరి విచారణను ఈనెల 11వతేదీగురువారానికి వాయిదా వేసింది.

# దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు, వారు లొంగిపోయేందుకు ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు

### - విజయవాడ వ్యాపారస్తుల కుట్ర కారణంగానే హిడ్మాను పోలీసులు హత్యచేసారు: మావోయిస్టుల లేఖ

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతిపై ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సంచలన విషయాలు వెల్లడించింది. కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో విడుదల చేసిన ఓ లేఖలో, హిడ్మాది ఎన్‌కౌంటర్ కాదని, అది పక్కా ప్రణాళికతో చేసిన హత్యేనని ఆరోపించింది. హిడ్మా ఆచూకీని దేవ్ జీ పోలీసులకు చెప్పారన్న వార్తలను పార్టీ తీవ్రంగా ఖండించింది. "దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు. వారు లొంగిపోయేందుకు ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసులకు చెప్పారనేది పూర్తిగా అవాస్తవం" అని లేఖలో స్పష్టం చేశారు. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులు కారణమని, వారిలో అడవి నుంచి బయటకు వచ్చిన కోసాల్ అనే వ్యక్తి ప్రధాన సూత్రధారి అని పేర్కొన్నారు. అతనితో పాటు విజయవాడకు చెందిన ఓ కలప వ్యాపారి, ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ ఉన్నారన్నారు.

# తిరుమల సమాచారం

## జనవరి ఆఖరుకు బయోగ్యాస్ ప్లాంట్ పూర్తి

### - ఐఒసిఎల్ ప్రతినిధులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని డంపింగ్‌యార్డు వద్ద ఐఒసిఎల్ సంస్థ ఏర్పాటుచేస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులు జనవరిఆఖరుకుపూర్తిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన సహకారం అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే ఘనవ్యర్థాలను తొలగించడంపై కూడా సంబంధిత అధికారులతో చర్చించారు. శుక్రవారం సాయంత్రం తిరుమల పద్మావతి అతిధిగృహంలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతి, ఘనవ్యర్థాల నిర్వహణపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి టిటిడి సిఇ సత్యనారాయణ, ఈఈ వాటర్‌వర్క్స్ సుధాకర్, , ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, ఐఒసిఎల్ ఇడి పీయూష్‌మిట్టల్(వర్చువల్), ఇంజనీరింగ్ సిజిఎం ఎలమరన్, సిఎస్ఆర్ డిజిఎం కైలాశ్‌కాంత్,డివిజనల్ హెడ్ జయంత్‌కుమార్, ఇంజనీరింగ్ ఇన్‌ఛార్జి స్వరూప్ తదితరులతో సమీక్షించారు.తిరుమలలో అన్నప్రసాదాలు తయారీకి వెంగమాంబ భవనంలోని వంటశాలకు బయోగ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. టిటిడి రవాణ విభాగం సమన్వయంతో ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐఒసిఎల్ చేపట్టే బర్నర్ సవరణచేసే పనులకు అయ్యే ఖర్చును టిటిడి వెచ్చించేందుకు ఆయన అంగీకారం తెలిపారు.

## తిరుమల శిలాతోరణం వద్ద డ్రోన్ కెమెరా కలకలం

### - ప్రవాసభారతీయులుగా గుర్తించిన విజిలెన్స్

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో నిషేధిత వస్తువులు గానీ, నిషేధిత షూటింగ్‌లు గానీ జరపరాదు, అందుకు డ్రోన్‌కెమెరాలు కూడా ఎగురవేయకూడదు. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఇద్దరు ఇస్కాన్ భక్తులు,ప్రవాస భారతీయులు సులక్షణదాస్, అర్జున్‌దాస్‌లు ఏకంగా డ్రోన్‌కెమెరాలను సంచుల్లో పెట్టుకుని శుక్రవారం ఉదయం తిరుమలకు చేరారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో బ్యాగ్‌లు తనిఖీ చేసుకోకుండా వాహనంలో తిరుమలపైకి రావడంతో శిలాతోరణం పరిసర ప్రాంతాలు చిత్రీకరించారు. స్థానిక భక్తులు గమనించి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఏవిఎస్ఒ, తిరుమల 2టౌన్ పోలీసులు అక్కడకు చేరుకుని డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా ఇద్దరూ ప్రవాసభారతీయులు కావడం,పైగా తిరుమల సుందరీకరణ చిత్రీకరించడం నిషేధం అమలులో ఉన్న సమయంలో ఇలా చిత్రీకరణపై టిటిడి తీవ్రంగా చర్యలకు ఉపక్రమిస్తోంది. తిరుమల 2టౌన్ పోలీసులు డ్రోన్‌కెమెరాను పరిశీలించారు. తిరుమల పరిసరాలు, శిలాతోరణం సందర్శనీయ ప్రాంతాలు చిత్రీకరించడం పెద్ద వివాదంగా మారింది.

## అక్కగార్ల ఆశీస్సులతో కనుమదారిలో సురక్షిత ప్రయాణం : టిటిడి రవాణా విభాగం



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటికనుమదారిలో పూజలందుకుంటున్న అక్కగార్ల దేవత ఆశీస్సులతో యాత్రికులు సురక్షిత ప్రయాణం చేస్తున్నారని అర్చకులు, టిటిడి రవాణావిభాగం విశ్వాసం వ్యక్తం చేసింది. కార్తీకమాస శుక్రవారం రోజు ఏడుగురు అక్కగార్లదేవతలకు టిటిడి రవాణశాఖ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. శుక్రవారం ఉదయం కనుమదారిలోని గుడిలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, రవాణావిభాగం డిఎం లక్ష్మీప్రసన్న భక్తులు పాల్గొని పూజలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## 23,29తో బాటు ఆ పదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమలలో పదిరోజులు డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే అనేక పర్వదినాల నేపథ్యంలో విఐపి బ్రేక్ దర్శనాల రద్దుచేయడం జరిగిందని పేర్కొంది. డిసెంబర్ 23న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం .29వతేదీ వైకుంఠ ఏకాదశికి ముందురోజు,ఆ తరువాత పదిరోజులు జనవరి 25న రథసప్తమి కారణంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయించి విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడం జరిగిందని తెలిపారు. భక్తులు ఈ సూచనలు పాటించి టిటిడికి సహకరించాలని కోరారు. ప్రకటించిన రోజుల ముందురోజుల్లో సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలిపింది.

## రెండు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవారిఆలయంలోనికి ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తెలంగాణ ఎమ్మెల్యేమైనంపల్లి రోహిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కలకటవారిపల్లెలో స్క్రబ్ టైపస్ కేసు!

**సదుం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కలకటవారిపల్లెలో స్క్రబ్ టైపస్ కేసును గుర్తించినట్లు చెరుకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చరణ్ తెలిపారు. దీని నివారణ కోసం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నివారణ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నార. ప్రస్తుతం కేసు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వ్యాధిపై అవగాహన కల్పించారు.

గ్రామం యందు మలాథిన్ క్రిమి సంహారక ద్రావణం పిచికారి చేయించారు. ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాన కల్పించారు. కార్య క్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యా సాగర్, ఆరోగ్య పర్య వేక్షణ అధికారి నీల కంఠ, పంచా యతీ కార్య దర్శి చలపతి ,ఆరోగ్య కార్యకర్త సర స్వతి, ఆశా కార్య కర్తలు హేమ లత, మానస పాల్గొన్నారు

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.29/2025-26/CE/SE(Works- III)/EE-VB/GVMC, Dt:03.12.2025(Item 01 to 02)
No. of Works : 02 Nos (Two),
Value of Works (ECV) : Rs.6,61,93,147/-
Downloading Starting Date : 05.12.2025 @ 10.00 P.M.,
Date of Opening Tenders : 20.12.2025 @ 02.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in
O/o the Chief Engineer, GVMC. Sd/- Commissioner, GVMC

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ - ములుగు జిల్లా
పత్రికా ప్రకటన
ఆర్.సి.నం. 2328/2025/యస్ 5, తేది: 04.12.2025
ఈ కార్యాలయము పత్రికా ప్రకటన తేది: 22.11.2025నకు కొనసాగింపుగా ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా అటవీ మండలాధికారి, ములుగు, తాడ్వాయి మరియు ఏటూరు నాగారం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ అక్రమ కలప మరియు ఇసుక రవాణా చేయుచూ పట్టుబడి ప్రభుత్వపరము చేయబడిన (29) వాహనములు, తేది: 18.12.2025 రోజున అవి ఉన్న యదాస్థితిలో టెండరు ద్వారా వేలము చేయబడుచున్నవి. వేలమునకు సంబంధించిన నియమ నిబంధనలను టెండరు 2328/2025/S5, తేది: 22.11.2025లో పొందు పరుచబడినది. టెండరు దరఖాస్తు ఫారములను జిల్లా అటవీ అధికారి కార్యాలయము, ములుగు యందు కార్యాలయ పని వేళలలో పొందగలరు. కావున వేలములో పాల్గొనదలచిన వారు తేది: 17.12.2025 సా.05.00 గం.లలోపు టెండర్లను జిల్లా అటవీ అధికారి, ములుగు వారి కార్యాలయములోని టెండరు డబ్బాలో వేయగలరు. అట్టి టెండర్లను తేది: 18.12.2025 రోజు ఉ.11.00 గం.లకు తెరువబడును. సం/- జిల్లా అటవీ అధికారి, ములుగు జిల్లా
DIPR.No.11750-PP/CL/Advt/1/2025-26, తేది: 05.12.2025

వార్త

జాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ, జాతీయ పతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

-మార్షల్

# 'ఇండిగో' పరీక్ష!

దేశీయ విమానసర్వీసుల్లో నెలకొన్న అంతరాయం దేశవ్యాప్తంగా విమాన ప్రయాణీకులకు తీరని ఇక్కట్లు తెచ్చిపెట్టాయి. చౌకధరల విమానయానసంస్థగా పేరున్న ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ సంస్థ నడుపుతున్న ఇండిగో విమానసర్వీసులకు తీవ్రస్థాయిలో అంతరాయం కలిగింది. అంతేకాకుండా నాలుగురోజులుగా వందలాది విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణీకులు ఎయిర్‌పోర్టుల్లోనే పడిగాపులు పడి వేచి ఉంటున్నా సమస్యకు పరిష్కారం లభించడంలేదు. ఎసిక్లాస్ ధరలతో విమానయానం చేయవచ్చని తలపోసిన ఎన్డీయే సర్కారు దేశంలోకి అనేక సంస్థలను ప్రోత్సహించింది. మరికొన్ని అయితే దేశీయ సంస్థలతో జతకట్టి మరీవచ్చాయి.మొత్తం చెక్ ఇన్ అయిన తర్వాత విమాన సర్వీసులు రద్దుచేస్తున్నట్లు ప్రకటించడం అసహనం పెంచింది. సిబ్బంది కొరత, పైలట్లకు శిక్షణపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డిజిసిఎ విధించిన ఆంక్షలు వంటివి ఇండిగో సర్వీసులకు అడ్డంకులు తెచ్చిపెట్టాయని కంపెనీ వాదిస్తోంది. గడచిన నెలలోనే ఈసంస్థకు చెందిన మొత్తం 1232 విమాన సర్వీసులు రద్దయ్యాయి. వివిధ విమానాశ్రయాల్లోని పార్కింగ్ ప్రాంతాలను కూడా ఇండిగో విమానాలు ఆక్రమించుకోవడంతో ఇతర ఎయిర్‌లైన్స్‌కు సైతంవిపరీత జాప్యం కలిగింది. పైలట్లకు విశ్రాంతి, విధుల్లో నిబంధనల నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకూ మినహాయింపు ఇవ్వాలంటూ ప్రభుత్వం కోరింది. ఈలోపు సిబ్బంది కొరత, శిక్షణ పొందిన పైలట్లు రావడంలో జాప్యం వంటివి ఇండిగోకు తీరని నష్టాలు తెచ్చిపెట్టింది. ప్రణాళికా లోపాలవల్ల తగినంతమంది సిబ్బందిని రాబట్టుకోలేకపోయింది. దీనికితోడు ఇటీవల తరచూ జరుగుతున్న సాంకేతిక లోపాలు, విమాన ప్రమాదాలు, అత్యవసర ల్యాండింగ్ సంఘటనలతో డిజిసిఎ విమానయాన సంస్థలకు ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీచేసింది. ఒక్క దేశీయ సర్వీసుల్లోనే ఇలా జాప్యం, లేదా రద్దుచేయడం వంటివి సంభవించడం వ్యూహాత్మకంగానే జరిగాయని ప్రయాణీకులు ఆక్రోశిస్తున్నారు. అంతర్జాతీయ సర్వీసుల్లో ఆదాయం ఎక్కువగా ఉంటున్నందున ఆ సర్వీసులను మినహాయించి కేవలం దేశీయ సర్వీసులపైనే విధించడం కంపెనీ వ్యూహాత్మక చర్యలేనన్న ప్రయాణీకుల ఆరోపణలకు ఇండిగో జవాబుదారీ కాలేకపోయింది. రానురాను ఇండిగో సర్వీసుల సమస్య ప్రస్తుత శీతాకాల సమావేశాలను కూడా కుదిపేసేస్థాయికి చేరింది. హోంమంత్రి, పౌరవిమానయాన మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షించినా పరిస్థితిలో మార్పులు రాలేదు. గడచిన నాలుగు రోజుల్లోనే 550కిపైగా విమానసర్వీసులు అప్రకటితంగా రద్దుచేయడంపై ప్రజాప్రతినిధులు సైతం జవాబుదారీ కావాల్సివస్తోంది. పౌరవిమానయాన చరిత్రలో ఇంతభారీ ఎత్తున విమానసర్వీసులు రద్దుకావడం ఇదేప్రథమం.ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్(ఎఫ్‌డిటిఎల్)నుంచి ఉపశమనం కావాలని మొదటినుంచి ఇండిగో పట్టుబడుతోంది. పైలట్లకు విశ్రాంతి సమయం 36నుంచి 48 గంటలకు పెంచింది. ఇప్పుడు ఈ వీక్లీరెస్ట్‌ను సెలవుగా పరిగణిస్తున్నట్లు డిజిసిఎ ప్రకటించింది. అయితే ఎఫ్‌డిటిఎల్ ప్రకారం వీక్లీరెస్ట్‌ను సెలవుగా పరిగణించడానికిలేదు. వీక్లీరెస్ట్‌పీరియడ్, సెలవులు వేరువేరుగా చూస్తారు.పైలట్ల అలసట సమస్య పరిష్కారానికే డిజిసిఎ ఈ కఠిన నిబంధనలు తెచ్చింది. అలాగే పైలట్లు వరుసగా రెండుకంటే ఎక్కువ రాత్రి షిఫ్ట్‌లు పనిచేయకూడదన్న నిబంధనను ప్రస్తుతం పక్కన పెట్టింది. ప్రతి పక్షం రోజులకు ఒక పర్యాయం నిబంధనలు సమీక్షించే డిజిసిఎ కొంతమేర దిగివచ్చినా పరిస్థితుల్లో మార్పురాలేదు. దేశీయ సర్వీసుల్లో గిట్టుబాటు కావడం లేదన్న సాకుతో సర్వీసులు,నిబంధనల పేరిట వందలాది సర్వీసులు రద్దుచేసారని ప్రయాణీకులు చెపుతున్నారు. ఇండిగో ప్రభావం ఇప్పుడు దేశంలోని మెట్రోనగరాల సర్వీసులపై పడింది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కత్తా, అహ్మదాబాద్, లక్నో, హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రయాణీకులకు తీవ్ర అసహనం రేకెత్తిస్తోందనే చెప్పాలి. రౌండ్‌ట్రిప్ టికెట్ ధరలు కూడా ఒక్కసారిగా పెరిగిపోయాయి. రూ.20 వేలనుంచి ఏకంగా రౌండ్‌ట్రిప్ ఏకంగా రూ.92 వేలవరకూ ఉంది. ఇండిగో వెబ్‌సైట్‌నుపరిశీలిస్తే సుమారు 2200 సర్వీసులవరకూ నడుపుతోంది. దిగ్గజ సంస్థ ఎయిరిండియా కంటే రెండురెట్లు ఎక్కువే. ఈ కంపెనీకి సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొత్తరోస్టర్‌నియమాలు వంటి వాటితో సతమతమవుతోంది.ఇండిగో పరిస్థితి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో విపక్షాలకు పెద్ద అస్త్రం లభించినట్లయింది. ప్రభుత్వరంగ గుత్తాధిపత్యమే కారణమంటూ విపక్షనేతలు అస్త్రాలుసంధిస్తున్నారు.విమానయాన సంస్థల్లో కేవలం ఒక్క ఇండిగోకు మాత్రమే ఈ సమస్య ఎందుకు వచ్చింది. నిన్నమొన్నటివరకూ విండోస్ బ్రేక్‌డౌన్ కారణంగా ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో సర్వీసులు స్తంభించిపోయాయి.ఈ సమస్య నుంచి గట్టెకుతున్న తరుణంలో కేవలం ఒక్క ఇండిగోలోనే వందలాది సర్వీసులు నిలిచిపోవడం దేశంలోని 50శాతానికిపైగా ప్రయాణీకులకు అపారనష్టం కలిగించిందనడంలో సందేహం లేదు. ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలే ఇందుకు కారణమా? విమానసంస్థల మధ్య నెలకొన్న పోటీ, గుత్తాధి పత్యమే కారణమా? లేక ఏదైనా కుట్రకోణం ఉందా? లేక సిబ్బంది కొరత ఆ సంస్థను పట్టిపీడిస్తోందా అన్నఅంశాలపై ఇప్పటికీ స్పష్టతరాలేదు. ఆలస్య మైనా ప్రభుత్వం స్పందించి ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించడం కొంత ఊరటనిచ్చే అంశం. అలాగే పూర్తిస్థాయిలో కంట్రోల్ రూమ్‌ను కూడా ప్రారంభించి తక్షణ పరిష్కారానికి పూనుకోవడంద్వారా విమర్శల నుంచి తప్పించుకోగలిగిందని భావించవచ్చు.

గొప్ప పనులు చేయాలంటే కావలిసింది శక్తి కాదు, ఓపిక, ఆత్మవిశ్వాసం.



ఐ.జాన్సన్

ఎక్కువ మంది విమర్శిస్తారు, కొద్ది మంది ప్రశంసిస్తారు, బహుకొద్ది మంది ప్రోత్సహిస్తారు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### దేశం పట్ల ఐక్యత ఉండాలి

హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో పద్మభూషణ్ శ్రీపతిపండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేయకూడదనే కొందరి నిరసనలు విస్మయం కలిగిస్తున్నాయి. బాలసుబ్రహ్మణ్యంప్రఖ్యాత గాయకుడిగా ఆయన కీర్తి విశ్వవిదితం. అలాంటి వ్యక్తివిగ్రహం ఏర్పాటు విషయంలో ప్రాంతీయ భావనలు రేకెత్తటం పట్ల అనేకులు ఆందోళనలో ఉన్నారు.బాలసుబ్రహ్మణ్యం గళం వినని తెలుగువాడు ఉండడు. తన గాత్రంతో ఎంతో మందిని ఆహ్లాదపరచి, స్వాంతన చేకూర్చినటువంటి వ్యక్తి మన బాలసుబ్రహ్మణ్యం. సంగీతానికి,కళలకు ప్రాంతీయత ఆపాదించటం ఆమోదించదగ్గ పరిణామం కాదు. తమిళనాడు రాజధాని చెన్నై మహానగరంలో ఒక వీధికి బాలసుబ్రహ్మణ్యం పేరు పెట్టి అక్కడి ప్రభుత్వం గౌరవించింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తెలుగువారు తెలంగాణా రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంత వ్యక్తి విగ్రహం ఏర్పాటును వ్యతిరేకించటం ఎంతో విచారకరం.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### మందుబాబుల ఆగడాలు

బహిరంగ ప్రదేశాల్లో మద్యంప్రియుల ఆగడాలు శృతిమించిపోతూ వున్నాయి. బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు.అయినా, క్షేత్రస్థాయిలో ఎలాంటిఫలితం కనిపించడంలేదు.దీనికితోడు అధికారులతనిఖీలు అంతంతమాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

### ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

పర్యావరణం అంటే మనందరి ప్రాణాధారం.అది కేవలం ప్రకృతితో సంబంధంఉన్న విషయంకాదు,మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మన సమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్నాయి.అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవనప్రమాణాలు తగ్గిపోతున్నాయి. నిజమైన మార్పు ప్రజల సహకారంతోనే సాధ్యం అవుతుంది.

- కె.రామారావు, నల్గొండ

### ఎంత ఉపయోగమో అంత ప్రమాదకరం

దేశపురోభివృద్ధికి ఈ కృత్రిమమేథ ఎంతగానో తోడ్పడుతుందని మేధావులు, రాజకీయ నాయకులు స్పష్టంగా చెబుతున్నారు. ఇది నాణేనికి ఒక ప్రక్కమాత్రమే. ఈమేథను సైబర్ క్రిమినల్స్ మరింత ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.ప్రజలను ఏలా మోసం చేసి వారిబ్యాంకుల్లో ఉన్న డబ్బును సులభంగా దొంగిలించాలో అనేక కొత్త పద్ధతులను కని పెడుతున్నారు. డిజిటల్ అరెస్టులు అనేవి లేవు. మొర్రో అని ప్రభుత్వాలు, పోలీసులు అన్ని మీడియాల ద్వారా ఎలుగెత్తి చాటుతున్నా బాగా చదువుకున్న ఆడవారు, మగవారు క్రిమినల్స్ ఉచ్చులో పడుతున్నారు. ఆడవారి ఫోటోలను సంపాదించి మార్ఫింగ్ చేసి అసభ్యంగా చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేసి భయపెట్టి డబ్బు గుంజు కొంటున్నారు. కృత్రిమ మేధ ఎంత ఉపయోగకరమో అంతకన్నా ఎక్కువ ప్రమాదకరం అనే వాస్తవాన్ని సాంకేతిక నిపుణులు కూడా తమ వ్యాసాలలో వ్యక్తం చేశారు.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

### ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి

గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల స్థాయిని బలోపేతంచేయడం సుస్థిరమైన గ్రామీణ ఆరోగ్యానికి మూలాధారం. దేశంలో సుమారు 70శాతం ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నప్పటికీ,అక్కడ నాణ్యమైన ఆరోగ్య సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది.ఈకొరత కారణంగానే అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం వివిధకార్యక్రమాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నిరంతరం ప్రయత్నిస్తోంది. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు గ్రామీణప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను మెరుగు పరచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాయి. నాణ్యమై సేవలకు చర్యలు అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మానవ వనరుల వినియోగం అవసరం

గత ఐదేళ్లలో అయిదుగురు ప్రధానులు మారి చైనా వేసిన వలకు చిక్కిన నేపాల్ చేప లాగా గిలగిల కొట్టుకొని ఒడ్డున పడి ఇప్పుడు ఇప్పుడే తెరుకుంటున్న తరుణంలో నిరుద్యోగ సమస్య పులి మీద పుట్రా లాగా సంభవించింది. ఏ దేశమైన అభివృద్ధి సాధించాలి అంటే మానవ వనరుల వినియోగం తప్పనిసరి. మానవ వనరుల వినియోగం సాధించాలి అంటే వారి జీవికకు ఉద్యోగం అవసరం. ఉపాధి కల్పనతో యువ వనరులను ఉపయోగించుకోవచ్చు.

-అవినాష్ భారత్, జనగాం

మన వివి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: tpage@vaartha.com)

# పాలకుల నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

**ముఖ్యంగా అదుపు తప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో ఆశించిన మేరకు శ్రద్ధచూపడం లేదు. చివరకు ప్రజాసమస్యలను కూలకషంగా చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయడానికి చేయూతనిచ్చే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన శాసనసభలు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా ధరల సమస్య చర్చకు చోటు దక్కడం లేదు. సమగ్ర చర్చల సంగతి దేవుడెరుగు. కనీసం ఇటీవల కాలంలో ప్రస్తావన కూడా రాకపోవడం దురదృష్టకరం. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకుచింత ఉండకపోవచ్చు కానీ, కూలినాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడనివారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయం గలవారిదే సమస్య అంతా.**

దామెర్ల సాయిబాబ

పాలక, ప్రతిపక్ష పార్టీల నేతలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతోనే కాలం గడుపుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టి సారించలేకపోతున్నారు. ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే ధ్యేయంగా ప్రభుత్వంలోని నేతలు ఆలోచిస్తుంటే వేసిన భారాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్ష నేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకానీ సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా పనిచేయలేకపోతున్నారు. ఇటీవల కాలంలో అవీఇవి అని కాదు, అన్ని వస్తువుల ధరలు పెంచే కార్యక్రమం ఉధృతమైంది. గతప్రభుత్వాల కాలంలో పెంపు కార్యక్రమం లేదని చెప్పడం లేదు. అప్పుడు కూడా ఉంది. గతంలో పాలకులు విద్యుత్, బస్సు చార్జీలు పెంచినప్పుడు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ఇది అన్యాయం, అక్రమం అంటూ నినదించి ప్రజలను సమీకరించి ఉద్యమానికి నడుంకట్టారు. కేంద్రప్రభుత్వ పరిధిలోని వస్తువుల ధరలు పెరిగినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ఆ ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. నాయకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించారు. పరిస్థితుల దృష్ట్యా మారిన కాలానికి అనుగుణంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం తదితర కారణాలతో ధరలు పెంచక తప్పడం లేదని ఆనాడు అధికారంలో ఉన్న పెద్దలు సెలవిచ్చారు. పెట్రోలు, డీజిల్ ధరలు ఇష్టానుసారంగా పెంచినప్పుడు ఇదే పరిస్థితి.అయితే ఆనాడు ప్రతిపక్షంలో ఉండి ఈ ధరలను ఉద్యమాలతో తీవ్రంగా వ్యతిరేకించిన పెద్దలే అధికారంలోకి రాగానే ధరలు పెంచని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని చిలకపలుకులు పలికారు. కేంద్రస్థాయిలో పరిస్థితి అలా ఉంచితే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎక్కడవీలైతే అక్కడ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం కోసం రిజిస్ట్రేషన్‌లతోపాటు భూముల విలువలు లాంటివి పెంచుతూ ఆదాయాన్ని ఇబ్బడిముబ్బడిగా పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. విద్యుత్ రేట్లను పెంచేందుకు ప్రయత్నాలు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యుత్ కానీ, పెట్రోలు, డీజిల్, బస్సుచార్జీలు పెంచడం పరోక్షంగా అనేక రంగాలపై ప్రభావం చూపుతూ సామాన్యుడి జీవితాన్ని మరింత దుర్భరం చేస్తాయి. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతున్న ధరలు ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నా నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ, దాదాపు జరగడంలేదనే చెప్పొచ్చు. అదేమంటే సంక్షేమం, అభివృద్ధి అంటారు. అందుకే ఉచిత పథకాలు ఇష్టానుసారంగా ప్రకటిస్తున్నారు. కొత్త కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నారు. ఓట్ల కోసం, సీట్ల కోసం, అధికారం కోసం అడిగినవే కాదు అడగని వరాలు కూడా ఇస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిర్భాగ్యులకు చేయూత నివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. చేపలు ఉచితంగా పంపిణీ చేయడం కాదు చేపలు పట్టుకోవడం నేర్పించాలన్నట్లు జీవనోపాధికి ఉపయోగపడే పథకాలు,విద్య,శిక్షణలు అందివ్వాలి. ఆ కోణంలో మాటలు చెపుతున్నా చేతల్లో మాత్రం శూన్యమనే చెప్పచ్చు. ఇక ఆ విషయం అలా వదిలిపెడితే పూటగడవని సామాన్యుడి సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా అదుపు తప్పిపోతున్న ధరలను

**ఒక్క మాట**

నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో ఆశించిన మేరకు శ్రద్ధచూపడం లేదు. చివరకు ప్రజాసమస్యలను కూలకషంగా చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయడానికి చేయూతనిచ్చే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన శాసనసభలు,లోక్‌సభ,రాజ్యసభల్లో కూడా ధరల సమస్య చర్చకు చోటు దక్కడం లేదు. సమగ్ర చర్చల సంగతి దేవుడెరుగు. కనీసం ఇటీవల కాలంలో ప్రస్తావన కూడా రాకపోవడం దురదృష్టకరం. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకూచింతా ఉండకపోవచ్చు కానీ, కూలీనాలీచేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడనివారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయం గలవారిదే సమస్య అంతా. ఇంటి పన్నులు పెంచుతున్నారు. అద్దెలు పెరిగిపోతున్నాయి. కరెంటు చార్జీలు అద్దెలో దాదాపు మూడోవంతు చేరుకున్నాయి. గ్యాస్ ధరనే తీసుకుందాం. ఓ పక్క గ్యాస్‌ను నిరుపేదలకు అందించాలని ఎంతో కొంత సబ్సిడీ ఇస్తూనే మరోకపక్క మధ్యతరగతి వారికి అందకుండా పెంచుకుంటూపోతున్నారు. 1980 సంవత్సరంలో గ్యాస్ ధర యాభైఆరు రూపాయలు ఉంటే ఎనభైఆరు నాటికి ఆరు రూపాయలు మాత్రమే పెరిగింది. ఆ తర్వాత అదుపులేకుండా పోయింది. నేడు తొమ్మిది వందలకు చేరుకున్నది. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్‌లోకి చేరుకుంటుందో తెలియంది కాదు. ఒకపక్క గ్రామాలు సైతం కట్టెల పొయ్యిని మరిచిపోతున్నారు.రానురాను కట్టెలు దొరకడం కూడా కష్టమైంది. మరోకపక్క కిరోసిన్ అందుబాటులో లేకుండాపోతున్నది. కాల పరిస్థితులకు అనుగుణంగా మనుషులఅలవాట్లు కూడా మారిపోయాయి.ఇంకా మారుతూనే ఉన్నాయి.ఒకటి, రెండు రోజులు భోజనం లేకుండా అయినా ఉండగలుగుతారు కానీ టీ, కాఫీ లేకుండా ఉండలేని పరిస్థితుల్లో సామాన్యులు సైతం ఇరుక్కుపోయారు. పప్పుబెల్లాలే కాదు,ఉప్పు, మిరపకాయలు కూడా భగ్గున మండుతున్నాయి. పప్పుదినుసుల పరిస్థితి చెప్పక్కర్లేదు. అదీ, ఇదీ అనితేడా లేకుండా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. గత నెలలో ఉన్న ధర ఈనెలలో ఉండడం లేదు. ఇప్పుడు ఉన్నధర వచ్చే నెల ఉండదు. ఇలా ధరలను ఇష్టానుసారంగా పెంచుతూనే ఉన్నారు.అయితే ఒక్కడ ఒక విషయం గమనించాలి. రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు మాత్రం ధరలు పాతాళ లోకంలో ఉంటున్నాయి. బియ్యం విషయం తీసుకున్నా ఇది స్పష్టమవుతుంది. ఉత్పత్తిదారుల నుండి, వినియోగదారుడి వద్దకు వచ్చేసరికి రెట్టింపు అయిపోతున్నాయి. పోని వ్యాపారస్తులైనా సంతోషంగా ఉన్నారంటే అదీలేదు. వెనుక రాజకీయ అండలు ఉన్నవారు తప్ప వ్యాపారులు కూడా రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. ఉత్పత్తిదారునికి, వినియోగదారుడికి మధ్య వ్యత్యాసం నిత్యావసర వస్తువుల్లో దేనిని తీసుకున్నా దేశవ్యాప్తంగా వేలాది కోట్లలో తేడా ఉండవచ్చు. ఇదంతా ఎటుపోతున్నది? ఎవరి జేబుల్లోకి చేరుతుంది? తదితర విషయాలన్నీ తెలియనివి కావు. ఇటీవల కూరగాయల పరిస్థితి మరీవిచిత్రంగా తయారైంది. చిల్లర సామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులు లేకుండానేమండిపోతున్నాయి. సామాన్యమైన చిక్కుడు, బెండ,బీర,లాంటివి కూడా కిలోవంద రూపాయలకుపైగా అమ్ముతున్నారు. ఆకు కూరల ధరలు అందుబాటులో లేవు. మరోకపక్క కూరగాయలు పండించే రైతులు ఏమాత్రం సంతోషంగాలేరు.రానురాను కూరగాయల సాగు తగ్గిపోతున్నది. ఇతర పంటల మాదిరి కాదు. ఎప్పటిప్పుడు మార్కెట్‌కు తీసుకుపోయి కూరగాయలను అమ్ముకోవాల్సి ఉంటుంది. రవాణా సౌకర్యాలు లేవు. బతిమాలో, భంగపడో అంతోఇంతో దళారులకు దక్షిణ సమర్పించుకొంటే తప్ప మార్కెట్‌లో అమ్ముకోలేనిపరిస్థితి. మార్కెట్లలో కనీసవసతులు కూడా లేవు. దళారుల దౌర్జన్యాలు పెరిగాయి. ఇన్నిబాధలు పడలేక మధ్యతరగతి రైతులు కూరగాయల సాగుకు మంగళం పాడేరు, పాడుతున్నారు. రైతు బజారులు ఏర్పాటు చేశారు. రైతులే నేరుగా తాము పండించిన కూరగాయాలు తీసుకువచ్చి వినియోగ దారులకు అమ్మేందుకు ఉద్దేశించిన రైతు బజార్లు నేడు అధికశాతం దళారులు ఆక్రమించుకొన్నారు. ధరల పెరుగుదల బాధ అందరిది. సంసారాన్ని సరిదిద్దుకోలేక ఎందరో గృహిణుల ఆవేదన వర్ణనాతీతం. ధరలను అదుపు చేస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారు. కమిటీలు వేస్తున్నారు. రివ్యూలు చేస్తున్నారు. ఫలితం మాత్రం శూన్యం. ●

# జేబులు గుల్ల చేస్తున్న మొబైల్ యాప్‌లు!

డా.పోలం సైదులు

సమాజ పరిణామక్రమంలో భాగంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పుల కారణంగా రోజురోజుకు టెలి కమ్యూనికేషన్ వ్యవస్థలో వస్తున్న మార్పులు అందరికీ తెలిసిందే. దేశంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఫోన్ల వినియోగం కొనసాగుతుందనడంలోఎలాంటి అనుమానం అక్కర్లేదు. కుటుంబంలో ఎంతమంది సభ్యులుంటే అన్ని ఫోన్లు వాడుతున్నారన్న ఆశ్చర్యం అక్కర్లేదు. ఎందుకంటే బడికెళ్లే పిల్లలు సైతం ఆన్‌లైన్ క్లాసులంటూ ఫోన్లు కొనుగోలు చేస్తున్నారనడంలో నిజం లేకపోలేదు. ఎప్పుడైతే 4జి, 5జి అంటూ ఇంటర్నెట్ మొబైల్ డేటా అందరికీ అందుబాటులోకి వచ్చాక వాట్సాప్, యూట్యూబ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్,స్నాప్‌చాట్, థ్రెడ్స్ లాంటి సామాజిక మాధ్యమాల వాడకం చాలాపెరిగి,అవసరానికంటే ఆనందం, కాలక్షేపం కోసం వాడకం ఎక్కువైపోయింది. విచిత్రకరమైన విషయమేమిటంటే ఏవైనా కొత్తవస్తువులు కొన్న, అందంగా రెడీ అయినా,ఏ చిన్నపని చేసిన, ఆనందకరమైన లేదా విచారకరమైన విషయాలైన కూడా చిత్ర, విచిత్రంగా సామాజిక మధ్యమాలలో అప్లోడ్ చేసి లైక్స్,కామెంట్స్ కోసం ఎదురుచూడాల్సిందే. ఇంకా చదువు,సాంకేతిక పరిజ్ఞానంతో సంబంధం లేకుండా రీల్స్ చేస్తున్నారు. ఎంతలా అంటే మానవ సంబంధాలు ప్రత్యక్షంగా కంటే సామాజిక మధ్యమాలలోనే ఎక్కువగా కొనసాగుతున్నాయన్నాడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఆర్థిక లావాదేవీలన్నీ ఫోన్లద్వారా ఫోన్ పే, గూగుల్ పే, పేటియం లాంటి యాప్‌లనుపయోగించి చేస్తున్నారు. మొదట్లో ఇది కేవలం నగరాలకే పరిమితమైనప్పటికి పరిణామం చెంది నేడు చిన్న




పల్లెలో సైతం స్మార్ట్ ఫోన్ కలిగివున్న ప్రతిఒక్కరు బ్యాంకు అకౌంట్ కలిగి నగదురహిత బదిలీలు జరుపుతున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. ఫోన్‌లో ఏమైనా వీడియోలు చూస్తున్నప్పుడు గానీ లేదా గేమ్స్ ఆడుతున్నప్పుడు మధ్య మధ్యలో అడ్వర్టైజ్మెంట్స్ (యాడ్స్) వస్తుంటాయి. గతంలో కస్టమర్లను ఆకర్శించి ఏవో వస్తువులు అమ్ముకోవడానికి యాడ్స్ చేసేవారు. కానీ ఇప్పుడు అలాకాకుండా క్షణాలలో మోసపోయే విధంగా,అవికూడా చదువురాని అమాయక ప్రజలను, పేదలను టార్గెట్ చేసేవిధంగా యాడ్స్ వస్తున్నాయి. ఎలా అంటే వారంరోజులు ఫ్రీ ట్రయిల్ లేదా ఒక్క రూపాయితో నెలరోజుల గడువులంటూ యాప్స్ డౌన్లోడ్ చేసుకోండి. దాని ద్వారా కోటిశ్వర్లు కాండీ, ఇంగ్లీష్ నేర్చుకోండి, ఫేస్బుక్, యూట్యూబ్‌లలో వీడియోలు చూస్తూ, చేస్తూ లక్షలు సంపాదించుకోండి అంటూ కొన్ని యాప్స్, ఇష్టమైన పాటలు వినొచ్చంటూ పలురకాల యాప్స్ కోసం ఎన్నో అడ్వర్టైజ్మెంట్స్ వస్తుంటాయి.పొరపాటున ఉచితమనో లేదా కేవలం ఒక్క రూపాయే కదా! అనీ క్లిక్ చేసి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఒక్క రూపాయి చెల్లిస్తే చాలు, మొదట ఒక్క రూపాయి కట్ అయ్యి యాప్ ఆక్టివేట్ అవుతుంది.అదేవిధంగా ప్రతివారం 180లేదా200 రూపాయలు ఆటోమెటిక్‌గా చెల్లించేటట్లు సెట్టింగ్స్ మారి తెలియకుండానే డబ్బులు వెళ్లిపోవడం జరుగుతుంది. వీటిపై అవగాహనలేని ప్రజలు మాత్రమే మోసపోవడం కాకుండా అన్ని తెలిసిన వారు సైతం ఏదో చూద్దామని మోసపోవడం గమనార్హం. ఈవిధంగా ప్రజలను మోసంచేసే యాప్స్ నిర్వాహకులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.అలాగే ఊరికనే ఏదిఉచితంగా రాదు. కష్టపడకుండా ఎవరు రాత్రిరాత్రికే కోటిశ్వర్లు కాలేరు.కావున ఇలాంటివి నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ●

# విద్యార్థుల్లో వైజ్ఞానిక ప్రతిభ ప్రతిబింబించాలి

దాడిశెట్టి శ్యామ్ కుమార్

విజ్ఞాన శాస్త్ర ప్రస్థానంలో నాటి భారత దేశంలోని వైజ్ఞానిక శాస్త్రవేత్తల అనుభవాల సారాన్ని అధ్యయనం చేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసి పట్టుకుని విచక్షణతో కూడిన ఆలోచనత్మక విధానాలతో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతూ భారత దేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలవడానికి శ్రద్ధ, ఆసక్తితో నేటి తరం సైన్స్ పరిజ్ఞానం వైపు దృష్టి సారిస్తూ ఉండడం విశేషం. ఈ క్రమంలో పాఠశాల విద్యా స్థాయి నుండే బోధనాభ్యసనంలో భాగంగా శాస్త్ర విషయాలపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అంశాలపై విద్యార్థులకు బోధకులచే అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న విజ్ఞాన ప్రతిభను సృజనాత్మక ఆలోచన ధోరణిలను వెలికి తీసేందుకు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వివిధ రకాల విద్యాసంస్థలు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు విద్యార్థి దశ నుండి అనేక రకాలైనటువంటి వైజ్ఞానిక వేదికలను పరిచయం చేస్తూ విద్యా సంవత్సరంలో భాగంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తుండడం విద్యార్థులు నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందేమో. ఆయా కాలాల్లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారంకోసం పరిశోధనలు చేసే ప్రయత్నంలో నిస్వార్థంగా తన జీవితంలో కనుగొన్న కొత్త విషయాల ఆవిష్కరణలను ప్రపంచ వ్యాప్తం చేస్తూ భావితరాలకు మరింత సులభతరం చేసే విధంగా భారతదేశ శాస్త్రవేత్తలు చేస్తున్న కృషి అనిర్వచితమైనది. ఇలాంటి శాస్త్రవేత్తలస్ఫూర్తితో నేటితరం ముందుకు పురోగామించాల్సిందే. అవసరాలను సులభంగా తీర్చే సాంకేతిక ఉపకరణాల వినియోగంతో జీవన విధానాలు కొనసాగాటానికి మానవ మేధస్సు ఎప్పటికీ కుతూహలంగానే ఉంటుంది. దీనికి ప్రధానంగా విద్యావ్యవస్థలో అక్షరాస్యత పెరుగుదల అతి ముఖ్యమైనది.ఈ క్రమంలో దేశంలో అన్నిరంగాల్లో సాంకేతికతను అనుసంధానం చేస్తుండడంతో సమాజంలో విద్యావ్యవస్థలో అనేక మౌలిక మార్పులు గోచరిస్తూనే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్, డ్రోన్, రోబోటిక్ సిస్టం లాంటి అనేకమైనటువంటి ఉపకరణాలు రాబోవు కాలంలో మరింత రూపాంతరంచెంది మానవుని అవసరాలను సులభతరం చేస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. సహజంగా విద్యార్థి దశలో విద్యార్థులు ఎదుగుతున్న క్రమంలో అనేక సంఘర్షణలు అధిగమిస్తూ తమ చుట్టూఉన్న పరిసరాలపై విషయాలపట్ల ఆసక్తిని ప్రదర్శిస్తుంటారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువగా ఉంటుంది. విద్యార్థుల అభిరుచి, నైపుణ్యాలను పెంపొందించే విధంగా వారి ఆలోచనలు సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా విద్యావ్యవస్థలు కూడా ఉపయోగంగా ఉంటాయి. అంతేకాకుండా వైజ్ఞానిక అంశా



లపై తర్ఫీదు పొందిన విద్యార్థుల మేధస్సు దేశానికి సమాజానికి ఏదో చేయాలని తపన కలిగి ఉంటుంది. మేధావులుగా శాస్త్రవేత్తలుగా దేశ భక్తులుగా ఎదుగుతూ కార్యదీక్షతో ఎనలేని సేవలను స్వదేశానికి అందించడానికి దోహదం చేస్తుంటాయి. భారతదేశ స్వాతంత్ర్యానంతరం అక్షరాభ్యాసం మెరుగుపడుతున్న క్రమంలో విద్యావ్యవస్థలు శాస్త్రపరిజ్ఞానం వైపుగా కొత్త విషయాలపట్ల విద్యార్థులు అవగాహన పెంచుకునేందుకు అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో అనేక అంశాల్లో విషయ పరిజ్ఞానం అందించుటకు దోహదంచేస్తుండడం విశేషం. భారతదేశంలో ఉన్నశాస్త్రవేత్తల పరిజ్ఞానాన్ని మరింత అవగాహన చేసుకుని నేటితరం రేపటి తరానికి స్ఫూర్తిదాయకంగా మారాలి. ప్రాచీన కాలంలోనే భారతదేశంలో విద్యాపరంగా విలసిల్లిన నలంద విశ్వవిద్యాలయంఅంతర్జాతీయంగా గుర్తింపు ఉండేదని వివిధ దేశాల నుండి ఎందరో ఇక్కడికి వచ్చి అన్ని అంశాల్లో విజ్ఞాన పరిశోధనాత్మక అంశాలు తెలుసుకునే వారని చరిత్రకారులు చెబుతుంటారు. అలాంటి భారతదేశంలో చారిత్రక పరిశోధనలపై మరింత లోతుగా అధ్యయనం చేసి ఆనాటి శాస్త్రవేత్తల ఆలోచనాత్మక విధానాలకు మరింత మెరుగులు దిద్దాల్సిన ఆవశ్యకత నేటి తరానికి ఎంతైనా ఉంది.ప్రస్తుత భారతదేశం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ఆరితేరిన శాస్త్రవేత్తల వల్ల ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందడం జరిగింది. శాస్త్ర పరిజ్ఞాన అభివృద్ధిలో భారతదేశంలో వస్తున్న అనేక మార్పులు చేర్పులు యువతను శాస్త్ర పరిజ్ఞాన వైపు దృష్టిని సారించే విధంగా చేస్తున్నాయి. స్వశక్తితో భారతదేశం ఎదుగుతూ విజ్ఞాన పురోగతి సాధిస్తూనే ఉంది.ఖగోళ అంతరిక్ష పరిశోధనలు చంద్రయాన్ లాంటి ప్రయోగాలు విజయవంతం కావడం భవిష్యత్తు కాలాల్లో ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రగామి దేశంగా నిలబెడుతున్న విధానంలో శాస్త్రవేత్తల కృషి అధికంగానే ఉంటుంది.సమస్యలకు పరిష్కారం కోసం కొత్త విషయాలను కనుగొనేందుకు సమాజం కొరకు శాస్త్రవేత్తలు చేసే కృషి ఫలితాలు సమస్య సాధనలో ఎంతో సహాయపడుతుంది. శాస్త్రవేత్తలు ఎన్నోఏళ్లు కష్టపడి నిస్వార్థంగా తన జీవితంలో కనుగొన్న అనేక కొత్త ఆవిష్కరణలు ఫలితాలు సమస్య సాధనలో మరింత సులభతరం చేసే విధంగా భావితరాలకు ప్రేరణగా నిలుస్తున్న శాస్త్రవేత్తల కృషి అమోఘమైనదే. శాస్త్రవేత్తల పరిశోధన ఆవిష్కరణలు మార్గదర్శకంగా రాబోవు కాలాల్లో ఉన్నతమైన సమాజం శ్రేయస్సు కొరకు విద్యార్థి దశ నుండే విద్యార్థుల ఆలోచన ధోరణులను వెలికితీసేందుకు విద్యావ్యవస్థలో తార్కిక, పరిశీలన, ప్రయోగాత్మక విధానాలను ప్రతిబింబించే విధంగా మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ పెంచుకునేందుకు ఇన్స్పైర్ అవార్డ్స్, వైజ్ఞానిక ప్రదర్శనలు, సైన్స్ సెమినార్స్ లాంటి అనేక కార్యక్రమాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తుండడం అభినందనీయం. ఏది ఏమైనా కాలంతో పాటు తరం మారుతున్నా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను విస్మరించకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థులు విద్యావ్యవస్థలో బోధకుల అనుభవాల మార్గదర్శకత్వంతో సమాజ శ్రేయస్సు కొరకు విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాల్లో స్వదేశీ పరిజ్ఞానంతో సరికొత్త ఆవిష్కరణలతో మరింత పురోగతి సాధించగలరని ఆకాంక్షించడంలో సందేహం లేదు. ●



శుక్రవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళులర్పిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

## రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి
# పుతిన్ ఘన నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత పర్యటనకు విచ్చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనలో భాగంగా ఆయన రాజ్‌ఘాట్‌ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు. గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పుతిన్ వెంట కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఉన్నారు. అనంతరం పుతిన్ అక్కడి సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో పుతిన్‌కు సంప్రదాయబద్ధంగా గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇరు దేశాల ఉన్నతాధికారులు ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ హైదరాబాద్ హౌస్‌లో భారత్ రష్యా ఫోరమ్ ద్వైపాక్షిక భేటీ జరిగింది. ఈ భేటీలో రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం, ప్రాంతీయ భద్రత, దీర్ఘకాలిక ఆర్థిక భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై చర్చించారు.

## పాకిస్థాన్ సిడిఎఫ్‌గా
# ఆసిమ్ మునీర్ నియామకం
### నోటిఫికేషన్ విడుదల చేసిన అధ్యక్ష కార్యాలయం



**ఇస్లామాబాద్, డిసెంబరు 5:** పాకిస్తాన్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన ఫీల్డ్‌మార్షల్ ఆసిమ్‌మునీర్‌ను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సిడిఎఫ్)గా నియమించింది. ఈ మేరకు పాక్ అధ్యక్ష కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసిమ్ మునీర్‌కు సిడిఎఫ్ రూపంలో అపరిమిత అధికారాలను కట్టబెట్టింది. ఒక విధంగా చెప్పాలంటే, ప్రభుత్వానికి సమాంతర వ్యక్తిగా, పౌర ప్రభుత్వం కన్నా ఎక్కువగా ఆయన అధికారాలు ఉంటున్నాయి. ఈ సిడిఎఫ్ పదవిలో మునీర్ ఐదేళ్లపాటు కొనసాగుతారు. పాక్ ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన మునీర్ పదవీకాలం గత నెల 29వ తేదీతో ముగిసింది. ఇదిలా ఉండగా పాక్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలను ఏకీకృతం చేసేందుకు పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణ ద్వారా సిడిఎఫ్ పదవిని సృష్టించింది. 'ఏడేళ్ల కాలానికి ఏకకాలంలో సైనిక దళాల చీఫ్‌గా వ్యవహరించేందుకు సిడిఎఫ్ పదవికి ఆసిమ్ మునీర్‌ను నియమించాలని పాక్ ప్రధాని సమర్పించిన సిఫారసును అధ్యక్షుడు అలీ జర్దారీ ఆమోదించారు' అని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది.

**పాక్ న్యూక్లియర్ బటన్ ఆసిమ్ చేతిలో..**

సిడిఎఫ్ పదవి ద్వారా ఆయన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లకు అధిపతిగా ఉంటారు. దేశంలో అణ్వాయుధాలు, క్షిపణి వ్యవస్థలను నిర్వహించే నేషనల్ స్ట్రాటజిక్ కమాండ్ కంట్రోల్ పర్యవేక్షణ ఈయన ఆధీనంలో ఉంటుంది. దీంతో, మునీర్ పాక్‌లో అత్యంత శక్తివంతమైన సైనిక వ్యక్తిగా నిలిచారు. ఆసిమ్ మునీర్‌కు ఆ దేశ అధ్యక్షుడితో సమానంగా చట్టపరమైన రక్షణ కల్పించింది. అధ్యక్షుడి లాగే ఫీల్డ్‌మార్షల్ అయిన ఆసిమ్ మునీర్‌కు జీవితకాలంపాటు ప్రాసిక్యూట్ చేసే అవకాశం కూడా ఉండదు. వైమానిక దళం, నావికా దళాధిపతులకు కూడా ఇది వర్తిస్తుంది. సైన్యంపై పూర్తి పర్యవేక్షణ ఇకపై పాక్ ప్రభుత్వానిది కాదు. ఆసిమ్ మునీర్ చేతిలోనే పూర్తి సైన్యం ఉంటుంది. పాక్ మీడియా నివేదికల ప్రకారం, సిడిఎఫ్‌కు ఇప్పుడు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సిఓఎఎస్) పదవి నియామకాల్ని చేపట్టే అధికారం ఉంటుంది.

## రష్యాకు ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుగా
# కూడంకుళం అణువిద్యుత్కేంద్రం
### అంతర్జాతీయ మీడియాతో రష్యా అధ్యక్షుడు పుతిన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రమైన కూడంకుళం ప్రాజెక్టు నిర్మాణంలో రష్యా పూర్తిస్థాయిలో సహకరిస్తోందని ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం నిర్మాణం మా ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్. తమిళనాడులోని ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు రియాక్టర్లలో ఇప్పటికే రెండు పనిచేస్తున్నాయి. మరో నాలుగు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం మొదలుపెడితే, భారత ఇంధన అవసరాలను ఇది ఎంతగానో దోహదపడుతుందని పుతిన్ అన్నారు. కూడంకుళంలోని మూడో రియాక్టర్ కోసం రష్యా నుంచి తొలి విడత అణు ఇంధనం భారత్‌కు చేరిన నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత ఇంధన వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది, దీనికి అవసరమైన చమురు, గ్యాస్, బొగ్గు వంటి ఇంధనాలను నిరంతరాయంగా సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. "చిన్న తరహా మాడ్యులర్ రియాక్టర్లు, నీటిపై తేలియాడే అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై కూడా చర్చలు జరుపుతున్నాం. అలాగే, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో అణు సాంకేతిక వాడకంపై కూడా దృష్టి సారిస్తాం అని ఆయన తెలిపారు.

## పుతిన్ భారతపర్యటనపై చైనా మీడియా విస్తృత కవరేజ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనపై చైనా మీడియా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రష్యా చమురు సహా వివిధ ఉత్పత్తులపై అమెరికా ఆంక్షలు, అధిక సుంకాలు విధించడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆయన భారత్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా, భారత్ మధ్య బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఈ పర్యటన స్పష్టమైన సందేశాన్ని పంపిస్తుందని చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఈ రెండు దేశాలు పాశ్చాత్య ఒత్తిడికి తలొగ్గవని తెలిపింది. ప్రపంచంలో ఏ దేశమూ ఒంటరి కాదన్న సందేశాన్ని పుతిన్ పర్యటన చాటుతోందని చైనా మీడియా పేర్కొంది. చైనా ఫారెన్ అఫైర్స్ యూనివర్సిటీలోని ప్రొఫెసర్ లీ హైడాంగ్ గ్లోబల్ టైమ్స్‌తో మాట్లాడుతూ, భారత్, రష్యా దేశాలు ఎవరిపైనా ఆధారపడకుండా, తమ సామర్థ్యాలను తామే సొంతంగా, మరింత శక్తిమంతంగా తయారు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయని అర్థమవుతోందని అన్నారు. ఇరుదేశాల మధ్య సమన్వయం, సహకారమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉభయ దేశాలు పరస్పర మద్దతుతో బలమైన బంధాన్ని ఏర్పరచుకున్నాయని వ్యాఖ్యానించారు. అమెరికాసహా పశ్చిమదేశాల ఆంక్షలు, ఒత్తిడి ఫలించకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

# పాన్ మసాల కంపెనీలపై సెస్సు

### బిల్లుకు లోక్‌సభ ఆమోదం
### పదేళ్లలో రైల్వేలో 5.08లక్షల ఉద్యోగాల భర్తీ: మంత్రి అశ్వినీ వైష్ణవ్
### న్యాయవ్యవస్థ ఎఐ వినియోగం ప్రతిపాదన లేదు: కేంద్ర మంత్రి
### కార్తీకదీపంపై లోక్‌సభలో రగడ
### రాజ్యసభలో ఇండిగోపై రభస



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధించి, ఆ వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించాలని ప్రతిపాదించే హెల్త్ సెక్యూరిటీ సె నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిలు 2025ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై సెస్సును ప్రతిపాదిస్తూ రూపొందించిన బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభంలోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లో సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బిల్లుపై చర్చకు మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం సమాధానమిస్తూ, ప్రజారోగనయం రాష్ట్రం అంశం కాబట్టి సెస్సును రాష్ట్రాలతో పంచుకుంటామన్నారు. దీంతో పార్లమెంటు దిగువ సభలో ఈబిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు.

గత పదేళ్ల కాలంలో భారత రైల్వేలు 5.08 లక్షల మందిని నియమించుకున్నాయని, ఇది గత దశాబ్దంతో పోలిస్తే 23.6శాతం పెరిగిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పార్లమెంటులో ప్రకటించారు. ఇందులో 2024, 2025 వార్షిక క్యాలెండర్ సంవత్సరాలకు 1,20,579 ఖాళీల నియామకం కూడా ఉందన్నారు. ఈ శ్రామిక శక్తి పెంపుదల కార్యాచరణ, సాంకేతిక మరియు వినూత్న అవసరాలను తీరుస్తుందని మంత్రి పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో ఎఐ (కృత్రిమ మేథ) వినియోగాన్ని అన్వేషించడానికి సుప్రీంకోర్టు ఒక కమిటీని ఏర్పాటు చేసింది, అయితే ఎఐ ఆధారిత పరిష్కారాలు, నియంత్రిత పైలట్ దశలోనే ఉన్నందున న్యాయ ప్రక్రియలో ఎఐ సాధనాలను స్వీకరించడానికి ఎటువంటి అధికారిక విధానం, మార్గదర్శకాలు లేవని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభలో ప్రకటన చేశారు. ఈ-కోర్టుల దశ-3 వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక ఆమోదించబడిన ప్రాంతాల్లో మాత్రమే అధికారులు ఎఐని ఉపయోగిస్తారని మంత్రి పేర్కొన్నారు.

**కార్తీకదీపం రగడ:** మధురైలోని తిరుపుంద్రం కొండపై కార్తీక దీపాన్ని వెలిగించకుండా స్థానిక ప్రభుత్వం భక్తులను అడ్డుకుంటోందని లోక్‌సభలో బిజెపి, డిఎంకె సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. సుబ్రమణ్య స్వామి ఆలయ శిఖరంపై ప్రతి ఏడాది తరహాలో కార్తీక దీపాన్ని వెలగించేందుకు వెళ్లిన భక్తులను ఎందుకు అడ్డుకున్నారని బిజెపి సభ్యులు నిలదీశారు. ఆ ఆరోపణలను డిఎంకె నేత టిఆర్ బాలు ఖండించారు. తమిళనాడులో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. ఆ ఆరోపణలను కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ కొట్టిపారేశారు. ఆరాధించే హక్కును తమిళనాడు సర్కారు నొక్కిపెడుతోందన్నారు. తిరుపుంద్రం కొండపై వెలిగించే కార్తీక దీపం అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె సభ్యులు ఇవాళ లోక్‌సభ వెల్‌లోకి దూసుకెళ్లారు. సభలో గందరగోళం నెలకొనడంతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేశారు. ఇదే అంశాన్ని మళ్లీ జీరో అవర్‌లో లేవనెత్తారు. తిరుపుంద్రం కొండపై కార్తీక దీపాన్ని వెలిగించ్చుకోవచ్చు అని మద్రాసు హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.. దాన్ని తమిళనాడు సర్కారు వ్యతిరేకిస్తున్నది. కొండపై దీపాన్ని ఎవరు వెలిగించాలి, హిందూ దేవాదాయశాఖ బోర్డు సభ్యులా లేక హైకోర్టు జడ్జి తీర్పును పట్టుకుని తిరుగుతున్నవాళ్లా అని బాలు అడిగారు. జడ్జి ఐడియాలజీతో తీర్పు ఇచ్చినట్లు ఆయన కామెంట్ చేయడాన్ని కేంద్ర మంత్రి మురుగన్ తప్పుపట్టారు. పూజా హక్కును తమిళనాడు ప్రభుత్వం అణిచివేసిందని మంత్రి ఆరోపించారు. బిజెపి- డిఎంకె సభ్యుల మధ్య తీవ్రవాగ్యుద్ధం చోటుచేసుకోగా, సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

**రాజ్యసభలో ఇండిగోపై రభస:** దేశవ్యాప్తంగా ఇండిగో దాదాపు 500కు పైగా విమానాలను రద్దు చేయడంపై రాజ్యసభ దద్దరిల్లింది. ప్రభుత్వం ఏకపక్ష విధానాలతోనే సమస్య తలెత్తిందని కేంద్రం తీరుపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారీ జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తుతూ, గత మూడురోజులుగా వందలాది విమానాలు రద్దు చేయడంతో పార్లమెంటు సభ్యులతోపాటు సాధారణ పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక ఎయిర్‌లైన్స్ గుత్తాధిపత్యం కారణంగానే ఈ సమస్య తలెత్తిందని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏ చర్యలు తీసుకుంటున్నారో సభకు తెలియజేయాలని కోరారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, ఇండిగో వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తుకు ఆదేశించిందని తెలిపారు. ఇదే సందర్భంగా శివసేన(యుబిటి) ఎంపి ప్రియాంక చతుర్వేది రూల్ 180 కింద నోటీసు ఇచ్చారు.

## అమెరికాలో శరణార్థులకు షాక్..
# వర్క్ పర్మిట్లు కుదింపు

**వాషింగ్టన్, డిసెంబరు 5:** వలసదారులపై కఠిన విధానాలు అమలుచేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. శరణార్థులకు ఇచ్చే వర్క్ పర్మిట్‌ల కాలవ్యవధిని కుదిస్తున్నట్లు యుఎస్ సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) ఓ ప్రకటనలో తెలిపింది. శరణార్థులు, ఆశ్రయం పొందాలనుకునే వారు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న వారు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ కార్డ్ (ఇఎడి) కింద అనుమతులు జారీ చేస్తారు. దీనికి అయిదేళ్ల కాలవ్యవధి ఉండేది. తాజా సవరణలతో దాన్ని 18 నెలలకు కుదించారు. భద్రతా కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యుఎస్‌సిఐఎస్ తెలిపింది. ఇటీవల అధ్యక్ష భవనానికి సమీపంలో ఇద్దరు నేషనల్ గార్డులపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.

# ఆలయాల సొమ్మును బ్యాంకుల మనుగడకోసం వాడొద్దు

### సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** ఆలయాలకు చెందిన డబ్బును ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించవద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించవద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారిస్తూ న్యాయస్థానం పై వ్యాఖ్యలు చేసింది. మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలనుకుంటున్నారా? కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు ఆ నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముంది? అని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. మీరు ప్రజల్లో విశ్వసనీయత పెంచుకోవాలి. కస్టమర్లను, డిపాజిట్లను ఆకర్షించలేకపోతే అది మీ సమస్య అని ఘాటుగా వ్యాఖ్యానించింది.

## రష్యన్‌భాషలో ఉన్న భగవద్గీతను
# పుతిన్‌కు బహూకరించిన మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత పర్యటకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు రష్యన్ భాషలో అనువదించిన పవిత్ర గ్రంథం భగవద్గీతను ప్రధానిమోడీ బహూకరించారు. ఢిల్లీ చేరుకున్న పుతిన్‌ను స్వాగతించిన అనంతరం, ఇరువురు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్‌కు వెళ్లారు. అక్కడ పుతిన్ గౌరవార్థం మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌కు భారత్‌కు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది. మా చర్చల కోసం ఎదురుచూస్తున్నాను. భారత్‌రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచిందని పేర్కొన్నారు. విదేశీనేతలు భారత్ పర్యటనకు వచ్చిన మన దేశ సంస్కృతి సాంప్రదాయాలుప్రతిబింబిచే గుర్తులను వారికి అందించడం సాంప్రదాయంగా వస్తోంది. అలాగే ప్రధానిమోడీ విదేశీ పర్యటనల్లో కూడా ఆదేశాధినేతలు మోడీకి తమ దేశ తీపి గుర్తులను అందిస్తుంటారు. కాగా భారత్‌కు నాలుగోసారి పర్యటనకు వచ్చిన పుతిన్‌కు భారత్ అపురూప ఆతిథ్యం ఇచ్చింది. అడుగడుగునా బందోబస్తుతోపాటు ఇరువురునేతలు ఒకే కారులో ప్రయాణించి ప్రపంచ నేతలనుకూడా ఆకర్షించారు.

# ప్రధాని మోడీ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గరు
### మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రధాని నరేంద్ర మోదీతో రెండు రోజుల శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధానిపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోడీ ఎవరి ఒత్తిళ్లకూ సులభంగా తలొగ్గరని, ఆయన నాయకత్వాన్ని చూసి భారత ప్రజలు గర్వపడాలని వ్యాఖ్యానించారు. భారత్‌రష్యా బంధం ఏ మూడో దేశానికీ వ్యతిరేకం కాదని, కేవలం ఇరు దేశాల జాతీయ ప్రయోజనాల ఆధారంగానే తమ భాగస్వామ్యం కొనసాగుతోందని పుతిన్ స్పష్టం చేశారు. ప్రధాని మోడీతో భేటీకి కొన్ని గంటల ముందు ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా వైఖరిపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ కొన్ని బాహ్య శక్తుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ, నేనూ, ప్రధాని మోదీ ఎప్పుడూ ఎవరికీ వ్యతిరేకంగా పనిచేయాలని భావించలేదు. మా లక్ష్యాలు వేరు. ఇరు దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడంపైనే మా దృష్టి ఉంటుందని పుతిన్ వివరించారు. ఇంధన రంగంలో భారత్‌తో పెరుగుతున్న సహకారాన్ని చూసి కొందరు ప్రపంచ ఆటగాళ్లు అసంతృప్తితో ఉన్నారని ఆయన అమెరికాను దృష్టిలో పెట్టుకుని వ్యాఖ్యానించారు. ఆంక్షలు ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య ఇంధన సహకారం స్థిరంగా కొనసాగుతోందన్నారు. వాణిజ్య లావాదేవీలు కూడా ఎక్కువగా పాశ్చాత్య బ్యాంకింగ్ వ్యవస్థలకు దూరంగా, జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ దేశం ముందు, తన ముందు చాలా సవాలుతో కూడిన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు.

## సంక్షిప్తంగా..

### ట్రావెల్‌బ్యాన్ 30 దేశాలకు పెంచే యోచనలో అమెరికా



**వాషింగ్టన్, డిసెంబరు 5:** అమెరికా తన ప్రయాణ ఆంక్షల పరిధిని భారీగా విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం 19 దేశాలపై ఉన్న ఈ నిషేధాన్ని 30కి పైగా దేశాలకు పెంచాలని యోచిస్తున్నట్లు యూఎస్ హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. నిషేధిత దేశాల సంఖ్యపై కచ్చితమైన అంకె చెప్పనప్పటికీ, ఆ సంఖ్య 30కి పైగానే ఉంటుందని తెలిపారు. కొన్ని దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల గుర్తింపును ధ్రువీకరించలేని పరిస్థితుల్లో ఉన్నాయి. అలాంటి దేశాల నుంచి వచ్చేవారిని తనిఖీ చేయడం కష్టం. కాబట్టి వారిని మా దేశంలోకి ఎందుకు అనుమతించాలని ఆమె ప్రశ్నించారు. ఇటీవల వాషింగ్టన్ డీసీలో ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులను కాల్చి చంపిన ఘటనే ఈ నిర్ణయానికి తక్షణ కారణంగా తెలుస్తోంది.

### పార్లమెంటులో గందరగోళం సృష్టించొద్దు: శశిథరూర్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఇతర అంశాలపై ప్రతిపక్షాలు ఆందోళనలు లేవనెత్తుతుండడంతో పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు నెలకొంటుండడంపై కాంగ్రెస్ నేత శశిథరూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పార్లమెంట్‌లో చర్చించడానికి గందరగోళం సృష్టించాల్సిన అవసరం లేదని ప్రతిపక్షాలను విమర్శించారు. ఇక్కడ దేశం కోసం, ప్రజల కోసం మాట్లాడాలే తప్ప అరిచి గందరగోళం సృష్టించవద్దని సహచర ఎంపిలకు సూచించారు. నేను మొదటినుంచి ఇదే చెబుతున్నాను. సోనియాగాంధీతో సహా నా పార్టీల నాయకులకు ఈ విషయం బాగా తెలుసు. పార్టీలో నేను ఒంటరిని కావచ్చు. కానీ, ప్రజలు తమకు పార్లమెంట్‌లో ప్రాతినిథ్యం వహించడానికి నన్ను ఎన్నుకున్నారు. అంతేకానీ ఇక్కడ అరవడానికి, గందరగోళం ృష్టించడానికి కాదు. వారి కోసం,దేశం కోసం నా తెలివితేటలు ఉపయోగించి మాట్లాడాలనే ఉద్దేశంతో నన్ను ఇక్కడికి పంపారు అని శశథరూర్ వ్యాఖ్యానించారు.

### ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన కీలక వెబ్‌సైట్లు

**చికాగో, డిసెంబరు 5:** ప్రపంచంలో అతిపెద్ద కంటెంట్ డెలివరీ నెట్‌వర్క్ (సిసిఎన్) సంస్థ క్లౌడ్‌ఫ్లేర్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ప్రపంచ వ్యాప్తంగా కీలక వెబ్‌సైట్లు, యాప్‌ల సేవలు నిలిచిపోయాయి. భారత్‌లో క్యాన్వా, బుక్‌మైషో, గ్రో, జెరోధా వంటి కీలక సంస్థల సేవలతో పాటు అంతర్జాతీయంగా లింక్డ్ఇన్, స్పేస్‌ఎక్స్, కాయిన్‌బేస్ వంటి సైట్లు యూజర్లకు అందుబాటులో లేకుండా పోయాయి. ఈ అంతరాయంపై క్లౌడ్‌ఫ్లేర్ వెంటనే స్పందించింది. తమ డ్యాష్‌బోర్డ్, ఏపీఐలలో సమస్యలు తలెత్తినట్లు గుర్తించామని, వెంటనే పరిష్కార మార్గాలను అమలు చేశామని తెలిపింది. ప్రస్తుతం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఇలా అంతరాయం కలగడం నెలరోజుల వ్యవధిలో ఇది రెండోసారి. నవంబర్ 18న కూడా ఇలాంటి అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే.

### గడువుకు ముందే సోషల్‌మీడియాలో మైనర్ల ఖాతాలు బ్లాక్!




**కాన్‌బెర్రా, డిసెంబరు 5:** 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించకుండా ఆస్ట్రేలియా ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది. డిసెంబర్ 10వ తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది. దీనితో గడువుకు ముందే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైన సోషల్ మీడియాల్లో అక్కడి పిల్లలను మెటా బ్లాక్ చేస్తోంది. తమ నిర్ణయంపై ఆస్ట్రేలియా ఇంటర్నెట్ రెగ్యులేటరీ స్పందిస్తూ, పిల్లలను సోషల్ మీడియా యాప్‌లకు దూరంగా ఉంచేందుకు తాము తీసుకుంటున్న చర్యలను ప్రపంచ దేశాలు అనుసరించాలని సూచించింది. పదహారేళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే నిర్ణయం గురించి మొదట తాను ఆందోళన చెందానని, కానీ ఈ విధానాన్ని చాలామంది తల్లిదండ్రులు స్వాగతిస్తుండటంతో తన ఆలోచనను మార్చుకున్నానని సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ పేర్కొన్నారు.

## ప్రియురాలితో జపాన్ పర్యటనకు వెళ్లిన కెనడా మాజీ పిఎం జస్టిన్ ట్రూడో



**టోక్యో, డిసెంబరు 5:** కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో .. అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్న వేళ తాజాగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వీరు జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ దేశ మాజీ ప్రధాని ఫ్యుమియో కిషిదాతో భేటీ అయ్యి, ఆయన ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కిషిదా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ట్రూడో తన భాగస్వామి పెర్రీతో కలిసి జపాన్ సందర్శించారు. మాతో కలిసి భోజనం చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు.. దేశాల అధినేతలుగా మేము అనేకసార్లు కలిశాము. అప్పుడు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మేం కలిసి పనిచేశాం. మా స్నేహాన్ని ఇలాగే కొనసాగించడం ఆనందంగా ఉంది' అని రాసుకొచ్చారు. ట్రూడో పెర్రీతో కలిసి దిగిన ఫొటోను కూడా ఆయన పంచుకున్నారు. ఇక, కిషిదా పోస్టును ట్రూడో రీపోస్టు చేశారు. జపాన్ మాజీ ప్రధానితో భేటీ కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దాదాపు దశాబ్దం పాటు కెనడా ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడో.. ఈ యేడాది ప్రారంభంలో తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జూలైలో ట్రూడో-పెర్రీలు రెస్టారెంట్‌లో తొలిసారి కనిపించారు.

### వైద్యుణ్ణి కావాలన్న కోరిక నెరవేరలేదు,

## రోగులకు సేవ చేసే భాగ్యం దక్కింది

### మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: డాక్టర్ కావాలన్నది నా కోరిక, అది నేరవేరలేదు, మరో రీతిలో రోగులకు సేవ చేసే అవకాశం దక్కిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తన తల్లి, సోదరి క్యాన్సర్‌తో చనిపోయారని, తనకు వైద్యుడిగా చూడాలని సోదరి కోరినా నెరవేర్చలేకపోయానని గుర్తు చేశారు. వైద్యుణ్ణి కాలేకపోయినా ఆ శాఖకు మంత్రిగా సేవచేసే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. ప్రాణం పోసేవాడు దేవుడైతే ప్రాణం నిలిపేవాడు వైద్యుడు. అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిని ఉద్యోగంలా కాకుండా సేవాభావంతో, మానవతా దృక్పథంతో చూడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ఏపీ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వైద్యుల ఆత్మీయ సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేదలకు అందుబాటులో ఉండాల్సిన కొందరు వైద్యులు పిహెచ్‌సీల్లో ఉండడం లేదని, కమీషనర్ తనిఖీల్లోనూ తాళాలు వేసి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఒక్క ప్రాణమైనా పోయిందన్న మాట రాకూడదన్నారు. ఎంబీబీఎస్ వైద్యులకు ఇన్‌సర్వీస్ కోటా, పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, గిరిజన అలవెన్సులు, తదితర హామీల అమలు దస్త్రం ఆర్థిక శాఖ వద్ద ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ కమీషనర్ వీరపాండ్యన్ ప్రజారోగ్య శాఖ సంచాలకులు పద్మావతి, పీహెచ్‌సీ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర నాయక్, కోశాధికారి డాక్టర్ వినోద్ తదితరులు మాట్లాడారు.

## 64యేళ్ల వృద్ధుణ్ణి ... బ్రతికున్నపుడే శ్రీవారిదర్శనం కల్పించండి



● 'డయల్ యువర్ ఇఒ'కు దివ్యాంగ భక్తుడి ఆవేదన ● తిరుమల వాహనాల్లో భక్తిపాటలు వినిపించండి ● క్యూలైన్లలో అన్నప్రసాదాలు వృధా కాకుండా చూడండి

తిరుమల, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: వయస్సు 64ఏళ్ళు దాటుతోంది... ఎక్కువ కాలం బ్రతకను.. ఉన్నప్పుడే ఆ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించండి అని వేడుకుంటూ ఓ దివ్యాంగ భక్తుడు చేసిన విజ్ఞప్తితో టిటిడి అధికారులు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. తాను బ్రతికున్నపుడే ఒక్కసారి ఆ దేవుని దర్శనం కల్పించండని కోరారు. తిరుపతి జిల్లా వెంకటగిరికి చెందిన మహేశ్వరయ్య శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమానికి ఫోన్‌చేసి ఆ దేవదేవుని దర్శనం చేసుకోవాలని కోరడం భక్తిభావాన్ని చాటింది. తన వయస్సు 64ఏళ్ళని, దివ్యాంగుడినని, రెండు మూడేళ్ళకు మించి బ్రతకనని అయితే ఆ శ్రీవారి దర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ శ్రీవారి దయతో మీకు దీర్ఘాయుష్షు ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో టోకెన్లు విడుదల చేస్తున్నాం. దివ్యాంగుల దర్శనం పై అధికారులు మీకు అవగాహన కల్పిస్తారని ఓదార్చారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతి భక్తుడు తమ అభిప్రాయాలను వెల్లడించడం సహజమేనని, అయితే అందుబాటులో ఉన్న సమయం, యాత్రికుల సంఖ్య దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భీమవరం నుండి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దివ్యాంగులకు, వృద్ధులకు ఒకేసారి దర్శనం స్లాట్ ఇవ్వడం వల్ల టోకెన్లు బుక్ చేసుకోలేకపోతున్నామని, ఆఫ్‌లైన్ ద్వారా దివ్యాంగులకు టోకెన్లు కేటాయిస్తే బాగుంటుందని కోరారు. ఇందుకు ఇఒ సమాధానమిస్తూ అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని సాఫీగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో టోకెన్లు కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుమలలో నాదనీరాజనం వేదికపై భారతం, రామాయణం, అన్నమయ్య కీర్తనలను పఠించే కార్యక్రమాలు చేపడితే బావుంటుందన్నారు. ఇందుకు ఇఒ సమాధానంగా దీనిపై ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంటున్నామని, అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. ఢిల్లీ నుండి శర్మ మాట్లాడుతూ లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన దాతలకు దర్శనాలు దొరకడం లేదని ఆవేదన చెందారు. దీనిపై స్పందించిన సింఘాల్ మూడునెలల ముందుగానే దాతల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. విశాఖపట్నం నుండి శివశంకర్ మాట్లాడుతూ తిరుమలలో ఆలయంలో టిటిడి ఉద్యోగులు, శ్రీవారి సేవకులు భక్తులను గోవిందా అనే సంభోదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రశ్నకు ఇఒ ఎకె సింఘాల్ సమాధానంగా మరింత పటిష్టంగా అమలుచేస్తామని తెలిపారు. వనపర్తి నుండి సందీప్ మాట్లాడుతూ గోవిందకోటి రాసిన వారందరి పేర్లను ప్రచారం కల్పిస్తే బాగుంటుందని సూచించారు. ఈ సూచనకు ఇఒ తగిన విధంగా పరిశీలిస్తామన్నారు. తెలంగాణ నుండి రామ్మోహన్ మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శన టోకెన్లు ఆన్‌లైన్‌లో కేటాయించడం చాలా మంచి ఆలోచన అని, మధ్యాహ్నం సమయంలో శ్రీవారిమెట్టు మార్గంలో చిన్నపిల్లలను అనుమతించడంలేదని, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి అనుమతిస్తే బావుంటుందని సూచించారు. ఈ విషయంపై ఇఒ స్పందిస్తూ శ్రీవారిమెట్టు మార్గంలో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా భక్తులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ నుండి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు లభించాయని, 60ఏళ్ళు కావడంతో అంగప్రదక్షిణ చేయగలమా అనే అసౌకర్యంగా ఉందన్నారు. ఇందుకు ఇఒ సింఘాల్ సమాధానమిస్తూ స్వామివారి కృపతో మీకు అదృష్ట అవకాశం కలిగినందుకు సంతోషం. అంగప్రదక్షిణ చేయడం పూర్తిగా మీ వ్యక్తిగతమని అన్నారు. చెన్నై నుండి ప్రీతి మాట్లాడుతూ ఆలయం లోపల దర్శన సమయంలో సిబ్బంది, శ్రీవారి సేవకులు భక్తులను నెట్టేస్తున్నారని, ఏకాదశిరోజున భక్తులందరూ ఉపవాసం ఉంటారని అందుకు తగిన విధంగా ప్రసాదాలు పంచితే మంచిదని కోరారు. దీనిపై సింఘాల్ సమాధానమిస్తూ భక్తులందరికీ ఎక్కువ సమయం శ్రీవారిని చూడాలనే కోరిక ఉంటుందని, స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటలకొద్దీ వేచి ఉంటారన్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మాత్రమే అన్నప్రసాదాలు భక్తులకు అందిస్తున్నామన్నారు. ఏలూరు నుండి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక కల్యాణ మండపాన్ని ఆధునీకరించి శ్రీనివాస కల్యాణాలను పునరుద్ధరిస్తే బాగుంటుందని కోరారు. దివ్యాంగుల దర్శన కోటాను పెంచాలన్నారు. ఇందుకు స్పందించిన ఇఒ కల్యాణ మండపం ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామని, వృద్ధులు దివ్యాంగుల కోటా పెంచితే ఇతర భక్తులు ఇబ్బంది పడతారని తెలిపారు. డయల్ యువర్ ఇఒలో సమస్యలు, సూచనలు, సలహాలకు అవకాశం రాని భక్తులు ఈ మెయిల్, వాట్సాప్, కాల్‌సెంటర్, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా తమ సలహాలు, సూచనలు అందిస్తే వాటిపై కూడా చర్యలు చేపడతామని ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, వెంకటయ్య, ఉద్యానవన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు, డిఎఫ్ఒ, ఐటి జిఎం ఫణికుమార్ నాయుడు, వింగ్ విఎస్ఒ ఎస్టీవి రామ్‌కుమార్, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరులో దారుణం

## ఇంట్లో నుంచి లాక్కెళ్లి యువతిపై అత్యాచారం

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రావణ్ కుమార్




ఏలూరు క్రైమ్, డిసెంబరు 5 ప్రభాతవార్త: ఏలూరు జిల్లా కేంద్రంలో ఈనెల రెండో తేదీన దారుణం జరిగింది. అర్ధరాత్రి ఇంట్లో నుంచి మహిళను ఈడ్చుకెళ్లి అత్యాచారం చేసిన సంఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది. ఈ మేరకు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శుక్రవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు పట్టణంలో ఓ ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలను పసికట్టిన రౌడీ షీటర్లు వారిలో ఒక యువతిపై నిర్దాక్షణంగా దాడి చేసి అనంతరం అత్యాచారానికి పాల్పడ్డారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితులు జగదీష్, భవాని కుమార్ లపై గతంలోనే రౌడీ షీట్ తోపాటు సుమారు 10 కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుడు జగదీష్ మంగళగిరిలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 2వ తేదీన ఒక చోరీ కేసులో కోర్టుకు హాజరు కావడానికి జగదీష్ ఏలూరు వచ్చాడు. ఇదే నేపథ్యంలో ఏలూరు రెండవ పట్టణ ప్రాంతానికి చెందిన ఓ యువతితో అతనికి అక్రమ సంబంధం ఉండేది. ఈ నేపథ్యంలో ఈ నెల రెండో తేదీ అర్ధరాత్రి ఆమె ఇంటికి వెళ్లి నిందితులు జగదీష్, భవాని కుమార్ ఘర్షణకు దిగారు. ఘర్షణ పెరగడంతో అక్కడే ఉన్న వేరే యువతిని బలవంతంగా ఈడ్చుకెళ్లి జగదీష్ అనేవ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.

ఈ సంఘటనపై ఏలూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో 3వ తేదీన బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు యువతిని వైద్య చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## పెరిగిన శివయ్య హుండీ రాబడి

● సంస్కరణలతో సత్ఫలితాలు ● ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబరు 5 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు చేస్తున్న పలు సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతల ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. 23 రోజుల్లో హుండీల్లో రూ.1కోటి 41లోల 30వేల 77 లు వచ్చినట్లు వివరించారు. తాను ఇఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆలయంలో దళారుల బెడదకు చెక్ పెట్టామన్నారు. ఆలయంలో చేపట్టిన సంస్కరణల్లో రాబోవు రోజుల్లో ఆన్‌లైన్ అమలు చేస్తున్నట్లు వివరించారు. తాము ఇక్కడ చేపట్టిన సంస్కరణలతో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వేల్లో భక్తులు సదుపాయాలకు సంబంధించి 72 శాతం సాధించి రాష్ట్రంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంచి పేరు వచ్చిందన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టిన పలు సంస్కరణలకు సంబంధించి వివరిస్తూ రాబోవు రోజుల్లో ఆలయ ప్రాకారం లోపల ఎలాంటి కౌంటర్లు ఉండవని ఒకే చోట సేవా టిక్కెట్లుతో పాటు రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు జారి చేయటానికి 8కౌంటర్లు రెండవ గోపురం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కాగా అభిషేకాలు, హోమాలకు సంబంధించిన టిక్కెట్లును ఆన్‌లైన్ ద్వారా ఏర్పాటు చేసామని ఇఓ బాపిరెడ్డి వివరించారు. హుండీల ఆదాయాలు పెరుగుదలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలకు ఉపయోగించే వెండి నాగపడగల రూపంలో 375కిలోల 800 గ్రాములు, బంగారు 034 గ్రాములు వచ్చిందన్నారు. అమెరికా డాలర్లు 19, మలేషియా కరెన్సీ 13, వెరసి 108 నెంబర్లు వచ్చాయని తెలిపారు. హుండీల లెక్కింపులో డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మతల్లి ఆలయంలో ఆర్జేసి తనిఖీలు



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మతల్లి ఆలయం నిర్వహణలో సిబ్బంది వ్యవహార సరళిపై ఆరోపణలు తీవ్రంగా వెల్లువెత్తున్నాయి. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఇక్కడికి భారీగా భక్తులు తరలివస్తారు. ఆలయం నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది. అయితే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని, క్షేత్రస్థాయిలో ఇక్కడ జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలని భక్తుల నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సమీక్షలో తిరుపతమ్మ ఆలయంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో ఆఖరి స్థానంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం వద్ద ప్రస్తుత పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ ఇక్కడ ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. మొదట అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయంలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే అక్కడ చేపట్టాల్సిన మార్పులపై ఆలయ అధికారులతో చర్చించారు. అమ్మవారి ఆలయం వద్దనే ఆలయ ఈవో కార్యాలయం ఉండాలని ఆదేశించారు. దీనికి విరుద్ధంగా అమ్మవారి సత్రాల్లో ఈవో కార్యాలయం ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఆలయం వద్ద ఉండటం వల్ల భక్తుల సమస్యలను తెలుసుకోవటానికి వీలుగా ఉంటుందని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టికుని క్యూలైన్‌లో ఏర్పాటు చేసిన లడ్డుప్రసాదాల కౌంటర్లను ఉత్తరం వైపుకు మార్చాలన్నారు. అదే విధంగా ఆలయ పరిసరాలలో ఉన్న దుకాణాలను తొలగించి దూరంగా ఏర్పాటు చేయాలని అన్నారు. వాటిని తొలగించటం వల్ల మరింత ఖాళీ స్థలం ఏర్పడి, దర్శనం అనంతరం భక్తులు కూర్చోవటానికి వీలైతుందన్నారు. అనంతరం అమ్మవారి సత్రాలను, ప్రచార రథాన్ని తనిఖీ చేశారు. సత్రాలు వద్ద సెక్యూరిటీ పెంచాలని నిర్దేశించారు. ఆలయ గుత్తేదారులు, వారి వద్ద పని చేసే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. భక్తుల కోసం సత్రాల్లోని గదులను మరమ్మతులు చేయించి, రంగులు వేసి శుభ్రంగా తయారు చేయాలని తెలిపారు. ఆలయం వద్ద హోంగార్డులు సక్రమంగా విధులు నిర్వహించట్లేదని విశ్రాంత ఎస్సై ముండ్లపాటి ప్రభాకరరావు ఆర్‌జేసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని చెప్పారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం, సత్రాల వద్ద భక్తులను ఇబ్బందిపెట్టకుండా పోలీసు అధికారుల సహకారంతో పనిచేయాలని కోరారు. ఈ తనిఖీల్లో ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమ, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆలయాల వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణి: శ్యామల

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: ఆలయాలకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శించారు. "రాజు గారికి ఒక న్యాయం, రెడ్డి గారికి మరొక న్యాయమా?" అంటూ ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు "ఎక్స్' వేదికగా పోస్టు చేసారు. తిరుమల, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన దొంగతనాల విషయంలో ప్రభుత్వం రెండు రకాలుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో రూ.72 వేల విలువైన డాలర్లు దొంగతనం జరిగితే, నిందితుడి నుంచి న్యాయమూర్తుల సలహా మేరకు రూ.14 కోట్ల విలువైన ఆస్తిని టీటీడీ పేరిట రాయించారని శ్యామల పేర్కొన్నారు. కానీ గత టీటీడీ చైర్మన్లుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో, సింహాచలం దేవస్థానం హుండీలో రూ.55 వేలు దొంగతనం జరిగితే దేవస్థానం చైర్మన్ అశోక్ గజపతిరాజును అందలం ఎక్కిస్తున్నారని విమర్శించారు. ఆ దొంగతనం చేసిన వ్యక్తి నుంచి ఏమైనా రికవరీ చేశారా..? దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఇదే క్రమంలో బీఆర్ నాయుడు (టీటీడీ చైర్మన్) తిరుమల ఏడు కొండలు కాదని, ఎనిమిది కొండలని అంటున్నారు... ఎనిమిదోది "చెత్త కొండ" అని వ్యాఖ్యానించారని శ్యామల ఆరోపించారు. దీనిపై పిఠాపురం పీఠాధిపతి పీపీపీ స్పందన ఏమిటో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను ట్యాగ్ చేశారు.

## జగ్గయ్యపేటలో యువకుడి దారుణ హత్య

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఒక దారుణ సంఘటన చోటు చేసుకుంది. పుట్టినరోజు వేడుకలో తలెత్తిన చిన్న వివాదం ఒక సస్పెక్ట్ షీటర్ హత్యకు దారితీసింది. స్నేహితుడినే అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితుడు, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, తానే ఒక వాంటెడ్ క్రిమినల్ అని ప్రకటించుకోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే, విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్‌గా నమోదైన పిల్ల సాయి తన స్నేహితులతో కలిసి చిల్లకల్లులో ఒక పుట్టినరోజు పార్టీలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమానికి భవానీపురం పీఎస్‌లో సస్పెక్ట్ షీటర్‌గా ఉన్న అలవల నవీన్‌రెడ్డి కూడా హాజరయ్యాడు. పార్టీ జరుగుతున్న సమయంలో పిల్ల సాయి, నవీన్ రెడ్డి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన పిల్ల సాయి, నవీన్ రెడ్డిపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో నవీన్ రెడ్డి కుప్పకూలిపోగా, పిల్ల సాయి అనుచరులు అతడిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి గేటు బయట వదిలేసి పరారయ్యారు. కొద్దిసేపటికే నవీన్ రెడ్డి మృతి చెందాడు. అనంతరం, నవీన్ రెడ్డిని పొడుస్తున్న వీడియోలను పిల్ల సాయి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. "నేనే వాంటెడ్ క్రిమినల్" అంటూ క్యాప్షన్ పెట్టి పలువురికి షేర్ చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం గాలిస్తున్నారు.



## విలువలతో కూడిన పాత్రికేయ వ్యవస్థ అవసరం

### మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: విలువలతో కూడిన పాత్రికేయ వ్యవస్థ సమకాలీన పరిస్థితుల్లో అవసరమని ఏపీ సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. మీడియా రంగంలో నిపుణతను పెంచేందుకు పాత్రికేయులకు పునశ్చరణ తరగతులు, సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. మీడియా రంగానికి సమాచార శాఖ మంచి తోడ్పాటును ఇవ్వాలన్నారు. శుక్రవారం సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను చైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్.శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి.శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలిరెడ్డి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం, రాజధాని అంతులేని, ముగింపులేని కథలు

### - మాజీ మంత్రి అంబటి రాంబాబు



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి అంతులేని, ముగింపులేని కథలని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరాన్ని 41 మీటర్లకే పరిమితం చేసి బ్యారేజీ స్థాయికి చేర్చారని, దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పోలవరాన్ని ఎటిఎంలా వాడుతున్నారని ఆరోపించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం పూర్తి చేయాల్సి ఉంటే చంద్రబాబు తీసుకున్నారని, కాపర్‌డ్యామ్ కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారని, అది కొట్టుకుపోవడంతో రూ.వెయ్యి కోట్ల నష్టం జరిగిందని, స్పిల్‌వే నిర్మిస్తే డబ్బులు రావని వదిలేశారని తెలిపారు. తొలిదశ నిర్మాణానికి రూ.12,175 కోట్లు ఎన్నికలకు ముందే రిలీజ్ కావాల్సి ఉందని, చంద్రబాబు కుట్రపన్ని రాకుండా చేశారని అన్నారు. 45.72 మీటర్లు కట్టకపోతే ఉత్తరాంధ్రకు నీరు వెళ్లదని పేర్కొన్నారు. అమరావతి గురించి మాట్లాడే చంద్రబాబు ఇప్పటి వరకూ ఎందుకు ఇల్లు కట్టుకోలేదని ప్రశ్నించారు. అడ్డగోలుగా అంచనాలు పెంచుకుంటూ పోతున్నారని, దోపిడీకి పరాకాష్టగా అమరావతి నిలుస్తుందని విమర్శించారు. ధాన్యం సేకరించడం చేతగాని నాదెండ్ల మనోహర్ కూడా జగన్‌ను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ బియ్యంలో కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సీజ్ చేయాలన్న షిప్‌ను సీజ్ చేశారా? అని ప్రశ్నించారు. ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందించలేకపోతున్న మంత్రి సత్యకుమార్ కూడా విమర్శలు చేస్తున్నారని అన్నారు. అలాగే పులివెందుల ఎమ్మెల్యే అని సంబోధిస్తున్న వారందరూ ఎక్కడో ఒక్కచోట నుండి ఎమ్మెల్యేలే అనే విషయాన్ని మర్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌లవన్నీ అసత్యాలు

### వైస్సార్సీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రజలను ఏపీ సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్ అసత్యాలతో మభ్యపెడుతున్నారని వైస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆరోపించారు. డీఎల్‌డీవోలని డీడీఓగా పేరు మార్చి ప్రజలను తాము కొత్తగా ఏదో చేసామని నమ్మించే ప్రయత్నాన్ని చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. రవీంద్రరెడ్డి మీడియాతో మాట్లాడుతూ డీఎల్‌డీవోల పదవిని డీడీఓగా మార్చడం ద్వారా ప్రభుత్వం ప్రమోషన్ అని ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇది ప్రజలను పూర్తిగా తప్పుదారి పట్టించే చర్యని అన్నారు. ఇది ఉద్యోగులను మోసం చేయడం తప్ప మరేదీ కాదన్నారు. వేతనం పెరగదు, బాధ్యతలు మారవు, కేడర్ మారదు అయినా దీన్ని పదోన్నతిగా చూపించడానికి ప్రయత్నించడం అధికార పరిపాలనపై ప్రజల నమ్మకాన్ని కూడా దెబ్బతీసే పనే అంటూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



## లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించండి

### వినియోగదారులకు సమస్యలు రానివ్వద్దు

### ఎపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్తు వినియోగదారుల ఇబ్బందులపై వచ్చే సమస్యలను తక్షణం పరిష్కారించాలని ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. వినియోగదారులు ఏ సమస్యను సిబ్బంది దృష్టిలోకి తీసుకుని వస్తే వాటిపై స్పందించాల్సిన అవసరముందన్నారు. విద్యుత్తు రంగంలో సమస్యల పరిష్కారానికి సంబంధించి అలసత్వం సరికాదన్నారు. స్థానిక అంబేద్కర్ స్వరాజ్ మైదానం సమీపంలోని ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లారెడ్డి శుక్రవారం గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల ఎస్ఈ, డీఈ, ఈఈ, ఎస్ఏఓలతో నిరంతరాయ విద్యుత్, పీఎం సూర్య ఘర్, రెవెన్యూ కలెక్షన్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు త్వరితగతిన సర్వీసు ఇవ్వాలని, రెవెన్యూ కలెక్షన్స్ నూరు శాతం సాధించాలని, లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించాలని, ఫీడర్స్ అన్నీ బ్రేక్ డౌన్ లేకుండా నిరంతరంగా పర్యవేక్షించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డైరెక్టరు టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టరు ప్రాజెక్టు టీవీఎస్ఎన్ మూర్తి, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, సి.జి.ఎమ్‌లు, జిఎమ్‌లు పాల్గొన్నారు.




# ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, డిసెంబరు 5:** దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఎమి రేట్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాన్ని పేల్చేస్తామంటూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈమెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్తమైన అధికా రులు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసి ప్రయాణికులను కిందకు దించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఇప్పటి వరకు ఎలాంటి అను మానాస్పద వస్తువులు లభించలేదు. హైదరాబాద్ నగరానికి వచ్చే విమా నాలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల బాంబు బెదిరింపులు వస్తున్నాయి. గురు వారం కూడా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చే విమానాలను లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో దానిని అహ్మదాబాద్‌కు మళ్లించి తనిఖీలు నిర్వహించారు. షార్జా నుంచి నగరానికి వస్తున్న మరో విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది.

# గిరిజన సంస్కృతికి ప్రతిబింబం ఉద్భవ్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు కందుల, గుమ్మడి, డోలా

- మంత్రులు దుర్గేష్, సంధ్యారాణి, బాలవీరాంజనేయస్వామి
- ముగిసిన ఏకలవ్య గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల సంస్కృతి, సంప్రదాయ సమ్మేళనం

విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: గిరిజన పల్లె బ్రతుకుల్ని చిన్నారులు ప్రపంచానికి చాటారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. దేశవ్యాప్తంగా వివిధ ఏకలవ్య గిరిజన ఆశ్రమపాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల సంస్కృతి, సంప్రదాయ సమ్మేళనం ఉద్భవ్-2025 శుక్రవారం ముగిసింది. చివరి రోజు విద్యార్థులకు మార్గదర్శనం చేసేందుకు భారీ సభను నిర్వహించారు. ఈ సభను గుంటూరు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి కందుల దుర్గేష్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయులతో కలసి మంత్రి సంధ్యారాణి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భిన్న సంస్కృతులు, విభిన్న సంప్రదాయాలున్నా మనమంతా ఒక్కటేనని ఈ ఉద్భవ్ ద్వారా ఎలుగెత్తి చెప్పారని ఆమె గిరిజన బాలబాలికలను మెచ్చుకున్నారు. ఆదివాసీలు ఏ రంగంలోనూ తక్కువ కాదని నిరూపించేలా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, బిర్సా మొండా లాంటి వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించే దిశగా భవిష్యత్‌లో పెద్దపీట వేస్తామని ఆమె స్పష్టం చేశారు. గిరిజన బిడ్డల్లో కళా నైపుణ్యాలను ప్రోత్సహించి వారిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్భవ్2025 వేడుక సరైన వేదికని జిల్లా ఇన్ చార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి ప్రతిభ చూపడం అసాధారణ విషయమన్నారు. అడవిలో పుట్టిపెరిగిన వారు సైతం అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు ఏపీ వేదికవుతోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి వెల్లడించారు. గిరిజనులుగా గర్వపడండి.. గిరిజన సంప్రదాయాన్ని దశదిశలకు వ్యాపింపజేయాలని మంత్రి డోలా పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన మొత్తం 49 ఈవెంట్లలో 300 మంది ఈఎంఆర్ఎస్ విద్యార్థులు పతకాలు సాధించారని సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, ఎం.మల్లికార్జున నాయక్ వెల్లడించారు. ఉద్భవ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం అందించనట్లు స్పష్టం చేశారు.

22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1558 విద్యార్థులు ఉద్భవ్2025లో పాల్గొన్నారని నెస్ట్స్ జాయింట్ కమిషనర్ బిపిన్ రాటూరు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఏసీ సభ్యులు దారూ నాయక్, ఎస్టీ కమిషన్ సభ్యులు కె.మల్లేశ్వర రావు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. మల్లికార్జున నాయక్, గిరిజన శాఖ సంచాలకులు ఎస్. భార్గవి, ఏపీటీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ కార్యదర్శి ఎం.గౌతమి, నెస్ట్స్ జాయింట్ కమిషనర్ బిపిన్ రాటూరు, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్మరన్ రాజ్, కేఎల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎన్. వెంకటరామ్, తదితరులు హాజరయ్యారు.

# అవకాశం వస్తే చంద్రబాబు బయోపిక్‌లో నటిస్తా

## - కన్నడ సినిమా బాక్సాఫీస్ బాద్‌షా శివరాజ్‌కుమార్



విజయవాడ, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి: అవకాశం వస్తే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బయోపిక్‌లో నటిస్తానని కన్నడ చిత్రసీమ బాక్సాఫీస్ బాద్‌షా శివరాజ్ కుమార్ అన్నారు. శివరాజ్ కుమార్ విజయవాడలో సందడి చేశారు. కనకదుర్గమ్మను ఆయన దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, తెలుగు ప్రజల అభిమానం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. కేవలం దైవదర్శనమే కాదు, తన సినిమా విశేషాలను, భవిష్యత్తు ప్రాజెక్టులను పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు బయోపిక్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. శుక్రవారం ఉదయం శివరాజ్‌కుమార్ ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. ఆయనకు దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ స్వయంగా స్వాగతం పలికారు. అంతరాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ తన తెలుగు సినిమా విశేషాలను పంచుకున్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు, నిరాడంబర జీవి గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రంలో ఆయన నటిస్తున్నారు. ఇందులో గుమ్మడి నర్సయ్య పాత్రను స్వయంగా శివరాజ్‌కుమారే పోషిస్తున్నారు, విలువలతో కూడిన ఒక గొప్ప వ్యక్తి బయోపిక్‌లో నటించడం నాకు దక్కిన గౌరవం అని ఆయన అన్నారు. శనివారం పాల్వంచలో ప్రజల సమక్షంలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం జరగనుందని వెల్లడించారు. రామ్ చరణ్ చాలా మంచి నటుడు. తనతో కలిసి పెద్ది సినిమాలో నటించడం మంచి అనుభూతిని ఇస్తోంది. తెలుగులో నాకు మంచి అవకాశాలు వస్తున్నాయి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే మరిన్ని సినిమాలు చేస్తానని అన్నారు. ఇక నటసింహం బాలకృష్ణతో తనకున్న బంధాన్ని గుర్తుచేసుకున్నారు. బాలయ్య నాకు బ్రదర్ లాంటి వ్యక్తి. మా మధ్య చాలా సాన్నిహిత్యం ఉంది అని చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం

## - నెల్లూరులో మంత్రి నారాయణ



నెల్లూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలనేదే తమ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటి సీఎం వద్ద ప్రశంసలు పొందిన మల్లెల సంజీవయ్య స్కూల్ విద్యార్థినీ మేమ హర్షితను మంత్రి నారాయణ సన్మానించారు. అదే విధంగా జాయతీ స్థాయి క్రీడా పోటీలకు సెలెక్ట్ అయిన ఆరుమంది విద్యార్థినీ, విద్యార్థులను కూడా అభినందించారు. తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మంత్రిని విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్‌సీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మంత్రి భోజనం చేశారు. తమతో పాటు కలిసి భోజనం చేసిన మంత్రికి విద్యార్థులకు థాంక్యూ సార్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. సౌక్యాలు సదుపాయాలతో పాటు విద్యాబోధన బాగుందని మంత్రికి చిన్నారులు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ యువనేత లోకేష్ సహకారంతో మరో పదిహేను హైస్కూల్స్‌ని వచ్చే విద్యాసంవత్సరానికి వీఆర్సీ తరహాలో రెడీ చేస్తామనాన్నరు. సీఎం ప్రవేశపెట్టిన పీ 4 ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ కమీషనర్ నందన్, డీఈఓ బాలరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, హెడ్ మాస్టర్లు మోహన్‌రెడ్డి, హరి ప్రసాద్, మధుసూదన్‌బాబు, వెంకటరావు, డీఎస్ఆర్ గ్రూపు ప్రతినిధి కృష్ణ ప్రసాద్, అనిల్, వీపీఆర్ కనస్ట్రక్షన్స్ గ్రూపు ప్రతినిధి కృష్ణారెడ్డి, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖలో నూతన సంస్కరణలు

## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

చేజర్ల (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు అమలు జరుగుతున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యతోపాటు విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను పెంచే దిశగా పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్, రిపోర్టలను పరిశీలించి తల్లిదండ్రులతో మాట్లాడారు. అలాగే లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాను అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం ఉపాధ్యాయుల పర్యవేక్షణ మాత్రమే కాకుండా ఇంట్లో కూడా తల్లిదండ్రులు తమ బిడ్డలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను అధికమించి పాఠశాలకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, డిడిఒ రమణయ్య, డిప్యూటి డిఇఒ జానకిరామ్, ఎంపిడిఒ అమర్, తహసిల్దారు మస్తానయ్య, ఎంఇఒలు ఇందిరా మస్తానయ్య, పాఠశాల హెచ్ఎం శ్రావణ్, అసిస్టెంట్ హెచ్ఎం రమేష్‌బాబు, స్దానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రూ.1.03లక్షల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ప్లాంట్

## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

కందుకూరు (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: సుమారు లక్ష మూడు వేల కోట్ల రూపాయలతో ఐదువేల పైచిలుకు ఎకరాలలో ప్రతిపాదిత బీపీసీఎల్ రిఫైనరీ కంపెనీ గుడ్లూరు మండలం చేవూరు గ్రామం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం రామాయపట్నం పోర్టు సమీపంలో బిపిసిఎల్ ఏర్పాటుచేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు, రావూరు, చెన్నయ పాలెం, రుద్రకోట తదితర గ్రామాల నుండి ప్రజలు విస్తృత స్థాయిలో పాల్గొని అభిప్రాయాలు వెల్లడించారు. ప్రజలు, స్థానిక శాసనసభ్యులు లేవనెత్తిన పలు అంశాలు మొత్తం రికార్డు చేయబడిందని సదురు రికార్డు రూపంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బిపిసిఎల్ వల్ల రాబోయే 25,30 సంవత్సరములలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల తరపున మాట్లాడిన 19 మంది రైతుల అభిప్రాయాలను వివరిస్తూ నైపుణ్యత శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి యువతకు కంపెనీలో అవకాశాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే పచ్చదనం పెంపొందించేందుకు, కంపెనీ అవసరమైన చోట మహిళల అవసరాన్ని గుర్తించి వారికి సరైన ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని, అలాగే రైతు కూలీలను మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బిపిసిఎల్ కంపెనీ పై ఎటువంటి అపోహలు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. స్థానికులకు ఉపాధి కల్పనలో 70% శాతం ప్రాధాన్యత ఇస్తామని, కంపెనీ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామందికి జీవనోపాధి ఏర్పడుతుందన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ అశోక్ కుమార్ నేతృత్వంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి చైతన్య వివిధ శాఖల అధికారులు కంపెనీ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

## జార్ఖండ్ సిఎం సోరెన్‌ను ఆహ్వానించిన డిసిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8, 9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వా నించారు. జార్ఖండ్ సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం హేమంత్ సోరెన్‌కు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అందజేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషిం చేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. నీతి అయోగ్ సల హాలు సూచనలతోపాటు అన్ని రంగాల నిపుణుల మేధోమథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్క రించనున్నట్లు డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క జార్ఖండ్ సిఎంకు వివరించారు.

## కూతురికి సమాజంలో రక్షణ లేదని

# 20 యేళ్లుగా గృహనిర్బంధం

## చత్తీస్‌గఢ్‌లో వెలుగుచూసిన హృదయవిదారక ఘటన

**రాయ్‌పూర్, డిసెంబరు 5:** తన కూతురును ఏమైనా చేస్తారనే భయంతో ఓ తండ్రి 20 యేళ్లుగా ఇంట్లో బంధించేశాడు. కట్టుకున్న భార్య కన్ను మూ సింది. ఉన్న ఒక్కగానొక్క కుమార్తె (ఆరేళ్ల వయస్సు)ను కాపాడుకోవాలనే తాపత్రయంతో చీకటి గదిలో నిర్బంధించాడు. తాజాగా ఇరుగుపొరుగు వారు అనుమానించి అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఈ హృదయ విదార కరమైన ఘటన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా బకావండ్‌లో చోటుచేసుకుంది. అధికా రులు గృహనిర్బంధం నుంచి బాలికను రక్షించి బయటకు తీసుకురాగా, సుదీర్ఘకాలం వెలుగు చూడకపోవడంతో ఆమె తన కంటిచూపును పూర్తిగా కోల్పోయింది. వివరాల్లోకి వెళితే.. బకావండ్ గ్రామానికి చెందిన లీసా అనే యువతికి ఆరేళ్ల వయసులో ఈ నరకం మొదలైంది. 2000 సంవత్సరంలో ఆమె రెండో తరగతి చదువుతున్నప్పుడు, గ్రామస్థుడు ఒకరు ఆమెను చంపేస్తానని బెదిరించాడు. ఆ బెదిరింపుతో తీవ్ర భయాందోళనకు గురైన లీసా, బయటకు రావాలంటేనే జంకేది. భార్యను కోల్పోయి, ఒంటరివాడైన ఆమె తండ్రి.. తన కూతురిని ఎలా కాపాడుకోవాలో తెలియక, ఆమెను ఇంట్లోని ఓ కిటికీలు లేని గదిలో బంధిం చాడు. గత 20 యేళ్లుగా ఆ చీకటి గదే ఆమె ప్రపంచమైంది. ఆహారం అందించడానికి మాత్రమే ఆ గది తలుపు తెరుచుకునేది. సుదీర్ఘకాలం కాంతికి దూరంగా ఉండటంతో ఆమె కంటిచూపు తిరిగి వచ్చే అవకాశాలు చాలా తక్కువని వైద్యులు తెలిపారు. మానసికంగా కూడా ఆమె ఎదుగు దల పూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం లీసాను ఘరౌందా ఆశ్రమంలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. 'మాకు సమాచారం అందగానే ఆమెను రక్షించాం. ఆమె ఇప్పుడు సురక్షితంగా ఉంది. మొదట్లో మనుషులను చూసి భయపడేది. ఇప్పుడు నెమ్మదిగా మాట్లాడుతోంది' అని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుచిత్రా లక్రా తెలిపారు.



# ఆ వ్యర్థాలు సంగం పిహెచ్‌సివి కావు

సంగం (నెల్లూరు), డిసెంబరు 5 ప్రభాతవార్త: సంగం కొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన పొదలలో పడవేసిన వ్యర్థాలను సంగం పిహెచ్‌సి డాక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. మెడికల్ వ్యర్థాలు సంగం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సంబంధించినవి కాదని స్పష్టం చేశారు. మెడికల్ వ్యర్థాలు ఎక్కడి నుండి వచ్చాయి అనే విషయాన్ని పూర్తి స్థాయిలో విచారించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఇతర ప్రాంతానికి సంబందించిన వారు కొండకింద పారవేసి వెళ్ళి ఉండవచ్చునని వారు అనుమానం వ్యక్తం చేశారు.

# ఐబొమ్మ రవికి ఎలాంటి జాబ్ ఆఫర్ చేయలేదు

## సైబర్ క్రైం డిసిపి అరవిందబాబు వెల్లడి



**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవికి తాము జాబ్ ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని సైబర్ క్రైం డిసిపి అరవిందబాబు తెలిపారు. అతని నైపుణ్యాన్ని తాము గుర్తించి, సైబర్ క్రైం విభాగంలో ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయించగా, అందుకు అత ను తిరస్కరించినట్లు వస్తున్న ప్రచారం కూడా నిజం కాదని డిసిపి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఐబొమ్మ రవి ఎనిమిది రోజులపాటు పోలీసు కస్టడీలో వున్నా కొన్ని విషయాలనే వెల్లడించాడని, మరిన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి వుందని ఆయన తెలిపారు. తాను తప్పు చేసిన ట్లు రవిలో ఎంతమాత్రం బాధ లేదని, అతను మూడు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ చేశాడని డిసిపి తెలిపారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విషయాలపై అతన్ని ప్రశ్నించాల్సి వుందని, వీటిపై వివరాలు వెలికి తీయాల్సి వుందని ఆయన తెలిపారు.

# నర్సంపేటకు ముఖ్యమంత్రి రేవంత్ వరాల జల్లు



మాధవరెడ్డిని పొగడ్తలతో ముంచెత్తిన సిఎం

**నర్సంపేట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రజాపాలన విజాయోత్స వాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో నిర్వహించిన సభ విజయవంతంగా ముగిసింది. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనుకున్న దానికంటే అంచనాలకు మించి జనం హాజరైయ్యారు. ఈ సభలో ముం దుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని నిస్వార్థం గా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దొంతి మాధవరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మాధవన్న తనను అడగకుండానే అన్ని అడుగుతున్నాడని అన్నారు. ఒకింత రిక్వెస్ట్ చేసినట్టే చేసి నిధులు, ఇల్లు కావలంటూ ఆర్డర్ కూడా వేశాడని అనడంతో సభ గొల్లున నవ్వింది. మాధవన్న తన వ్యక్తిగత లాభాపేక్షకు కాకుండా నిరుపేదలకు మరో 3వేల ఇందిరమ్మ ఇల్లు అడగడని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వెంటనే తన కోటా నుంచి 3500 ఇందిరమ్మ ఇల్లు జారీ చేస్తున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ నుంచి పొంగులేటికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటకు రూ.1000కోట్ల నిధులు మంజూరు చేశారని ఇందులో రూపాయలు 600కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200 కోట్లు, మెడికల్ కళాశాలను పూర్తి చేయడానికి రూ.150 కోట్లు మంజూరు చేశారని ఇదే కళాశాలకు అదనంగా రూ.12కోట్లు అవసరం ఉందని అన్నారు. నర్సింగ్ కళాశాల నిర్మా ణానికి రూ.26 కోట్లు, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్లు కావాల న్నారు. 70వేల జనాభా కలిగిన నర్సంపేట పట్టణానికి రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజీకి నిధులు కావాలన్నారు. పాకాల సర స్సు కాల్వల అభివృద్ధికి రూ.140కోట్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధం గా 133కేవీ సామర్థ్యం గల సబ్ స్టేషన్లు అవసరమన్నారు. పాకాల అభివృద్ధి కోసం రూ. 1000 కోట్లు కేటాయించా లన్నారు. ఈ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, గండ్ర సత్యనారాయణ, రాం చందర్ నాయక్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో కన్నడ హీరో శివరాజ్‌కుమార్



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 5 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని కన్నడ హీరో శివరాజ్‌కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం గుంటూరుకు చెందిన మట్ట శ్రీనివాస్, జయలక్ష్మి, పద్మావతి, వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఇఓ వికె శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు శుక్రవారం పరిశీలించి అక్కడ పలు సూచనలను సిబ్బందికి చేశారు.

# టి 20 వరల్డ్ కప్ రేసు నుంచి నలుగురు ఔట్



శ్రేయస్ అయ్యర్



మొహమ్మద్ సిరాజ్



నితీష్ కుమార్



యశస్వి జైస్వాల్

ఆట

## పునర్నిర్మించడంపై బిసిసిఐ దృష్టి

**న్యూఢిల్లీ:** గత యేడాది ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టు, డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో 2026 టి20 ప్రపంచ కప్‌లో అడుగుపెట్టనుంది. ఈ టోర్నీకి శ్రీలంకతో కలిసి భారత్ ఆతిథ్యం ఇస్తోంది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ ఎ లో ఉన్న భారత్, అమెరికా, నమీబియా, పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లతో తలపడనుంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ 2024లో టి20 ప్రపంచ కప్ సాధించింది. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి కప్పు గెలిచిన వెంటనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో యువ ఆటగాళ్లతో జట్టును పునర్నిర్మించడంపై బిసిసిఐ దృష్టి సారించింది. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా వంటి నిలకడైన ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్‌కు అండగా ఉన్నారు. 2026 టి20 ప్రపంచ కప్ స్వదేశంలో టైటిల్‌ను కాపాడుకోవాలనే పట్టుదలతో ఉన్న భారత జట్టుకు సూర్యకుమార్ నాయకత్వం వహించనున్నాడు. ప్రపంచ కప్ సమయానికి జట్టు ఎంపికలో కొందరు కీలక ఆటగాళ్లు రేసు నుంచి తప్పుకునే అవకాశం ఉంది. ఈ ఆటగాళ్లలో ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్ ప్రస్తుతం టెస్ట్ ఫార్మాట్‌పైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ఇటీవల వన్డేల్లో ఆశించిన స్థాయి ప్రదర్శన చేయలేకపోవడం జైస్వాల్‌కు ఇబ్బందిగా మారింది. మరోవైపు అభిషేక్ శర్మ దూకుడుగా ఆడటం, ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు చూపడంతో జైస్వాల్ ప్రాధాన్యత తగ్గింది. దక్షిణాఫ్రికా సిరీస్‌లో అతనికి చోటు దక్కకపోవడం కూడా ఇందుకు నిదర్శనం. అలాగే వైజాగ్‌కు చెందిన నితీష్ కుమార్ ఐపిఎల్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, టెస్ట్ ఫార్మాట్‌లో బిజీగా ఉండటం వల్ల టి20 ఎంపిక రాడార్‌లో వెనుకబడ్డాడు. జట్టులో శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా వంటి బలమైన పేస్ ఆల్ రౌండర్లు ఉండటంతో, నితీష్‌కు టి20 ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. మహ్మద్ సిరాజ్ 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యుడైనప్పటికీ, గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో పొట్టి ఫార్మాట్‌కు దూరమయ్యాడు. హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లకు సెలెక్టర్లు ప్రాధాన్యత ఇస్తుండటంతో, సిరాజ్ ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇక అక్టోబర్ 25, 2025న ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. అసలే టీ20 ఫార్మాట్‌లో రెగ్యులర్ సభ్యుడు కాని అయ్యర్, ఈ గాయం కారణంగా ప్రపంచ కప్ రేసుకు పూర్తిగా దూరమైనట్లే కనిపిస్తోంది. అతను గాయం నుంచి ఎప్పుడు కోలుకుంటాడనే దానిపైనే అతని అంతర్జాతీయ రీఎంట్రీ ఆధారపడి ఉంటుంది.



## సూపర్ కప్ ఫైనల్‌కు తూర్పు బెంగాల్

**న్యూఢిల్లీ:** సూపర్ కప్-2025లో పంజాబ్ ఫుట్‌బాల్ జట్టును 3-1 తేడాతో ఓడించి తూర్పు బెంగాల్ ఫైనల్‌కు చేరుకుంది. గోవాలో జరిగిన ఎఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ మొదటి సెమీఫైనల్లో ఈస్ట్ బెంగాల్ పంజాబ్ ఎఫ్‌సిని ఓడించడంతో మొహమ్మద్ బాసిమ్ రషీద్, కెవిన్ సిబిల్లె మరియు సౌల్ క్రెస్పో ఒక్కొక్క గోల్ చేశారు. పంజాబ్‌కు చెందిన షేర్స్ కోసం డేనియల్ రామిరేజ్ ఏకైక గోల్ కోసం పెనాల్టీని మలిచారు. మోహన్ బగన్ సూపర్ జెయింట్ చేతిలో స్వల్ప తేడాతో ఓటమి తర్వాత, తూర్పు బెంగాల్ జట్టు 3 వ సూపర్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. 12వ నిమిషంలో మొహమ్మద్ బాషిమ్ రషీద్ ద్వారా ఈస్ట్ బెంగాల్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత డేనియల్ రామిరేజ్ పెనాల్టీ స్పాట్ ద్వారా గోల్ చేసి ఈక్వలైజర్‌ను గోల్‌గా మార్చాడు. కానీ 71వ నిమిషంలో కెప్టెన్ సౌల్ క్రెస్పో ఆస్కార్ బ్రూజోన్ జట్టుకు గోల్ చేశాడు. ప్రమ్వీర్ 10 నిమిషంలోనే క్రాస్ కొట్టడంతో పంజాబ్ తొలి పెద్ద అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. 12వ నిమిషంలో మొహమ్మద్ బాసిం రషీద్ కొట్టిన శక్తివంతమైన షాట్ గోల్ కీపర్‌ను దాటి గోల్ చేసింది. పంజాబ్ తొలి కార్నర్ కిక్‌ను క్లియర్ చేసిన తర్వాత మిడ్‌ఫీల్డర్ బంతిని బాక్స్ అంచున అందుకున్నాడు. కానీ పాలస్తీనియన్‌ను అడ్డుకోవడంలో డిఫెన్స్ నెమ్మదిగా ఉంది.డేనియల్ రామిరేజ్ ఫలితంగా వచ్చిన పెనాల్టీని సులభంగా గోల్‌గా మార్చాడు. ప్రభుసుఖన్ గిల్‌ను తప్పు మార్గంలో పంపి స్కోరును సమం చేశాడు. చివరికి, తూర్పు బెంగాల్ రెండు గోల్స్ ఆధిక్యాన్ని కొనసాగించి ఫైనల్‌కు చేరుకుంది.

### మహిళల జూనియర్ హాకీ ప్రపంచ కప్

## జర్మనీ చేతిలో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్ ప్రచారంలో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు జర్మనీపై 1-3 తేడాతో ఓడిపోయింది. భారత్ తరపున హినా బానో (58వ నిముషం) ఏకైక గోల్ చేసింది. జర్మనీ తరపున లీనా ఫ్రెరిచ్స్ (5), అన్నికా స్కోన్‌హాఫ్ (52) మరియు మార్టినా రీసెనెగర్ (59) గోల్స్ చేశారు. ఈ పోటీలో జర్మనీ తొలి గోల్స్‌లో భారత్‌ను వెనక్కి నెట్టి ఐదవ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌ను సాధించింది. లీనా ఫ్రెరిచ్స్ (5) తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, భారత్ క్రమంగా అవకాశాలను సృష్టించుకోవడం ప్రారంభించింది. మొదటి క్వార్టర్‌లో సమం చేయడానికి అవసరమైన ముగింపు ఇవ్వలేకపోయారు. రెండవ క్వార్టర్‌లో మనీషా అత్యంత ముఖ్యమైన అవకాశాన్ని సృష్టించినా అది వృధాగా పోయింది. రెండవ అర్ధభాగం ముగిసే సమయానికి జర్మనీకి మరో పెనాల్టీ స్ట్రోక్‌తో ఆధిక్యం రెట్టింపు చేసుకునే అవకాశం లభించింది. ఆ సమయంలో లీనా ఫ్రెరిచ్స్ గోల్‌గా గోల్ చేయడంలో విఫలమవడంతో, మొదటి అర్ధభాగం 1-0తో ముగిసింది. రెండవ అర్ధభాగం చివరి క్వార్టర్‌లోకి వెళ్లేసరికి భారత్ ఇంకా ఒక గోల్ వెనుకబడి ఉంది. స్కోర్‌లను సమం చేసే గోల్ కోసం భారత ఆటగాళ్లు నిరంతరం ప్రయత్నించినా మరో పెనాల్టీ కార్నర్ నుండి దగ్గరగా వచ్చి గోల్ చేయలేకపోయారు. చివరికి అన్నికా స్కోన్‌హాఫ్ (52) ట్యాప్‌ఇన్ చేయడంతో జర్మనీ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. చివరిలో భారతదేశం హీనా బానో (58) సహాయంతో పెనాల్టీ కార్నర్ నుండి సకాలంలో టచ్ ద్వారా గోల్‌ను గోల్‌గా మార్చింది. అయితే, జర్మనీ తరఫున మార్టినా రీసెనెగర్ (59) మూడో గోల్‌తో జర్మనీ గెలిచింది.

## గౌహాతి మాస్టర్స్.. సెమీఫైనల్‌కు తన్వి, అష్మిత





**న్యూఢిల్లీ:** గౌహాతి మాస్టర్స్ 2025లో తన్వి శర్మ వరుసగా రెండో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ విభాగంలో అష్మితా చలిహా కూడా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. 16 ఏళ్ల తన్వి శర్మ వరల్డ్ టూర్ ఇండియా లెగ్‌లో తన మంచి ఫామ్‌ను కొనసాగించింది. శుక్రవారం గౌహాతిలో వరుసగా రెండో సెమీఫైనల్‌కు చేరుకుంది. గౌహాతి మాస్టర్స్ సూపర్ 100 టోర్నమెంట్‌లో ఆమె తన తోటి దేశస్థురాలు తాన్య హేమంత్‌ను 21-17, 27-25 రెండు గేమ్‌లతో ఓడించింది. తన్వి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించి తొలి గేమ్‌ను సునాయాసంగా గెలుచుకుంది. ఆట అంతటా ఆధిక్యంలో ఉంది. అయితే, రెండవ గేమ్‌లో ఆమె ఒత్తిడిలో మ్యాచ్ గెలవడానికి ముందు 4 గేమ్ పాయింట్లను కాపాడుకోవలసి వచ్చింది. మరోవైపు, గాయం నుంచి చాలా కాలం విరామం తర్వాత రెండు నెలల క్రితం తిరిగి ఆటలోకి వచ్చిన అష్మిత చలిహా, ఈ సంవత్సరంలో తన రెండవ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆమె తన తోటి దేశస్థురాలైన అనౌపమ ఉపాధ్యాయను 19 -21, 21-6, 21-12 తేడాతో మూడు గేమ్‌లలో ఓడించి వెనుకబడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ రోహన్ కపూర్ మరియు రుత్విక గద్దే కూడా 21-8, 21-10 తేడాతో భవ్య మరియు విశాఖపై వరుస గేమ్‌లలో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

### ఉమన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్..


## అగ్రస్థానంలో షఫాలి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి జట్టును తొలి టైటిల్‌కు ప్రేరేపించిన భారత బ్యాట్స్‌మన్ షఫాలి వర్మ నవంబర్ నెలలో ఐసిసి మహిళల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యారు. నెలవారీ గౌరవానికి నామినీలలో షఫాలీతో పాటు, ఇటీవల ముగిసిన ప్రారంభ ఐసిసి ఉమెన్స్ ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీ నుండి ఇద్దరు పోటీదారులు, యుఎఇకి చెందిన ఇషా ఓజా, థాయిలాండ్‌కు చెందిన తిపట్చా పుట్టావోంగ్ ఉన్నారు.చివరి నిమిషంలో భారత జట్టులోకి ఎంపికైన షఫాలి, భారత్ తొలి ఐసిసి టైటిల్‌ను గెలుచుకున్న ఫైనల్‌లో అత్యధిక స్కోరు సాధించింది. నవంబర్‌లో ఆమె ఒకే ఒక ఓడిఐ మ్యాచ్‌లో ఆమె 78 బంతుల్లో 87 పరుగులు చేసి, 111.53 సగటుతో స్ట్రైకింగ్ చేసింది. షఫాలి బంతితో అందించిన సహకారం కూడా అంతే విలువైనది. ఆమె ఏడు ఓవర్లలో 36 పరుగులకు సునే లూస్, మారిజాన్ కాప్ రెండు కీలక వికెట్లు పడగొట్టింది. కీలక సమయాల్లో కీలకమైన భాగస్వామ్యాలను బద్దలు కొట్టింది. ఫైనల్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రతిభ ఆ ఒత్తిడి క్షణాల్లో ఆమె పరాక్రమాన్ని ప్రదర్శించింది.

### దలాల్‌స్ట్రీట్‌కు ఆర్‌బిఐ బొనాంజా


## లాభాల దౌడు తీసిన సూచీలు




**ముంబయి, డిసెంబరు 5:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలకమైన రెపో రేటును తగ్గించడంతో శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఆర్బీఐ అనూహ్యంగా తీసుకున్న ఈ నిర్ణయం సూచీలకు జోష్ ఇచ్చింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 447.05 పాయింట్లు లాభపడి 85,712.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 152.7 పాయింట్లు పెరిగి 26,186.45 వద్ద ముగిసింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి చేర్చింది. పాలసీ వైఖరిని మాత్రం తటస్థంగానే కొనసాగించింది. దీంతో పాటు 2026 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతం నుంచి 2 శాతానికి భారీగా తగ్గించింది. అదే సమయంలో వృద్ధి అంచనాను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచింది. నిఫ్టీ కీలకమైన 26,000 పాయింట్ల మార్కుపైన స్థిరంగా ముగియడం సానుకూల సంకేతం. 26,000-26,100 స్థాయి వద్ద మార్కెట్‌కు బలమైన మద్దతు ఉందని, మార్కెట్ మరింత పైకి వెళ్లాలంటే 26,300 స్థాయిని దాటాల్సి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరుగుదలతో టాప్ గెయినర్‌గా నిలిచింది. బ్యాంకింగ్, ఆటో, ఐటీ, మెటల్, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు లాభపడ్డాయి.

మరోవైపు మీడియా, ఫార్మా, ఎఫ్‌ఎంసీజీ సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు ప్రధానంగా లాభపడగా హిందుస్థాన్ యూనిలీవర్, సన్ ఫార్మా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టపోయాయి.

## అనిల్ అంబానికి ఇడి మరోషాక్, రూ.1120 కోట్ల ఆస్తులు జప్తు



**ముంబయి, డిసెంబరు 5:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. యస్ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ, శుక్రవారం రిలయన్స్ గ్రూప్‌లోని రూ.1,120 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్సీఎఫ్ఎల్)లలో జరిగిన నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఈడీ జప్తు చేసిన ఆస్తులలో స్థిరాస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు, అన్‌కోటెడ్ ఇన్వెస్ట్‌మెంట్లు ఉన్నాయి. ఈ తాజా అటాచ్‌మెంట్‌తో ఈ కేసులో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ.9,000 కోట్లకు చేరింది. అక్టోబర్ నుంచి ఇప్పటివరకు రూ.7,800 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ సహా పలు గ్రూప్ కంపెనీలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ముంబై, ఢిల్లీ, పుణె, చెన్నై వంటి నగరాల్లోని నివాస, వాణిజ్య భవనాలు, భూములు ఇందులో ఉన్నాయి. ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్, ఆర్‌సీఎఫ్ఎల్ కంపెనీలు సేకరించిన ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్న సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. 2017-19 మధ్య యస్ బ్యాంక్ ఈ రెండు సంస్థలలో వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. అయితే, సెబీ నిబంధనలకు విరుద్ధంగా, తిరిగి ఈ నిధులను అంబానీ గ్రూప్ కంపెనీలకే మళ్లించి పాత అప్పులు తీర్చేందుకు (ఎవర్‌గ్రీనింగ్) వాడారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ తాజా పరిణామాలపై అనిల్ అంబానీ గ్రూప్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

## వార్నర్ బ్రదర్స్ కొనుగోలుకు నెట్‌ఫ్లిక్స్ భారీ డీల్..

### రూ.6.47లక్షల కోట్లకు బిడ్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** వినోదరంగంలో గ్లోబల్‌స్థాయిలో భారీ డీల్ జరిగింది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీకి చెందిన స్టూడి యోలు, స్ట్రీమింగ్ యూనిట్ కొనుగోలు చేసేందుకు నెట్‌ఫ్లిక్స్ భారీ డీల్ కుదుర్చు కుంది. సుమారు 72 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.6.47 లక్ష లకోట్ల డీల్ జరుగుతోంది. ఒక్కో వార్నర్ బ్రదర్స్ షేరుకు రూ.27.75 డాలర్లు చెల్లిం చేందుకు నెట్‌ఫ్లిక్స్ బిడ్‌వేసింది. సిఎన్ఎన్, టిబిఎస్, టిఎన్టీ వంటి కేబుల్ ఛానళ్లలో ప్రారంభించిన మార్పుల ప్రకియను వార్నర్‌బ్రదర్స్ పూర్తిచేయాలి. ఆ తర్వాతనే కొనుగోలుప్రక్రియను నెట్‌ఫ్లిక్స్ షురూ చేస్తుంది.

హాలివుడ్‌లో ఎంతో విలువైన కంపెనీగా ఉన్న నెట్‌ఫ్లిక్స్ ఈస్థాయి కొను గోలు చేపట్టడం ఇదే తొలిసారి. లైబ్రరీ, స్టూడియో వంటివేవీ లేకుండానే ఈసంస్థ ఈస్థాయికి చేరుకుంది. ఇతరులనుంచి లైసెన్స్ ఉన్న ప్రోగ్రామ్స్ తీసుకుని వాటిని ఒరిజినల్ కంటెంట్‌కింద మార్చుకుంటూ వచ్చింది. ఈకొనుగోలుతో హెచ్‌బిఒకు నెట్‌ఫ్లిక్స్ యజమాని అవుతుంది. ది సొప్రానోస్, దివైట్ లోటస్ వంటి హిట్‌షోల లైబ్రరీ కూడా నెట్‌ఫ్లిక్స్ సొంతం అవు తుంది. హ్యారీ పోటర్, ఫ్రెండ్స్ వంటి సిని మా, టివి ఆర్కైవ్స్ కూడా నెట్‌ఫ్లిక్స్ చేతుల్లోకి వెళ్లిపోతాయి.

## హోమ్‌లోన్ కస్టమర్లకు ఆర్బీఐ ఊరట..



**ముంబయి, డిసెంబరు 5:** భారత రిజర్వుబ్యాంకు రెపోరేటును 25 బేసిస్‌పాయింట్లు తగ్గించడంతో రెపోరేటు 5.25శాతానికి దిగివచ్చింది. దీనితో ఆర్బీఐ నాలుగుసార్లు వడ్డీరేట్లు సడలించడంతో ఈ ఏడాది 125 బేసిస్‌పాయింట్లు రెపోరేటు తగ్గింది. వీటివల్ల గృహరుణాలు తీసుకున్నవారికి పెద్ద మొత్తంలో ఆదా అవుతోంది. ఆర్బీఐ 100 బేసిస్‌పాయింట్లు రెపోరేటును తగ్గించడంతో వడ్డీ ప్రయోజనాన్ని ఇప్పటికే బ్యాంకులు రుణగ్రహీతలకు బదిలీచేసాయి. తాజాగా మరో 25 బేసిస్ పాయింట్లుకూడా తగ్గించడంతో బాహ్య బెంచ్ మార్క్ లెండింగ్‌రేట్(ఇబిఎల్ఆర్)తో ముడిపడిన గృహరుణాల ఈఎంఐ భారతం తగ్గుతుంది. గత ఏడాది వరకూ 9 శాం ఉన్న వడ్డీరేట్లు ఇపుడు 7.5శాతం కంటే తక్కువకే వసానతయి. దీనివల్ల దీర్ఘకాలంలో వినియోగందారులకు ఆదా అవుతుంది. రూ.50లక్షల రుణంపై 125 బేసిస్‌పాయింట్లు తగ్గింపువల్ల దీర్ఘకాలంలో సుమారు రూ.9 లక్షలమేర ఆదా అవుతుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. గృహరుణ వినియోగదారులకు లాభాలే అయినా డిపాజిటర్లకు మాత్రం నష్టమేనని చెపుతున్నారు. తాజా నిర్ణయంతో బ్యాంకులు, స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు ఎఫ్‌డీ వడ్డీరేట్లను తగ్గిస్తాయి. ఇప్పటికే ఎఫ్‌డిచేసినవారిపై ప్రభావంలేకపోయినా కొత్తగా డిపాజిట్‌చేసేవారికి తక్కువ వడ్డీ వస్తుంది. దీర్ఘకాలిక ఎఫ్‌డిలపై కొన్ని బ్యాంకులు గరిష్టంగా 7 నుంచి 7.25 శాతం వడ్డీని ఇస్తున్నాయి. ఈమొత్తం మరింత తగ్గే సూచనలున్నాయి.


## భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఆర్బీఐ కీలక నిర్ణయం

### రెపో రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు



**ముంబయి, డిసెంబరు 5:** భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిచ్చే దిశగా భారత రిజర్వ్ బ్యాంకు రెపోరేట్లపై కీలకనిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (0.25 ) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ద్రవ్య పరపతి కమిటీ (ఎంపిసి) సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ తగ్గింపుతో రెపో రేటు 5.5 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యతను పెంచేందుకు మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్ల ద్వారా లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. దీనికి అదనంగా 5 బిలియన్ డాలర్ల విలువైన డాలర్‌రూపాయి స్వాప్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి 8.2 శాతానికి చేరడం, ద్రవ్యోల్బణం 1.7 శాతానికి పడిపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు గోల్డెన్ పీరియడ్ అని ఆయన అభివర్ణించారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం వల్లే వృద్ధికి మద్దతుగా వడ్డీ రేట్ల కోతకు అవకాశం లభించిందని వివరించారు. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో దేశ జీడీపీ వృద్ధి అంచనాను కూడా 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ద్రవ్య విధానంలో తటస్థ వైఖరిని కొనసాగించాలని నిర్ణయించినట్లు మల్హోత్రా స్పష్టం చేశారు. ఆగస్టు, అక్టోబర్ నెలల్లో జరిగిన సమీక్షల్లో ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదని గుర్తుచేశారు. దేశ విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయని, ఇది 11 నెలల దిగుమతులకు సరిపోతుందని తెలిపారు. అయితే, ప్రపంచ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూల అంశాలుగా కొనసాగుతున్నాయని హెచ్చరించారు. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రయోజనాలను వాణిజ్య బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు అందిస్తాయన్న దానిపైనే అసలైన ఫలితం ఆధారపడి ఉంటుంది.

## పసిడి ధరల్లో స్వల్పమార్పులు..డాలర్ బలహీనం-రూపాయి పటిష్టం



**ముంబయి, డిసెంబరు 5:** భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ద్రవ్య విధాన ప్రకటన వెల్లడించిన నేపథ్యంలో శుక్రవారం ట్రేడింగ్‌లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అయితే, బలహీనపడిన అమెరికా డాలర్, స్పాట్ మార్కెట్‌లో నిలకడగా ఉన్న డిమాండ్ కారణంగా పసిడి ధరల పతనం పరిమితంగానే ఉంది. మరోవైపు భారత రూపాయి విలువ కోలుకుంది. శుక్రవారం ఉదయం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.14 శాతం తగ్గి 10 గ్రాములకు రూ. 1,29,892 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో మార్చి సిల్వర్ కాంట్రాక్టులు 0.74 శాతం పెరిగి కేజీకి రూ. 1,79,461 పలికాయి. ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. ఇటీవల వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు మిశ్రమంగా ఉండటంతో కేంద్ర బ్యాంకు వడ్డీరేట్లను తగ్గిస్తుందా? లేక యథాతథంగా ఉంచుతుందా?అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంతర్జాతీయంగా ఈరోజు వెలువడనున్న అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాల కోసం ఇన్వెస్టర్లు ఎదురు చూసారు. ఈ డేటా ఆధారంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కరెన్సీ మార్కెట్‌లో తీవ్ర ఒడుదొడుకుల తర్వాత రూపాయి విలువ పుంజుకుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 9 పైసలు బలపడి 89.80 వద్ద ప్రారంభమైంది. ముందరోజు కూడా రూపాయి 26 పైసలు బల పడి 89.89 వద్ద ముగిసింది. అంతకుముందు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ముడిచమురు ధరల పెరుగుదల వంటి కారణాలతో రూపాయి తొలిసారిగా 90 మార్కును దాటి 90.15 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

## ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సినిమా సందడి



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):** రాజానగరం మండలం తూర్పు గానుగూడెం ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సినీ హీరో,హీరోయిన్ లతో సినిమా సందడి నెలకొంది.శంభాల మూవీ టీం సినిమా హీరో ఆది,హీరోయిన్ అర్చన,ఇంద్ర నీల్ సినిమా బృందం కాలేజీ ని సందర్శించారు.చైర్మన్ కళ్లెం ఉపేందర్ రెడ్డి స్వాగతం పలికి సినిమా మంచి విజయం సాధించాలని కోరారు. సినిమా హీరో ఆది మాట్లాడుతూ హార్రర్,సోషల్ ఫాంటసీ సినిమా లను మంచి కథతో మీ ముందుకు వస్తున్నాం అందరు ఇంటిల్లిపాది థియేటర్ కి వెళ్లి సినిమా ని చూడాలని కోరారు.విద్యార్థులతో మాట్లాడి సినిమా నిర్మాణ ప్రయాణం షుటింగ్ అనుభవాలు వంటి ఆసక్తికర విషయాలను పంచుకుని విద్యార్థులతో డాన్స్ లు వేశారు.హీరోయిన్ అర్చన మాట్లాడుతూ డిసెంబర్ 25 న మూవీ రిలీజ్ అని అందరు తప్పకుండా సినిమా చూడాలని కోరారు.విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సినిమా బృందాన్ని ఉత్సాహంగా స్వాగతించి,డాన్స్ లు హీరో, హీరోయిన్,ఇంద్రనీల్ తో సినిమా డైలాగ్స్ ని చెప్పించారు.కార్యక్రమం లో ప్రిన్సిపాల్,ఏఓ,హెచ్.ఓ.డి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

### - ఎమ్మెల్యే యనమల దివ్య



**తుని, డిసెంబర్ 5( ప్రభాతవార్త )** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి, విద్యార్థుల యొక్క శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తుని మండలం తేటగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి హరితాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత యనమల రాజేష్, ఎంఈఓ గీతాదేవి, మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, పేరూరు కృష్ణ, గజ్జి రాంబాబు, చామంతి సత్తిబాబు, చామంతి దుర్గారావు, పప్పు నవీన్, కలగా శ్రీను, బంధం బుజ్జి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు అభినందనీయం

### వేడుకగా మెగా పిటియం 3.0 కార్యక్రమం..



**అంబాజీపేట,డిసెంబరు 5, (ప్రభాతవార్త) :** విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు అభినందనీయమని, విద్యార్థులు,ఉపాధ్యాయులతో తల్లితండ్రులు నేరుగా మమేకమై తమ పిల్లలను ఉన్నతిని తెలుసుకునే బృహత్తరమైన కార్యక్రమం ఎంపిటి మీటింగ్ 3.0 అని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిది వరలక్ష్మిలు అన్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో పిఎంసి చైర్ పర్సన్ బండారు అమ్మాజీ, హెచ్ఎం కె.సాయిరామ్ ల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్, టీచర్స్,3.0 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అలాగే ఇసుకపూడి పిఎంసి చైర్మన్ పళ్ళ స్వామినాయుడు, హెచ్ఎం ఎ.ఎల్.వరప్రసాద్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని కె.పెదపూడి, పుల్లేటికుర్రు, గంగలకుర్రు అగ్రహారం, గంగలకుర్రు, ముక్కామల,తొండవరం, చిరతపూడి ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో తమ పిల్లలు విద్యతోపాటు ఉపాధ్యాయులు,తోటి విద్యార్థుల పట్ల ప్రవర్తనను నేరుగా తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన నూతన కార్యక్రమం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు, అధికారులు సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో 3.0 ప్రత్యేక అధికారులు ఆర్డబ్ల్యూఎస్ జేఈ జయశ్రీ, మండల వ్యవసాయ అధికారి ఎం. ధర్మప్రసాద్, సర్పంచులు నాగాబత్తుల శాంతకుమారి, తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు ముత్తా బత్తుల ప్రశాంత్, నాయకులు కొర్లపాటి గోపి, పితాని త్రిమూర్తులు, కొప్పినీడి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్తీక్ కు డాక్టరేట్



**గండేపల్లి డిసెంబర్ 5 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఈ సి ఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న "ఎన్.కార్తీక్"ఎన్.ఐ.టి. సిల్చార్ అస్సాం నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డాక్టర్ బృంద భౌమిక్, డాక్టర్ పి. పుష్పాదేవి నేతృత్వంలోని "ఎన్.కార్తీక్ " సమర్పించిన "థీసిస్ శీర్షిక "కాంప్రెహెన్సివ్ డిజైన్ ఆఫ్ నానో స్కేల్ హెటెరో జంక్షన్ డ్యూయల్ గేట్ వర్టికల్ టి ఎఫ్ ఇ టి అనలిటికల్ మోడలింగ్,సెన్సింగ్ ఫంక్షనాలిటీ,అండ్ సర్క్యూట్ – లెవెల్ ఇంటిగ్రేషన్" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు.డాక్టర్ కార్తీక్ నాసాని" భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, విభాగాధిపతి. డా. జి.శ్రీదేవి వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది కార్తీక్ కి అభినందనలు తెలిపారు.

## డ్వాక్రా మహిళలు వ్యాపారాభివృద్ధికి మరింత ప్రోత్సాహం..

### జిల్లా కలెక్టర్, ఆర్, మహేష్ కుమార్.



**ఆత్రేయపురం, డిసెంబర్ 5, (ప్రభాత వార్త )** డ్వాక్రా మహిళలు సంఘటితశక్తితో వ్యాపారభివృద్ధికి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకాల వర్తింపు ద్వారా వివిధ వ్యాపార రంగాలలో రానించాలని జిల్లా కలెక్టర్ ఆర్,మహేష్ కుమార్ మహిళలకు సూచించారు. శుక్రవారం ఆత్రేయపురం మండల పరిధిలోని నార్కేడి మిల్లి గ్రామంలో 11 మంది డ్వాక్రా సంఘ మహిళలతో నిర్వ హిస్తున్న ప్రజాప్రియ పచ్చల తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ ఉత్తమమైన, పచ్చి మామిడికాయలను సకాలంలో తాజాగా సేకరిస్తూ నాణ్యత గల మిరప పొడి, ఉప్పు, నువ్వుల నూనె వంటి పదార్థాల తో రుచికరంగా తయారు చేస్తున్నారన్నారు సరఫరాదారులతో స్థిరమైన లావాదేవీలు నిర్వహిస్తూ పరిశ్రమను లాభాపేక్ష దిశగా నిర్వహించాలని సూచిం చారు.సీజన్లో పెద్ద మొత్తంలో మామిడి కాయలు కొనుగోలు చేసి నిల్వలో ఉంచుకోవడం వంటి అంశాలలో మహిళలు మరింత కీలకంగా వ్యవహరించాలన్నారు ముడి పదార్థాలైన మామిడి మిరప నూనెలు ఎక్కడి నుంచి సేకరిస్తున్నారని ఆరా తీశారు. అదేవిధంగా మహారాష్ట్ర కర్ణాటక గుంటూరు చిత్తూరు తమిళనాడు తెలంగాణ తదితర ప్రాంతాలకు తరలించి విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తయారీ ప్రక్రియ ప్రణాళిక గూర్చి డ్వాక్రా మహిళలను ప్రశ్నించారు. పచ్చడి తయా రీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని,సరైన పద్ధతులు, ప్రామాణిక రుచులతో పచ్చళ్ళు తయారు చేయాలన్నారు. ప్రతి దశలో నాణ్యత ప్రమా ణాలు ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు నాణ్యత నియంత్రణ చర్య లు పరిశుభ్రత చర్యలు ప్రతి దశలోనూ పాటించాల న్నా రు.సభ్యులకు శుభ్రత పట్ల అవగాహన కల్పించడం ఆహార భద్రత ప్రమాణాలు చట్ట ప్రకారం పాటించాల న్నారు.శుద్ధి చేసిన నీరు, పరిశుభ్రమైన పాత్రలు విని యోగించాలని,ప్యాకింగ్‌కు ముందు నాణ్యత తనిఖీ చేసుకోవాలన్నారు. ప్యాకేజింగ్,లేబెలింగ్ నిర్వహణ ఆకర్షణీయమైన లేబుల్స్ తయారీ తేదీ, గడువు తేది, పదార్థాలు, పోషక విలువలు, చట్ట ప్రకారం ఉండాలన్నారు వివిధ గ్రేడ్లలో ప్యాకింగ్ ఎంపికలతో పాటుగా మూ లధనం, నిత్యావసర ఖర్చులు, లాభం లెక్కిం చడం,బిల్లులు, ఖాతాలు, రికార్డులు నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీల వినియోగం లాభనష్ట విశ్లేషణ, ఖర్చుల నియంత్రణపై దృష్టి పెట్టాల న్నారు. స్థానిక రైతు బజార్లలో విక్రయాలు చేపట్టాలన్నారు.కస్టమర్ల నుంచి అభిప్రాయాలు సేకరిస్తూ వ్యాపార అభివృద్ధికై ముందుకు సాగాలన్నారు.గిడ్డంగి నిల్వ నిర్వహణ గ్రామీణ మహిళలకు ఉద్యో గావ కాశాలు, స్థిరమైన ఆదా యంతో ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించాలన్నా రు ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి, పి శ్రీకర్, మండల డిప్యూటి తహశీల్దార్ రామచంద్ర మూర్తి, ఎస్ ఐ రాము , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం. భాను, ఏపీఎం గంగాధర్, గ్రామ రెవెన్యూ అధికారి ఉదయ్,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల బంగారు భవితకు కృషి చేస్తున్న ప్రభుత్వం

### మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో కమిషనర్ రాహుల్ మీనా



**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. వీరభద్రపురంలోని టౌన్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థులచే ప్రదర్శింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. పాఠశాల దేవాలయం వంటిదని.. ఇక్కడే చిన్నారుల ఆశలు, ఆశయాలకు పునాది పడుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించామని, వీటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు.. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తుందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం.. ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని, లక్ష్యాల సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.సూరిబాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్ టీచర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యే పునాది :సొసైటీ చైర్మన్ సత్యనారాయణ



**కె గంగవరం, డిసెంబర్ 5, (ప్రభాతవార్త):** గంగవరం ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పిటిఎం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగవరం ఆలయాల అభివృద్ధి ప్రదాత, సొసైటీ చైర్మన్ నేమాని సత్యనారాయణ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్య అని తెలిపారు .విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించుటకు చేస్తున్న అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన, గణిత,విజ్ఞాన శాస్త్ర,కాటన్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఇలా 350 ప్రదర్శనలకు పైగా విద్యార్థులు నిర్వహించడం,తల్లిదండ్రులను ప్రజాప్రతినిధులను గ్రామ పెద్దలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ యాళ్ల భవాని శంకరుడు, సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ,పాఠశాల విద్యా కమిటీ చైర్పర్సన్ శివన్నారాయణ,వైస్ చైర్మన్ మణికంఠ, తామరపల్లి గ్రామ సర్పంచ్ తోకల మంగ శ్రీనివాస్, మాజీ ఆత్మ చైర్మన్ అల్లూరి దొరబాబు,రాజ్ కుమార్, రాజేష్, సుబ్బారావు, ఆనంద్ స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్య భవిష్యత్తుకు బాటలు వేస్తుంది : డీసీసీబీ చైర్మన్ బాబు, మాజీ ఎమ్మెల్యే దొరబాబు



**యు.కొత్తపల్లి, డిసెంబర్ 5(ప్రభాతవార్త):** ఉన్నతమైన ఆశయంతో విద్యను అభ్యసించడం భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని డీసీసీబీ చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబులు అన్నారు. మండలంలోని పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు – ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి పలువురు కూటమి పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించి కూటమి ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తుందన్నారు. నాణ్యమైన భోజనం, ఉచిత పుస్తకాలను అందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చదువుపై దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులకు సమానమేనని, విద్యార్థుల మధ్య తారతమ్యాలు ఉండవన్నారు. పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు మాత్రమే ఆయా తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తారన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు జ్యోతుల శ్రీనివాస్, ఉమ్మిడి జాన్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, సూరాడ రాజు, కొండలరావు, గంటా విజయ్ కుమార్, సర్పంచులు నక్కా మణికంఠ, పులి జయబాబు, సానా నాగు, వైయస్సార్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రావు చిన్నారావు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు



**రావులపాలెం, డిసెంబర్ 05, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శుక్రవారం రావులపాలెం మండలంలోని వివిధ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరేంట్ టీచర్ సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రావులపాలెం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ఎంపీడీవో సి.హెచ్.సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్.ఎం.సి చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ, జడ్పీటీసీ కుడిపూడి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే వెదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వి.మురళీకృష్ణ అధ్యక్షతన మెగా పేరేంట్ టీచర్ మీట్ నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి, ఫలితాలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఎంఈఓ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్.ఎం.సి చైర్మన్ మారే సుబ్బాయమ్మ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో తల్లిదండ్రులు రాకపోవడం బాధాకరమైన విషయమని, తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి పిల్లల ప్రవర్తన, చదువు , మధ్యాహ్నం భోజనం, ఉపాధ్యాయుల పనితీరుపై పర్యవేక్షణ చేసి ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులకు ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ పుస్తకాల్ని పంపిణీ చేసారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంట సుబ్బారావు, ఉపాధ్యాయులు , ఎస్.ఎం.సి కమిటీ సభ్యులు, దాతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ బాదితునికి చెక్కు పంపిణీ



**మామిడికుదురు.డిసెంబర్ 05 (ప్రభాతవార్త)** బి.దొడ్డవరం గ్రామానికి చెందిన ఆకుమర్తి వెంకట దుర్గా ప్రసాద్ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించు కున్నారు.అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.8,35,814 చెక్కును పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం దుర్గా ప్రసాద్ ఇంటికి వెళ్ళి అందించారు.కుల మతాలకు,పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్క బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో నగరం ఏఎంసీ చైర్మన్ పెనుమాల లక్ష్మి, జాలెంశ్రీనివాసరాజు, ఎంపిటీసీ వాసంశెట్టి వెంకటరమణ,పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సిబ్బంది రక్తదానం



**రామచంద్రపురం,డిసెంబర్ 05(ప్రభాతవార్త):** పట్టణ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రామచంద్రపురం,కొమరపాలెం హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సిబ్బంది12 మంది రక్తదానం చేశారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు తొగరు మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం రక్తం దానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు,షీల్డ్ అందజేశారు.బాధితుల బాధలు,ఇబ్బందులను చూసి స్పందించి రక్తదానం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తొగరు మూర్తి హర్షం వ్యక్తం చేశారు. నియోజవర్గ యువతీ యువకులు వీరందరినీ స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ గవర శ్రీనివాస్,అనిల్,గుత్తుల ధర్మ,పులిశెట్టి భాను,నాని,ఏరియా హాస్పిటల్ చంటి, పిల్లల డాక్టర్ చక్రధర్,టెక్నీషియన్స్ వాసు,చక్రధర్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా దైవజనుల క్రిస్మస్ ఆరాధన..



**అంబాజీపేట,డిసెంబర్ 5, ప్రభాతవార్త..** బిషప్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో దైవజనుల క్రిస్మస్ ఆరాధన అంబాజీపేట కల్వరి క్రైస్తవ ప్రార్థనా మందిరంలో శుక్రవారం సిపిహెచ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ జె.జార్జి పాపవ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిషప్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ యలమంచిలి ప్రవీణ్ పాల్గొని పాస్టర్లకు క్రిస్మస్ సందేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ఒక పండుగ మాత్రమే కాదు,దేవుని ప్రేమ మనుషుల్లో నివసించడానికి వచ్చిన ప్రేమ, శాంతి, క్షమా గుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు.మన చుట్టూ ఉన్నవారికి సేవ చేస్తూ,సమాజానికి శాంతి సందేశం చేరవేస్తేనే క్రిస్మస్ నిజమైన అర్థాన్ని చూపినట్లవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ పాల్,డాక్టర్ జాన్ పాల్,యు. భాస్కరరావు,ఎల్ జోసెఫ్, ఎస్.ఇమ్మానుయేల్,వై. పరంజ్యోతి,పాస్టర్ జల్లి ఇమ్మానుయేల్ పాస్టర్ రొక్కాల జోసెఫ్,డాక్టర్ జాన్ మోజెస్, పాస్టర్ నున్నా ప్రభు కుమార్ మండల పాస్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల పురోగతికి మార్గదర్శకంగా 'మెగా పేరెంట్స్ మీట్'



**నిడదవోలు, డిసెంబర్ 05.(ప్రభాతవార్త) :** విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని నిడదవోలు ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ పువ్వుల రతీదేవి అన్నారు. శుక్రవారం నిడదవోలు జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్‌లో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ పువ్వుల రతీదేవి పాల్గొని విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగితే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు కలిసి కృషి చేస్తే పిల్లల భవిష్యత్తు మరింత బలపడుతుందని ఆమె తెలిపారు. అనంతరం విద్య నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్.ఎమ్.సి చైర్మన్ అడపా ఆదిలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఫిలిప్, విద్యా కమిటీ సభ్యులు , అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శరవేగంతో రహదారి నిర్మాణ పనులు..



**అంబాజీపేట,డిసెంబర్ 5, (ప్రభాతవార్త)..** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని కూటమి శ్రేణులు అన్నారు. అంబాజీపేట పెదవీది శివారు శ్రీ విజయ బేతాళ స్వామి వారి ఆలయం నుండి పోతాయిలంక ప్రధాన రహదారి వరకు ఉపాధి హామీ పథకం నిధులు రూ.1.10 కోట్లతో చేపడుతున్న సి సి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రహదారి నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో పాటు కూటమి నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైపాల తాతాజీ, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, పళ్ళ శ్రీనివాసరావు, బెండ హరినాథ్ తదితరులు ఉన్నారు.


## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం..

### ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ. 5వేలు అందించిన వైసిపి నేత మురళీ రాజు



**ప్రత్తిపాడు,డిసెంబర్5,ప్రభాతవార్త :** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడికి నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళి కృష్ణం రాజు ఆర్థిక సాయం అందించారు. గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న ఆరుగుళ్ళ అప్పన్నబాబుని శుక్రవారం పరామర్శించిన మురళి రాజు ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ క్యాన్సర్ తో పోరాటం చేస్తున్న వారికి మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. అలాగే ప్రభుత్వం వైద్యుల ద్వారా క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన ఆయన కోరారు. అలాగే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు తమ ట్రస్ట్ నుండి సాయం అందించే దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరరావు,కాపారపు బుజ్జి,జడ్డ శ్రీను,వంద్రపు నాగరాజు,కాపారపు చిన్నబాబు,కాపారపు రాజు,దూలపల్లి బాజ్జి, వారి కుటుంబ సభ్యులు,వైసీపీ ముఖ్య నాయకులు,శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం రఘుదేవపురం పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ మెటీరియల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యను బలోపేతం చేయడానికి చేస్తున్న కృషిని వివరించారు. మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థి తోట సాయి సత్య గణేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందుగమెల్లి చంద్రలీల, ఎస్ఎంసి చైర్మన్ పి.జ్యోతి, హెచ్ఎం శ్యామలా దేవి, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**ఏలేశ్వరం , డిసెంబర్ 5,(ప్రభాతవార్త) :** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా పెద్దనాపల్లి గ్రామము నుండి చిన్నింపేట జాతీయ రహదారి వరకూ రూ 1.35 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్ పనులకు, 10లక్షల రూపాయుల గ్రామపంచాతీ నిధులతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన చేశారు. గ్రామంలో యం జి, ఎన్ ఆర్ ఇ జి ఈ ఎస్ 15 లక్షల రూపాయల నిధులతో నూతనముగా నిర్మించిన సి సి రోడ్ ను ప్రారంభించారు. స్థానిక ఆదియాధ్ర కాలనీలో రూ 75 వేలు వ్యయంతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృదే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశరావు. ఎంపీటీసీ బుద్ధ సత్యవతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, సూతి భూరయ్య, పెంటకోట మోహన్, చిక్కాల లక్ష్మణరావు. పసల సూరిబాబు,అవసరాల సూర్య ప్రకాష్, రావు, దనేకుల భద్రరావు, అదృష్టదీపుడు, ఎంపీడీవో రవికుమార్ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, ఎమ్మార్వో కుసరాజు, అధికారులు కూటమి శ్రేణులు హాజరయ్యారు.

## వనదుర్గమ్మ ఆలయంలో ఘనంగా చండీహోమం



**అన్నవరం,డిసెంబర్ 5, (ప్రభాత వార్త).** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా చండీహోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి వైదిక కార్యక్రమాల అనంతరం 9 గంటలకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వాచనం,అమ్మవారికి మూలమంత్ర జపములు,సప్తపతి పారాయణములు, హెూమ పూజలు నిర్వహించి, పవిత్ర ద్రవ్యాలు సమర్పించి 11 గంటలకు చండీహెూమానికి పూర్ణాహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు మరియు వేదపండితులు, ఋత్విక బృందం తదితరులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ కుటుంబ సభ్యులు,అధికారులు, సిబ్బంది భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవా విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీట్ 3.0



**అన్నవరం, డిసెంబర్ 5, (ప్రభాత వార్త).** శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహింపబడుచున్న శ్రీ సత్య దేవా జూనియర్ కళాశాల, సంస్కృతోన్నత పాఠశాల నందు శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.%ఉ% నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అరుణ కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు. కార్యక్రమంలో బిజెపి కాకినాడ పార్లమెంట్ ఇన్ చార్జ్ రామ్ కుమార్ ప్రసంగిస్తూ విద్యార్థులందరూ సామాజిక బాధ్యతను గుర్తించి, వారియొక్క తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీమతి అరుణకుమారి మాట్లాడుతూ దేవస్థానం ఆధ్వర్యంలో నడుపబడుచున్న అన్నవరం జూనియర్ కాలేజ్ ను గవర్నమెంట్ కాలేజీలకు సమానంగా గుర్తించాలని, వాటి మాదిరిగానే పాఠ్యపుస్తకాలను సత్యదేవ కళాశాలకు కూడా ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో అనకాపల్లి ప్రసాద్, శొంఠి మూర్తి తదితరులు ప్రసంగించారు. కళాశాల అధ్యాపకులు సుంకర వర ప్రసాద్, పొన్నాడ సూరిబాబు,ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు, విద్యార్థులు,స్థానిక కూటమి నాయకులు బొమ్మిడి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

**దేవస్థానం హైస్కూల్ నందు**

శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సంస్కృతోన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈనాటి పిల్లలే రేపటి పౌరులని వారి భవిష్యత్తు అంతా పాఠశాల దశలోనే ఉంటుందని మహానుభావులందరూ ఈ పాఠశాల విద్యార్థి దశ నుంచే గొప్పవారయ్యారని వక్తలు పలికారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం వైస్ ఎంపీపీ దారా వెంకటరమణ మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వాల నుంచి గాని,దేవస్థానం పాఠశాల నుంచి గాని ఈరోజు పిల్లలందరికీ బట్టలు,పుస్తకాలు అన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రసాద్, వీఈఓ ఎల్ శ్రీనివాస్ ప్రసంగించగా,మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ, ఎంటీసీ సభ్యులు దడాల సతీష్,పలివెల సతీష్, యావన్నంది తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## సత్యదేవుని నిత్యాన్నదాన పధకానికి రూ.1,00,000/- విరాళం




**అన్నవరం, డిసెంబర్ 5, (ప్రభాత వార్త).** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి నిడదవోలు గ్రామానికి చెందిన మంత్రప్రగడ నాగేశ్వరావు రూ. 100,000-విరాళమును శుక్రవారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వీర్ల సుబ్బారావుకు అందజేసారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 5 తేదీన తమ పేరున అన్నదానం జరిపించవలసిందిగా దాతలు అధికారులను కోరారు. ఈ సందర్భంగా దాతలను ఈవో సుబ్బారావు అభినందించారు.

## రాఘవపట్నంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం



**రౌతులపూడి,డిసెంబర్ 5( ప్రభాతవార్త ):** మండలంలోని రాఘవపట్నంలో ఉన్న గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం స్కూల్ చైర్మన్ నాగమణి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు పెండి వంటల ధర్మరాజు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ రిపోర్టును ఆయా తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు ధర్మరాజు వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పడానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా తల్లిదండ్రులను బొకేతో ఆహ్వానించారు. పాఠశాలలో పండగ వాతావరణం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపల్లి లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి..



**ప్రత్తిపాడు డిసెంబర్ 05 (ప్రభాత వార్త):** విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని ఏపీ ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు తాసిల్దార్ ఎం సూర్యప్రభ, ఎంపీడీవో ఎం వి ఆర్ కుమార్ బాబు, ఎస్ఐ లక్ష్మీకాంతం, ఎంఈఓ వి రాజబాబులు చెప్పారు. మండలంలోని ప్రత్తిపాడు రెడ్యం రామ్మూర్తి జడ్పీ హైస్కూల్, ధర్మవరం అద్దేపల్లి అచ్యుతరామయ్య జడ్పీ హైస్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ రెండు చోట్ల జరిగిన సమావేశాలకు ఆ పాఠశాలల హెచ్ఎంలు జాన్ ప్రసాద్, రామమూర్తిలు అధ్యక్షత వహించి పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఎమ్మార్వో ఎంపీడీవో, ఎంఈఓ ఎస్సైలు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు చక్కటి బోధన చేసిన ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశాల్లో ధర్మవరం సర్పంచ్ బెందుకుర్తి సుశీల, మాజీ సర్పంచులు యాళ్ల విశ్వేశ్వరరావు, వరప్రసాద్ పాఠశాలలో విద్యా కమిటీల చైర్మన్లు రాజేంద్ర, నాగబాబు రెండు గ్రామాల టిడిపి నాయకులు బొల్లు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై తిరుగుతున్న పశువుల యజమానులపై కఠిన చర్యలు : కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, డిసెంబర్ 5( ప్రభాతవార్త):** కాకినాడ నగరంలో రోడ్లపై పశువులు సంచరిస్తే యజమానుల పై కఠిన చర్యలు తప్పవని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో తిరుగుతున్న ఎద్దులు, ఆవులు, గేదెల వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఈ సమస్యపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలో ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ పశువుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చర్యలు తప్పని పరిస్థితి ఏర్పడినట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. శుక్రవారం నుండి నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచనలతో రహదారులపై సంచరిస్తున్న పశువులను పట్టి జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రారంభ దశలో విద్యుత్‌నగర్‌లోని నాన్సీ వీధిలో తిరుగుతున్న పశువులను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పర్యవేక్షణలో శానిటేషన్ సిబ్బంది తోలుకొని ఎస్.పి.సి.ఎకు తరలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, "నగరంలో రోడ్లపై తిరుగుతున్న జంతువుల సమస్యను నిర్మూలించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. పశువులను తక్షణమే పట్టుకుని జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. .నగర ప్రజల భద్రత, రహదారి రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకొని చర్యలు మరింత వేగవంతం చేయనున్నట్లు ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ తెలిపారు. నగరవ్యాప్తంగా ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయడమే మెగా పిటియం లక్ష్యం



**రావులపాలెం, డిసెంబరు 05 (ప్రభాతవార్త) :** ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పిటియం కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని ఎస్ ఎం సి చైర్మన్ జాలాది సహదేవుడు అన్నారు. శుక్రవారం మండల పరిధి పొడగట్లపల్లి లో ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషుకుమార్ అధ్యక్షతన ప్రత్యేక అధికారి హౌసింగ్ ఏఈ ఎస్ జేజిబాబు పర్యవేక్షణ,ఎస్ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు ఆధ్వర్యంలో మెగా పిటియం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విద్యార్థుల చదువు ప్రవర్తనల పై చర్చించేందుకు మంచి అవకాశమన్నారు.తల్లిదండ్రులే పిల్లల మొదటి గురువులు కాబట్టి మీ సహకారం పిల్లల భవిష్యత్ నిర్ణయిస్తుంని తెలిపారు. పిల్లల ప్రోగ్రెస్ ద్వారా వారి ప్రతిభను తెలుసుకోవాలని ఫేరెంట్స్ కు వివరించారు.మన బడి పిల్లల భవిష్యత్ మెరుగు పరచడానికి సలహాలతో పాటు క్రమంతప్పకుండా విద్యార్థులు పాఠశాల కు రావటం మూలంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు.మనందరం పిల్లల భవిష్యత్ తయారు చేయగలిగితే మనకు మనగ్రామానికి రాష్ట్రానికి దేశానికి ఎంతో గర్వకారణమని తెలియజేసారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సత్రం చైర్మన్ గోపిశెట్టి సత్తిపండు,ఎంపిటిసి సఖినాల నాగజ్యోతి గణపతి,కోఆప్టెడ్ సభ్యులు వీటి సూర్యకుమారి రాంబాబు, వైస్ చైర్మన్ సిహెచ్ బాబ్జీ,మాజీ సర్పంచ్ లు నాయకులు కుడుపూడి వెంకటేశ్వర్లు, మారే బుద్ధుడు,కూటమి నాయకులు దొంగ సుబ్బారావు,బండారు శ్రీనివాస్, పోలవరపు శ్రీనివాస్, వీటి రాజు,చిలకమర్తి శివక్రృష్ణ,కోళ్ల రాంబాబు,అంబటి సర్వేశ్వరరావు,కంచర్ల జయరామక్రృష్ణ, దాసిరెడ్డి నాగార్జున,పంచాయతీ కార్యదర్శి టి శుభాకర్,ఎస్ఎంసి సభ్యులు,ఎఎన్ ఎంలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'రక్షణ సేవా సమితి' ఐక్య క్రిస్మస్ వేడుక



**గోపాలపురం డిసెంబర్ 05, (ప్రభాతవార్త):** గోపాలపురం మండల రక్షణ సేవా సమితి సేవలు అభినందనీయమని నంది అవార్డు గ్రహీత, బిషప్ డాక్టర్ జి.విలియమ్స్ అన్నారు. రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా క్రిస్టమస్ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా నంది అవార్డు గ్రహీతలైన జి.విలియమ్స్, జి.మనసేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విలియమ్స్ మాట్లాడుతూ.. మానవుల పాప పరిహారార్థం మనుష్య కుమారునిగా ఈ లోకంలో జన్మించారని అన్నారు. ఆయన పుట్టినరోజున సర్వ మానవాళి పండుగ చేసుకుంటున్నారని అన్నారు. క్రిస్మస్ అంటే ఐక్యత, రక్షణ మార్గము ఆయన చూపిన మార్గంలో మానవులంతా నడుచుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ మనసే కూడా క్రిస్మస్ సందేశాన్నిస్తూ.. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. వృద్ధులకు, దేవుని సేవకులు, దివ్యాంగులు తదితరులు 160 మందికి రగ్గులను పంపిణీ చేశారు. అంతకుముందు క్రిస్టమస్ కేకు కట్ చేసి, క్యాండిల్ లైట్ సర్వీస్ చేశారు. ఈ సందర్భంగా రక్షణ సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి తెలుసుకొని డాక్టర్ విలియమ్స్, మనస్సే లు అభినందించారు. రక్షణ సేవా సమితి అధ్యక్షులు గెల్లా ఎలీషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. సమితి వ్యవస్థాపకులు కె.కన్నందాసు, జి.మధు, కార్యదర్శి టీ.యేసురాజు కే.శ్యాంబాబు, బి.షాలేం, దాసరి.రామారావు కే.మనోహర్ కే.శ్యాంబాబు కే.రాజా సుధీర్, వివిధ గ్రామాల నుంచి పాస్టర్లు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డా.జి.,విలియమ్స్, మనస్సేలను రక్షణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు దుస్సాలువాలు, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## విద్యార్థులకు చదువు నైతిక విలువలు నేర్పించాలి



**రామచంద్రపురం,డిసెంబర్ 05(ప్రభాతవార్త):** కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఆర్డీవో అఖిల ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అఖిల సూచించారు.ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని ఆమె తెలిపారు.వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థులు చదువు,నైతిక విలువలు ద్వారానే ఉన్నత స్థానాలకు వెళ్తారని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు.మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి,ఎంఈఓ టి.వీర్రాఘవరెడ్డి,ఐసిడిఎస్ సిడిపిఓ వి వి వరహాలక్ష్మి,మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ,మేడిశెట్టి శేషారావు,చందమామ వాసు,కంచుమర్తి బాబురావు,గొల్లపల్లి కృష్ణ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## హిందీ భాషా సలహా కమిటీ సభ్యునిగా సాదిక్



**మామిడికుదురు.డిసెంబర్ 05 (ప్రభాతవార్త) :** మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు సంషు సాదిక్ అధికారిక హిందీ భాషా సలహా కమిటీ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.న్యూ ఢిల్లీ లో గురువారం రాత్రి జరిగిన సమావేశంలో బాధ్యతలు చేపట్టినట్టు సాదిక్ తెలిపారు.నీతి ఆయోగ్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సిన్హా అధ్యక్షతన ఈ సమావేశం జరిగిందనారు.నీతి ఆయోగ్ మినిస్ట్రీ ఆఫ్ ప్లానింగ్,మినిస్టర్ ఆఫ్ హెూమ్ అఫైర్స్ ద్వారా తనను సలహా కమిటీ సభ్యునిగా నియమించారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు సాదిక్ ను అభినందించారు.

## మెగా పేరెంట్స్ డే లో పాల్గొన్న ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట,డిసెంబర్ 0 5(ప్రభాతవార్త )** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులతో ,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ డే జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించుకునే సమావేశం ఈ ఆత్మీయ సమావేశమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే లో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కాలేజీలో జరుగుతున్న మంచి కార్యక్రమాలను చూసి ఆయన అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రుల హాజరు ఎక్కువగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, లెక్చరర్స్, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తునిలో ఘనంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నూతన షోరూం ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన నటి ఐశ్వర్య రాజేష్ - ప్రత్యేక ఆకర్షణగా బాల నటుడు బుల్లిరాజు అల్లరి**







**తుని, డిసెంబర్ 05 ( ప్రభాతవార్త) :** సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తుని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.ప్రముఖ నటి ఐశ్వర్య రాజేష్ జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ నచ్చే సరికొత్త మోడల్స్ తో కూడిన వస్త్రాలు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో లభిస్తాయన్నారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగ ఏదైనా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లోనే షాపింగ్ చేయాలని కోరారు.బాలనటుడు రేవంత్( బుల్లి రాజు) షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో సందడి చేశాడు. కార్యక్రమంలో షాపింగ్ మాల్ చైర్మన్ పొట్టి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ సీర్ణ రాజమౌళి, హెూల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు మాట్లాడుతూ తమ యొక్క 36వ షోరూమ్ ని తుని పట్టణంలో ప్రారంభించడం జరిగిందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన వస్త్రాలు అందించడంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ముందు వరుసలో నిలుస్తుందన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు షోరూమ్ ని సందర్శించేందుకు, నటి ఐశ్వర్య రాజేష్ చూసేందుకు తరలివచ్చారు. కార్యక్రమంలో తుని పట్టణానికి చెందిన వ్యాపార రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతి



**ఆత్రేయపురం,డిసెంబర్, 05,(ప్రభాత వార్త)** అదృశ్యమైన వ్యక్తి పేరవరం గల గౌతమి గోదావరి లోమృతుడు బాడీ లభించినట్లు ఆత్రేయపురం ఎస్ ఐ, రాము తెలిపారు. ఆత్రేయపురం మండల పరిధిలోని పులిదిండి గ్రామానికి చెందిన వల్లి చక్రి తాత అయినా సత్యనారాయణ గత నెల 27 న ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయినట్లు పోలీస్ స్టేషన్ రిపోర్ట్ చేయగా అప్పుడు కేసు నమోదు చేసిన అయితే సదరు వల్లి సత్యనారాయణ గురించి ఎంక్వయిరీ చేయగా శుక్రవారం అదృశ్యమైన వ్యక్తి పేరవరం గల గౌతమి గోదావరి నందు మృతి చెందినట్లు వల్లి సత్యనారాయణ బంధువులకు తెలిపారు దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో మెగా పిటిఎం 3.0 : పాల్గొన్న ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో "మెగా పిటీఎం 3.0" కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగం రాజేశ్వరి దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొని మొక్కలు నాటి ప్రారంభించారు.మొదటగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఎమ్మెల్యే పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఆధునికరించి మౌలిక సదుపాయాలు అందించడం జరుగుతుందన్నారు. పంతం ఫౌండేషన్ ఇతర స్వచ్ఛంద సంస్థల సహాయంతో దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే పంతం నానాజీ విద్యార్థులతో, కూటమి నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనం చ్టేశారు. కార్యక్రమం లో కూటమి నాయకులు చిక్కాల రామచంద్ర రావు , కడలి ఈశ్వరి , దేవు వెంకన్న, చప్పిడి వెంకటేశ్వర రావు , దూడల నారాయుడు , పెంకే శ్రీనివాస బాబా, ముద్రగడ రమేష్,ఎంపీడీఓ శ్రీనివాస్ ,మండల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక కూటమి నాయకులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సింగరంపాలెంలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం -ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి డిసెంబర్ 5 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సింగరం పాలెంలో మండల ప్రజా పరిషత్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుక్రవారం ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి,బొల్లం రెడ్డి రామకృష్ణ,అక్కిన సుదర్శన్ రావు, ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి తోటలను పరిశీలించిన బృందం సభ్యులు.



**మామిడికుదురు, డిసెంబర్ 05 (ప్రభాతవార్త) :** మండలం లోని పాశర్లపూడిబాడవలో ఓ ఎన్జీసీ డ్రిల్లింగ్ సైట్లు ఇతర కార్యకలాపాల వల్ల కొబ్బరి తోటలు దెబ్బ తింటున్నాయని,వరి పంట పాడై పోతుందని రైతులు చేసిన ఫిర్యాదు పై అధికారులు సంధించారు.జిల్లా కలెక్టర్ వి.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఏడుగురు సభ్యుల బృందం శుక్రవారం దెబ్బతిన్న కొబ్బరి తోటలు వరి పొలాలను పరిశీలించింది.గత 16 సం.ల నుండి ఓఎన్జీసీ డ్రిల్లింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోందని దీనివల్ల సుమారు 400 ఎకరాల్లో పంట నష్ట పోతున్నామని రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోవడంతో దీనిపై స్పందించిన కలెక్టర్ ఆర్డీఓ కె.మాధవి తోపాటు ఏడుగురు సభ్యుల బృందాన్ని నియమించగా వారు దెబ్బతిన్న కొబ్బరి చెట్లను,వరి పొలాలను స్వయంగా చూసి రైతుల నుండి వివరాలు సేకరించారు.సేకరించిన వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ మాధవి తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps